: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం
1-6-2026 సోమవారం
సంపుటి: 32 సంచిక: 121
పేజీలు: 16 వెల: 6.50



## నేటి నుంచి విశాఖ రైల్వే జోన్
### దక్షిణ మధ్య రైల్వే కుదింపు
### మ్యాప్‌లో భారీ మార్పులు

**విశాఖపట్నం, మే 31,ప్రభాతవార్త:** దేశ రైల్వే వ్యవస్థలో తెలుగు రాష్ట్రాలకు కీలక ప్రాధాన్యం కల్పిస్తూ కేంద్ర రైల్వే శాఖ సంచలన నిర్ణయాలు తీసుకుంది. విశాఖపట్నం కేంద్రంగా కొత్త దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలకు జూన్ 1 నుంచి శ్రీకారం చుట్టనుండగా, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధి భారీగా కుదించబడుతోంది. ఈ మేరకు రైల్వే శాఖ అధికారికంగా కీలక ప్రతిపాదనలను ఖరారు చేసింది.ఇప్పటి వరకు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు కొత్తగా ఏర్పడుతున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లోకి మారనున్నాయి. అలాగే వాల్తేరు డివిజన్ స్థానంలో విశాఖపట్నం డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో కొత్త జోన్ పరిధిలో మొత్తం నాలుగుడివిజన్లు ఉండనున్నాయి. ఇకపై దక్షిణ మధ్య రైల్వే జోన్ సికింద్రా >>2

# గోదావరి - కావేరి
# అనుసంధాన చర్యలు



### అమరావతిలో నిరంతర ఆర్థిక కార్యకలాపాలు
### యువతలో అశాంతి సృష్టించేవారి భరతం పడతాం
### రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే 31, ప్రభాతవార్త ప్రతినిధి:** యువతలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తే దుష్ప్రచారం చేసిన వారిని నడి రోడ్డున నిలబెడతామని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని స్పష్టం చేసారు.ఈ మేరకు ఆయన తన కార్యాలయంలో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తున్నామన్నారు, అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. అమరావతి ప్రాంతంలో భవనాలు, అక్రమ నిర్మాణాల వివాదాల పరిష్కారం కోసం ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటుకు కూడా నిన్న సిఆర్‌డిఎ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వివాదాలను పరిష్కరించుకునేలా రాజధానిలో ఓ మీడియేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. అమరావతిలో ఫైర్ వింగ్ ఏర్పాటు చేసి ఎన్‌ఒసిలను జారీచేసేందుకు సొంత అగ్నిమాపక నియంత్రణా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజధాని ప్రాంతంలో డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ ఏర్పాటుకు సంబంధించి ట్రాబ్రీడ్ ఒప్పందాన్ని రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలుస్తున్నట్లు వివరించారు. ఎల్పీఎస్ లేఔట్లలోని 495 మంది రైతులకు కొత్త అలాట్‌మెంట్ కోడ్‌లు మారటంతో వారికి రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపునకు అవకాశం ఇచ్చామన్నారు. 9 జిల్లాలకు విస్తరించిన అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక రూపకల్పన కోసం ఆర్ఎఫ్‌పి తయారు చేసేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది.

రాష్ట్రంలో నీటి భద్రత కోసం సాగునీటి ప్రాజెక్టుల కేలండర్ విడుదలచేశాం. పోర్టులు,ఎయిర్ పోర్టులు వంటి మౌలిక సదుపాయాలతో పాటు పరిశ్రమలకు తగిన మానవ వనరుల్ని కూడా తయారు చేసే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. నైపు >>2



# ఛాలెంజర్సే ఛాంపియన్స్



### వరుసగా రెండోసారి టైటిల్ గెలిచిన ఆర్సీబీ
### బ్యాటింగ్, బౌలింగ్‌లో తేలిపోయిన గుజరాత్ టీం
### ఫైనల్లో వీరవిహారం చేసిన విరాట్ కోహ్లీ

-వివరాలు 'ఆట'లో

## రాష్ట్రంలో మరో 7 ఎయిర్‌పోర్టులు



### విజయవాడ నుంచి మలేసియా, హాంగ్‌కాంగ్, గల్ఫ్ దేశాలకూ త్వరలో సర్వీసులు
### భోగాపురం ఎయిర్‌పోర్టును వచ్చేనెల ప్రారంభించనున్న ప్రధాని మోడీ
### - కేంద్ర మంత్రి రామ్మోహాన్ నాయుడు

**విజయవాడ,మే 31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో కొత్తగా మరో 7 ఎయిర్‌పోర్టులు రాబోతున్నాయని కేంద్ర పౌర విమానాయ శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన చేశారు. లాస్ ఏంజెల్స్‌లో ఎన్టీఆర్ జయంతి, మినీ మహానాడు వేడుకలు ఎన్నారై టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి ఢిల్లీ నుంచి వర్చువల్‌గా హాజరైప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ పేరు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు.

ఆరెంజ్ సిటీలోని తందూరి రెస్టారెంట్‌లో జరిగిన ఈ వేడుకకు 150 మందికి పైగా టిడిపి కార్యకర్తలు, అభిమానులు, ప్రవాస తెలుగు ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందని తెలిపారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని వివరించారు.

ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్నిమార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని జులైలో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. విజయవాడ నుంచి సింగపూర్‌కు ఇప్పటికే నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించామని, త్వరలోనే మలేషియా, హాంగ్ కాంగ్, గల్ఫ్ దేశాలకు కూడా సర్వీసులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో కూటమి విజయంలో ఎన్ఆర్ఐల పాత్ర మరువలేనిదని కొనియాడారు.ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ప్రవాసాంధ్రుల సహకారం ఎంతో >>2



## ఎండలు మండుతున్నాయ్ జాగ్రత్త!

### మన్ కి బాత్‌లో ప్రజలకు సూచించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 31:** వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున దేశ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, వేసవి వేడికి అనేక రుగ్మతలు ఎదురవుతాయని, ప్రజలు నిరంతరం జాగ్రత్తలు పాటించాలని ప్రధాని మోడీ కోరారు. ఆదివారం నిర్వహించిన 134వ మన్‌కీబాత్ ఎపిసోడ్‌లో ఆయన పలు అంశాలనుప్రస్తావించారు. ముందుగా వేసవి ఉష్ణోగ్రతలపైనే ఆయన ప్రజలను అప్రమత్తం చేసారు. అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం ఐదు గంటల >>2

## నకిలీ పత్రాలతో సర్కార్ భూమి స్వాహా కుట్ర!



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న డిసిపి శ్రీనివాస్

### గండిపేట కుట్రలో ఎపి మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు!
### స్పష్టమైన ఆధారాలున్నాయంటున్న హైదరాబాద్ శేరిలింగంపల్లి డిసిపి
### నకిలీ జీవోలను సృష్టించిన రాధాకృష్ణ, అతని డ్రైవర్ అరెస్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మే 31 ప్రభాతవార్త:** ప్రభుత్వ రెగ్యులరైజేషన్ పేరిట నకిలీ జీవో పత్రాలు, ఐఎఎస్ అధికారుల ఫోర్జరీ సంతకాలతో తప్పుడు రికార్డులు స ృష్టించి గండిపేటలో కోట్లాది రూపాయల విలువైన భూమిని ఆక్రమించేందుకు యత్నించిన కేసులో మరో ఇద్దరు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ పత్రాల స ృష్టిలో కీలకంగా వ్యవహరించిన ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్‌కు చెందిన మాజీ ఉద్యోగి రాధాక్రిష్ణతో పాటు అతని డ్రైవర్‌ను పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. ఇప్పటికే సదరు భూమికి హక్కుదారులుగా ప్రకటించుకున్న గండిపేటకు చెందిన నిమ్మల కుటుంబ సభ్యులు ముగ్గురిని పోలీసులు రెండు రోజుల క్రితం అరెస్టు చేయడంతో ఈ కేసులో మొత్తం 5గురు నిందితులను పోలీసులు ఇప్పటి వరకు అరెస్టు చేశారు. కాగా ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు పాత్రపై పోలీసులకు కీలక ఆధారాలు లభించినట్లు శేరిలింగంపల్లి డిసిపి వెల్లడించారు.

బ్రహ్మానాయుడు సూచనతోనే రాధాక్రిష్ణ సదరు భూమిపై నకిలీ జీవో పత్రాలు స ృష్టించాడని, మొత్తం తతంగంలో దాదాపు 12 కోట్ల లావాదేవీలు జరిగాయని పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం సైబరాబాద్ కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శేరిలింగంపల్లి డిసిపి శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. గండిపేట మండలం గండిపేట గ్రామం సర్వే నెంబరు >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆర్టీసి బస్సు

## లారీని ఢీకొట్టిన ఆర్టీసి బస్సు
### ఇద్దరు మహిళలు, డ్రైవర్ మృతి
### ఏడుగురికి తీవ్రగాయాలు
### గాజువాకలో ఘోర ప్రమాదం

**విశాఖపట్నం, (గాజువాక),మే31,ప్రభాతవార్త:** తెల్లవారుజామున విశాఖ గాజువాక శ్రీనగర్ ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. రాజమహేంద్రవరం నుంచి విజయనగరం జిల్లా రామభద్రాపురం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు.. రోడ్డు పక్కన ఆగిఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమా >>2

## ప్రభుత్వ విద్యుత్ సర్వీసులకు ప్రిపెయిడ్ విధానం



ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్

### నేటినుంచి అమలులోకి
### రూ. 15 కోట్లతో 34,496 ప్రిపెయిడ్ సర్వీసులకు రీచార్జి

**తిరుపతి,మే 31ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్పీడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని ప్రభుత్వ విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రీపెయిడ్ విధానం జూన్ 1వతేదీ నుండి అమల్లోకి రానుంది. సంస్థ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, వాటర్ వర్క్స్, వీధి దీపాలు తదితర సర్వీసులకు ఇప్పటికే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విద్యుత్ సర్వీసుల విద్యుత్ వినియోగం, బిల్లింగ్ అంశాల్లో పాదర్శకతను పెంపొందించేందుకు వీలుగా స్మార్ట్ మీటర్లను ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లుగా మార్చాలని సంస్థ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ విద్యుత్ సర్వీసుల బకాయిల సమస్య నుంచి బయట పడడమే కాకుండా విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ కొనుగోలు సామర్ధంపై ఒత్తిడిని అధిగమించేందుకు ప్రీపెయిడ్ విధానం తోడ్పాటునందిస్తోంది. ప్రీపెయిడ్ మీటరింగ్ ద్వారా విద్యుత్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవడం, విద్యుత్తు పొదుపు, బిల్లును ఆదా చేసుకునేందుకు అవకాశం వుంటుంది. అంతేకాకుండా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ద్వారా వినియోగదారుల్లో జవాబుదారీతనం మరింత పెరుగుతుంది. 15 కోట్ల రూపాయలతో 34,496 సర్వీసులకు రీఛార్జ్ చేయడం జరిగిందన్నారు. ఎస్పీడీసీఎల్ >>2



ఆదివారం ప్యారిస్‌లో జరిగిన విధ్వంసం దృశ్యం

## సంబరాలా! విధ్వంసమా?

### ఫ్రాన్స్‌లో పేట్రేగిన 'ఫుట్‌బాల్ మంటలు'
### 260కి పైగా కార్లు, విద్యుత్ బైకులు దగ్ధం
### 780 మంది అరెస్టు

**ప్యారిస్, మే 31:** ప్రతిష్టాత్మకంగా జరిగిన ఫుట్‌బాల్ ఛాంపియన్స్ లీగ్‌లో టైటిల్‌ను ప్యారిస్ సెయింట్ జర్మన్ చేజిక్కించుకోవడంలో అభిమానుల ఆనందాలకు అవధుల్లేకుండా పోవడంతోపాటు వీధులన్నీ విధ్వంసానికి గురయ్యాయి. కేవలం ప్యారిస్ నగరంలోనే కాకుండా ఫ్రాన్స్ దేశవ్యాప్తంగా అభిమానులు వీరంగం వేసారు. పిఎస్జీ జట్టు ఆర్సెనాల్‌ను 4-3 తేడాతో గెలుపొందడంతో ఒక్కసారిగా ఫ్యాన్స్ ఆనందంతో రెచ్చిపోయారు. బుడాపెస్ట్‌లోముగిసిన ఈ పోటీల్లో తమ దేశ పిఎస్జీజట్టు ఛాంపియన్‌గా నిలవడం అభిమానుల్లో ఆనందోత్సాహాలను నింపింది. అంతేకా >>2

### తూర్పు డెల్టా కాలువలకు
# సాగునీరు విడుదల

### ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద స్విచాన్ చేసిన మంత్రి దుర్గేష్
### పాల్గొన్న ఉమ్మడి గోదావరి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు



ఆదివారం ధవళేశ్వరం బ్యారేజీ వద్ద స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేస్తున్న మంత్రి దుర్గేష్

**రాజమహేంద్రవరం రూరల్, మే 31,(ప్రభాత వార్త):** రబీ అనంతరం మూసి వేసిన తూర్పు, మధ్య డెల్టా కాలువలకు ఆదివారం ధవళేశ్వరం బ్యారేజీ వద్ద సాగునీటిని విడుదల చేశారు. ముందుగా మధ్య డెల్టా హెడ్ స్లూయిస్ వద్ద పూజలు నిర్వహించిన మంత్రి కందుల దుర్గేష్ స్విచ్ ఆన్ చేసి సాగునీటిని విడుదల చేశారు. అనంతరం తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురాల శెట్టి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ధవళేశ్వరం విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్, రాజ్యసభ సభ్యుడు సాన సతీష్ బాబు, పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్, తంగెళ్ల ఉదయ్, ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డిలకు పుష్పగుచ్చం ఇచ్చి భాజా భజంత్రీల మధ్య స్వాగతించారు. అనంతరం తూర్పు డెల్టా హెడ్ స్లూయిస్ వద్ద గోదావరి మాతకు పూజలు నిర్వహించి పసుపు కుంకుమ, చీర, పువ్వులు సమర్పించారు. అనంత స్విచ్ ఆన్ చేసి గేట్లను పైకి ఎత్తి కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సకాలంలో డెల్టా కాలువలు కు సాగునీటిని విడుదల చేస్తున్నామని అన్నారు. రైతులు వెంటనే ఖరీఫ్ పనులు మొదలు పెట్టాలని కోరారు.ఉభయగోదావరి జిల్లాలకు సాగు త్రాగునీరు అందించే కాటన్ బ్యారేజ్ భద్రత కోసం 140 కోట్లతో పనులు మొదలుకానున్నట్లు తెలిపారు. ఇప్పటికే క్లోజర్లో 12 కోట్లతో ఓ ఎం పనులు మొదలుపెట్టినట్లు >>2



కొత్త నౌకాదళాధిపతి అడ్మిరల్ కృష్ణస్వామినాథన్ ఆదివారం న్యూఢిల్లీలో గౌరవవందనం స్వీకరిస్తున్న దృశ్యం. పదవీ విరమణ చేసిన అడ్మిరల్ దినేష్ కుమార్ కూడా చిత్రంలో ఉన్నారు

# 7 ఎయిర్‌పోర్టులు

>> అవసరమని, ఏపీలో పెట్టుబడులు పెట్టే ఎన్ఆర్ఐలకు తాను వారధిగా ఉంటానని హామీ ఇచ్చారు. టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్, రాజోమే స్థానిక సంస్థల ఎన్ఆర్ఐలు ఎన్ఆర్ఐలు తమ సహకారం అందించాలని కోరారు. లాస్ ఏంజెల్స్ ఎన్నారై టీడీపీ నాయకులు అట్లూరి శ్రీహరి, హేమకుమార్ గొట్టి, శ్రీధర్ సాతులూరి, వంశీ గరికపాటి, విష్ణు యలమంచి తదితరుల నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ఎన్టీఆర్‌ను స్మరించుకుంటూ కేక్ కట్‌చేసి, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మహానాడు తీర్మానాలు, రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాస భారతీయుల పాత్రపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు కీలక నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రేపు రష్యాకు నారా లోకేష్

**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా రష్యా పర్యటనకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సిద్ధమయ్యారు. జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు రష్యాలో మంత్రి లోకేశ్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక సదస్సు సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫోరమ్‌లో ఆయన పాల్గొననున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు హాజరు కావాల్సిందిగా ఎస్‌పిఐఇఎఫ్ నిర్వాహకులు మంత్రి లోకేష్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో నిర్వహించే ఈ అంతర్జాతీయ ఆర్థిక వేదికలో ప్రపంచవ్యాప్తంగానున్న ప్రముఖ వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొంటారు. వారితో మంత్రి లోకేష్ భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల అవకాశాలు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య, మౌలిక సదుపాయాలు వంటి రంగాల్లో ఉన్న అవకాశాలను మంత్రి వివరించనున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉన్న సంస్థలతో మంత్రి లోకేష్ చర్చలు జరపనున్నారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, సాంకేతిక భాగస్వామ్యాలు లభించే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

# విశాఖ రైల్వే జోన్

>> బాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లకే పరిమితం కానుంది. జోన్ పరిధి 6,637 ట్రాక్ కిలోమీటర్ల నుంచి 3,589 ట్రాక్ కిలోమీటర్లకు తగ్గిపోనుంది. దీంతో దక్షిణ మధ్య రైల్వే పరిపాలనలో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. కొత్త జోన్ ఏర్పాటుతో రైల్వే డివిజన్ల సరిహద్దులు, రైళ్ల నిర్వహణ, ఆదాయం పంపకం, సిగ్నలింగ్ వ్యవస్థలలో మార్పులు అమలులోకి రానున్నాయి. గుంటూరు డివిజన్‌లోని పగిడిపల్లి-విష్ణుపురం-జాన్‌పహాడ్ సెక్షన్, గుంతకల్ డివిజన్ పరిధిలోని రాయచూరు-వాడి సెక్షన్‌ను సికింద్రాబాద్ డివిజన్‌లో విలీనం చేయాలని అధికారులు నిర్ణయించారు. తాజా మార్పులతో సికింద్రాబాద్ డివిజన్ పరిధి మరో 204 కిలోమీటర్ల మేర పెరగనుంది. దీంతో రైళ్ల రాకపోకలు, సిగ్నలింగ్ సమన్వయం వంటి అంశాల్లో అదనపు ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని రైల్వే వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు జనరల్ మేనేజర్‌తో పాటు వివిధ విభాగాధిపతుల నియామకాలు పూర్తయ్యాయి. 128 గెజిటెడ్, 1100 నాన్‌గెజిటెడ్ పోస్టులను రైల్వే బోర్డు మంజూరు చేయగా, ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియ కూడా పూర్తయింది. దీంతో జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించనుంది.

# లారీ - ఆటో ఢీ

## ఐదుగురు కూలీలు మృతి, కర్ణాటక బాగేపల్లి సమీపంలో దుర్ఘటన

**చిలమత్తూరు, మే 31 ప్రభాతవార్త :** కర్ణాటక సరిహద్దు బాగేపల్లి సుంకులమ్మ దేవాలయం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 5 మంది కూలీలు మృతి చెందారు. బాగేపల్లి పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారిలోని గంగోత్రి పెట్రోల్ బంక్ ఎదుట లారీ - ఆటో ఢీకొనడంతో ఐదు మంది కూలీ కార్మికులు మృతి చెందారు. ప్రమాదం తీవ్రతకు ఆటో పూర్తిగా ధ్వంసమైంది. ఆదివారం ఉదయం పట్టణంలోని వాల్మీకి నగర్‌కు చెందిన కార్మికులు కూలీ పనికి ఆటోలోవెళ్లి, పనిముగించుకుని మధ్యాహ్నం తిరిగి బాగేపల్లి పట్టణానికి వస్తుండగా గంగోత్రి పెట్రోల్ బంక్ ఎదుట రహదారి పక్కన ఒక ట్రక్ నిలిచి ఉంది. అదే సమయంలో అధిక వేగంతో వచ్చిన థార్ కారు ఆటోను ఢీకొని, అనంతరం ట్రక్‌ను కూడా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాగేపల్లి పట్టణ 7వ వార్డు నివాసి ఉమాదేవి (55), విజయమ్మ (40), లక్ష్మీబాయి (50), సద్దుపల్లి గ్రామానికి చెందిన ఆంజనప్ప (35), వెంకటరామనపల్లి గ్రామానికి చెందిన సరోజమ్మ (65) మరణించారు.

# ప్రీపెయిడ్ విధానం

>> పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్లు/ మున్సిపాలిటీలు, వాటర్ వర్క్స్, వీధి దీపాలు తదితర ప్రధాన సర్వీసులకు సంబంధించి నెల్లూరు జిల్లాలో 4,735 సర్వీసులకు 1.19 కోట్లు, తిరుపతి జిల్లాలో 4,942 సర్వీసులకు 2.29 కోట్లు, చిత్తూరు జిల్లాలో 4,193 సర్వీ సులకు 1.63 కోట్లు, అన్నమయ్య జిల్లాలో 4,324 సర్వీసులకు 1.68కోట్లు, కడప జిల్లాలో 4,520 సర్వీసులకు 1.98 కోట్లు, అనంతపురం జిల్లాలో 2,829 సర్వీసులకు 1.41 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లాలో 2,432 సర్వీసులకు 88.81 లక్షలు, కర్నూలు జిల్లాలో 3,243 సర్వీసులకు 1.63 కోట్లు, నంద్యాల జిల్లాలో 3,278 సర్వీసులకు 1.54 కోట్ల రూపాయలతో సంస్థ రీఛార్జ్ చేయడం జరిగింది. ఈ సర్వీసులన్నింటినీ కొన్ని గ్రూపులుగా ఏర్పాటుచేసి, ఈవాలెట్‌ద్వారా రీచార్జ్ రీఛార్జ్ ప్రక్రియను చేపట్టడం జరుగుతుంది. ఆయా విభాగాలు బిల్లింగ్ సైకిల్ కు సంబంధించిన విద్యుత్ చార్జీలు, స్థిర చార్జీల మొత్తాన్ని అడ్వాన్సుగా చెల్లించడం జరుగుతోంది. పరిధిలో మిగిలిన ప్రభుత్వ సర్వీసులకు కూడా దశలవారీగా ప్రీపెయిడ్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చేందుకు సంస్థ అవసరమైన చర్యలు చేపడుతోంది.

**రీఛార్జ్ చేసుకుంటేనే విద్యుత్తు: సిఎండి శివశంకర్**

ప్రభుత్వ విద్యుత్ సర్వీసులకు ప్రీపెయిడ్ విధానం ద్వారా రోజువారీ విద్యుత్ వినియోగ చార్జీలను బ్యాలెన్స్ నుంచి మినహాయించడం, ఆ బ్యాలెన్స్ నిర్దిష్ట కనిష్ట పరిమితి దిగువకు చేరిన వెంటనే సంబంధిత అధికారులకు ఈ మెయిల్/ఎస్ఎంఎస్ రూపంలో సమాచారాన్ని తెలియజేయడం జరుగుతుంది. ప్రీపెయిడ్ బ్యాలెన్స్ సున్నాకు చేరినపుడు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. ఈ అంశాన్ని ప్రభుత్వ ప్రీపెయిడ్ సర్వీస్ వినియోగదారులు గుర్తించుకోవాలని ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు.

# అనుసంధాన చర్యలు

>> ణ్యాల కల్పన కోసం దేశంతో పాటు అంతర్జాతీయంగా అత్యుత్తమ స్కిల్ డెవలప్మెంట్ సంస్థలను ఎపికి తీసుకువస్తున్నాం. ఎఐ, క్వాంటం లాంటి అంశాల్లోనూ మన యువతకు పెద్ద ఎత్తున స్కిల్ డెవలప్మెంట్ చేస్తున్నాం. కోర్టుల్లో వేసిన కేసులను ఎదుర్కొని మెగా డిఎస్సీతో పాటు కానిస్టేబుళ్ల ఉద్యోగాలను కూడా ఇచ్చాం. రూ.40 వేల కోట్ల వ్యయంతో ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ అన్ని ప్రాజెక్టులూ ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. గోదావరి నుంచి కావేరి అనుసంధానం దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం. గోదావరి నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించాలని ఆలోచన చేస్తున్నాం. భూమినే జలాశయంగా చేసుకుని పెద్ద ఎత్తున నీటిని నిల్వ చేసుకునేలా ప్రణాళికలు చేశాం. ప్రస్తుత ఎండా కాలంలోనూ రాష్ట్రంలోని రిజర్వాయర్లలో 65 శాతం నీటి నిల్వలు ఉన్నాయి. ఎల్‌నినో కారణంగా ఈసారి వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నా.. సరైన నీటి నిర్వహణతో ఇబ్బందులు లేకుండా చేయాలని నిర్ణయించాం. రాయలసీమను రతనాల సీమగా తయారు చేస్తాం. మైక్రో ఇరిగేషన్ ద్వారా ఆ ప్రాంతంలోని పంటలకు నీరు ఇచ్చి సస్యశ్యామలం చేస్తాం. కోస్తా జిల్లాల్లో ఆక్వా సాగుకు రూ.1.50కే యూనిట్ విద్యుత్‌ను ఇచ్చేలా చర్యలు చేపట్టాం. మరో రెండు నెలల్లో భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేస్తుంది. గుంతలు లేని రోడ్లుగా రాష్ట్ర రహదారులను తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి దానిని నిలబెట్టుకున్నాం. విద్యుత్ కొనుగోలులో 38 పైసల మేర తగ్గించాం. రూ.4,462 కోట్లు విద్యుత్ భారం ప్రజలపై లేకుండా ట్రూడౌన్ చేశాం. భవిష్యత్తులో రూ.1.20 మేర విద్యుత్ ఛార్జీలు తగ్గించేలా చర్యలు చేపడుతున్నాం. ప్రతీ ఒక్కరూ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయండి. ఎపిలో తయారయ్యే ఉత్పత్తులు పూర్తి నాణ్యతతో తయారవ్వాలన్నదే మా లక్ష్యం. డ్వాక్రా ఉత్పత్తులకు స్వయం బ్రాండ్ కల్పించాం. చెత్తపన్ను రద్దు చేసి గత పాలకులు వదిలి వెళ్లిన 85 లక్షలమెట్రిక్ టన్నుల చెత్తను తొలగించాం. అన్ని పౌరసేవలనూ వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అందించేలా చర్యలు చేపట్టాం. ధృవపత్రాలు కూడా దాని ద్వారానే అందుబాటులో ఉంచేలా చేశాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు. మహిళా మహానాడు ఇది. వారికి అంకితం చేస్తూ దీనిని నిర్వహించుకున్నాం. దేశంలోనే మొదటి సారి మహిళలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే పార్టీగా టిడిపి నిలిచింది. నేషనల్ వర్కింగ్ ప్రెసిండెంట్ లోకేష్ ప్రతిపాదించినట్టుగా తెలుగుదేశం పార్టీలో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పిస్తాం. ఏ ఆలోచన చేసినా, పాలసీ చేసినా యువత భవిష్యత్తు కోసమే. గతంలో ఐటీ ఇప్పుడు ఏఐ, క్వాంటం అల్గారిథమ్స్ లాంటి అంశాలను యువత కోసమే తెచ్చాం. మహిళల కోసం, యువత కోసం, బిసి వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తోంది. టిడిపికి అండగా ఉన్న బిసిలకు పార్టీ రుణపడి ఉంటుంది. ఆ వర్గాలను ఆర్థికంగా ముందుకు తేవటమే లక్ష్యంగా పని చేస్తున్నాం. రాష్ట్రంలో టెక్నాలజీతో పాటు ఆధ్యాత్మికత కూడా అవసరమే. ప్రశాంతతకూ, మానసిక ఆనందానికి కేంద్రాలుగా ఆధ్యాత్మిక ప్రదేశాలను తీర్చిదిద్దుతాం. టెక్నాలజీకి ఆధ్యాత్మికత తోడైతే ఆనందాంధ్రప్రదేశ్ సాధ్యమవుతుంది. ప్రభుత్వం అనేక అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపింది. బ్లూ, గ్రీన్ సిటీగా నిర్మితమవుతున్న అమరావతిలో కొత్త సాంకేతిక వ్యవస్థలపై విస్తృతమైన అవగాహన కల్పించాలని చంద్రబాబు స్పష్టంచేశారు. రాజధాని ప్రాంతంలో నిర్మితమయ్యే ప్రతి టౌన్ షిప్‌లోనూ వర్క్‌ఫ్రమ్ హోమ్ సహా లివబుల్, కమర్షియల్ కార్యకలాపాల కేంద్రాలు ఉండాలనే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమరావతిలో ఎకనమిక్ యాక్టివిటీ ఉండేలా ప్రణాళికలు చేపట్టామన్నారు

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠాపై దాడి

## నలుగురు నిందితులు అరెస్టు, పరారీలో ఇద్దరు

## -చిత్తూరుకు చెందిన దంపతుల ఆధ్వర్యంలో పరీక్షలు

**చిత్తూరు (బంగారుపాళ్యం) మే 31 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలో సోమవారం పోలీసులు గర్భస్థ, శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠాపై దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు నిందితులు పట్టుబడగా ఈ కేసుకు సంబంధించి మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. చిత్తూరుకు చెందిన బి. సుధాకర్ రెడ్డి, బి. పద్మావతి దంపతులు ఈ లింగ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు. వివరాలిలా ఉన్నాయి. బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లోహిత్ చెంగల్రాయన్ బంగారుపాళ్యం పోలీసులకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఫిర్యాదు చేశారు. వైద్యశాఖ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు రంగంలో దిగిన పోలీసులు బంగారు పాళ్యం మండలం రాగిమానుపెంట పంచాయతీ చంద్రశేఖర పురం గ్రామంలోని నిర్మాణంలో ఉన్న ఓ ఇంటి వద్దకు చేరుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఇంట్లో నుండి అలికిడులు వినిపించడంతో పోలీసులు ఇంటిపై ఒక్కసారిగా దాడి చేశారు. ఈ సమయంలో నిర్మాణంలో ఉన్న ఇంట్లో కొంతమంది వ్యక్తులు ఒకరిద్దరూ గర్భిణీ స్త్రీలను లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు వచ్చిన విషయం గుర్తించిన వెంటనే అక్కడి నుండి ఓ వ్యక్తి పారిపోయాడు. అక్కడ ఉన్న మిగిలిన వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ విచారణలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి చిత్తూరు, బంగారు పాళ్యం ప్రాంతాలకు రప్పించి ఈ ముఠా సభ్యులు గర్భిణీ స్త్రీలను తెప్పించి గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఒక్కొక్కరి నుండి రూ.10 వేలు తీసుకునే వారిని తెలిసింది. ఈ కేసులో పోలీసులు 14 మంది బాధితులను గుర్తించి వారినుండి వాగ్మూలాలు తీసుకున్నారు. చిత్తూరు నగరంలోని మిట్టూరు ప్రాంతంలో నివాసం ఉంటున్న దంపతులు బి. సుధాకర్ రెడ్డి, బి. పద్మావతిలు ఈ రాకెట్‌లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తేలింది.

# కర్ణాటక నుంచి రాజ్యసభకు వైఎస్ షర్మిల!

**విజయవాడ, మే31, ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటక నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను నిలిపేందుకు ఆ పార్టీ నిర్ణయించినట్లు తాజా సమాచారం. ఇటీవల షర్మిల లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీని కలిసారు. ఈ సందర్భంలో రాజ్యసభ సీటు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం, ఆదివారం ఢిల్లీ వర్గాల సమాచారాన్ని అనుసరించి ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే ఈ అంశంపై కాంగ్రెస్ పూర్తి స్దాయిలో దృష్టి పెట్టిందని చెప్పినట్లు సమాచారం, తాజా సమాచారాన్ని అనుసరించి కర్ణాటకలో ఖాళీ అవుతున్న స్దానాల్లో మూడు స్దానాల్లో ఖచ్చితంగా కాంగ్రెస్‌కు ఉంది, వీటిలో ఒకటి ఖర్గేకు, ఒకటి సిద్దరామయ్య, ఒక్కటి షర్మిలకు కేటాయించే అవకాశం ఉంది.

# మండుతున్నాయ్ జాగ్రత్త

>> మధ్య వీలైతే రాకపోకలు తగ్గించుకోవాలని ఆయన సూచించారు. బయటకు వెళ్లాల్సి వస్తే తాగునీరు వెంట ఉంచుకోవాలన్నారు. ఎక్కువగా నీరు తాగడం, ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండటం, శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, ఆరోగ్య సమస్యలు ఎదర్కొంటున్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయా రాష్ట్రాల్లో ఎండల నుంచి రక్షణ కోసం వాడే పానీయాలు మామిడి పండ్లు, మజ్జిగ, షర్బత్, బేల్‌పనా గురించి ఆయన ప్రస్తా వించారు. భారత అథ్లెట్ గుర్విందర్ సింగ్‌పై ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు కురిపించారు. రాంచీలో జరిగిన జాతీయ సీనియర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ పోటీల గురించి మన్‌కీ బాత్‌లో ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. వందమీటర్ల పరుగులో రికార్డులు సృష్టించిన అథ్లెట్లు గుర్విందర్, అనిమేష్‌తో ఆయన నేరుగా మాట్లాడారు. కేవలం రెండు రోజుల్లోనే 100 మీటర్ల పరుగు పందెంలో జాతీయస్థాయిలో మూడు రికార్డులు సృష్టించామని మోడీ అన్నారు. ఈ అద్భుతమైన ఘనత సాధించిన ఇద్దరు అథ్లెట్లు గుర్విందర్ సింగ్, అనిమేష్‌కు అభినందనలు తెలిపారు. మోడీ పర్యటన సందర్భంగా ఇటీవల అన్నైమంగళం రాగి శాసనాలను నెదర్లాండ్స్ ప్రభుత్వం భారత్‌కు తిరిగి అప్పగించింది. ఇది భారతీయులు గర్వించదగిన విషయమని మోడీఅన్నారు. దేశ చరిత్రకు సంబంధించిన 20 కోట్లకుపైగా చారిత్రక పత్రాలు, రికార్డులను ఆర్కైవ్స్ వాల్ పోర్టల్ ద్వారా డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకొచ్చిందని వివరించారు.

ఉత్తరప్రదేశ్‌లోని ఒకాలువలో చిక్కుకుపోయిన డాల్ఫిన్‌ను కొందరు దాదాపు 13 గంటలపాటు శ్రమించి రక్షించారు. దీనికి సంబంచిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. ప్రధాని మోడీ ఈ సంఘటనను కూడా మన్‌కీ బాత్‌లో ప్రస్తావించారు. గంటలపాటు శ్రమించి డాల్ఫిన్‌ను కాపాడిన వారిని అభినందించారు. ఈ సహాయక చర్యల్లో కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన డాల్ఫిన్ అంబుల్స్ కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. కేరళలోని ఆలువా ప్రాంతంలో స్విమ్మింగ్ క్లబ్ సేవలను మోడీప్రశంసించారు. ఈ క్లబ్ ద్వారా ఇప్పటి వరకు 15 వేల మందికి పైగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

# సాగునీరు విడుదల

>> తెలిపారు. సకాలంలో సాగునీటిని విడుదల చేయడంతో పాటు రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఎంపీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలా కాకుండా కూటమి ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణకు, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిధులు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

01-06-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, రోహిణి కార్తె
పాడ్యమి సా.4.37
జ్యేష్ఠ రా.7.08
వర్జ్యం : లేదు
దు.మ.12.31-మ.1.23,
2) మ.3.07-3.59
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** సంస్థలలో పనిచేసేవారికి, యజమానులకు లాభము చేకూరు అవకాశములు గోచరిస్తున్నాయి.

**వృషభం:** కుటుంబ సభ్యులతో కలిసి కొంత సమయమును ఆనందంగా గడుపుతారు. శుభకార్యములకు హాజరవుతారు.

**మిథునం:** మిత్రుల సహకారము లభించుట వలన మీకు తెలియని ఏవో కొన్ని విషయములను తెలుసుకుంటారు.

**కర్కాటకం:** చేపట్టే సంస్థలకు రాజకీయ నాయకుల సహాయం లభిస్తుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు.

**సింహం:** మీకు ఇష్టము లేకపోయినా ఆత్మీయుల సమక్షములో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. వాహన సౌలభ్యం కలదు.

**కన్య :** ఆదాయ వ్యయముల సమతుల్యత లేకపోయినా ఏ ఇబ్బంది లేకుండా డబ్బు సర్దుబాటు అవుతుంది. వస్త్రలాభం.

**తుల :** మీ నైపుణ్యమునకు తగిన ప్రతిఫలమును పొందుతారు. పెట్టుబడి పెట్టిన వారికి భాగములను ఇవ్వవలసి రావచ్చును.

**వృశ్చికం:** వ్యాపారములో ఆధునాతన సాంప్రదాయమును, సంస్కరణములు ప్రవేశపెతారు. ఇంటా బయట ప్రోత్సాహం.

**ధనుస్సు:** ఉద్యోగములో దాదాపుగా మీ వైపు నుండి మానసిక సహాయ నిరాకరణ చాలా మందికి ఎదురౌతుంది.

**మకరం:** వినోదములలో అధికభాగము ప్రయోజనములకే ప్రాధాన్యతలను ఇస్తారు. కుటుంబసభ్యుల సలహాలు పాటిస్తారు.

**కుంభం:** ముందు ఆలోచనలతో ప్రాధాన్యత లేని వ్యక్తులను అందలము లెక్కిస్తారు. అంతరంగిక వర్గములో స్థానమును ఇస్తారు.

**మీనం:** అవకాశములను మీరు పరిశీలించు కొని జాగ్రత్తగా ఎంచుకున్న రంగములను బట్టి మీ అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్





ఆదివారం కోల్‌కతాలో పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

# లారీని ఢీకొట్టిన ఆర్టీసి బస్సు

>> దంలో బస్సు డ్రైవర్‌తో పాటు ఇద్దరు మహిళా ప్రయాణికులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న గాజువాక పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు.. మృతులను విజయగరానికి చెందిన డ్రైవర్ రాయపల్లి రాంబాబు (50), లంకా ఈశ్వరమ్మ (57), రాజమహేంద్రవరానికి చెందిన రాధా మాధవి (35)గా పోలీసులు గుర్తించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆకుల శివసూర్య నాగేశ్వరరావు (42), కనకం లలిత (57), కనకం రాజు (65), నివ్వ జీవిత (7), ఆర్. తన్విహ (6), ఆర్. రామకృష్ణ (70), సిల్ల జమ్మయ్య (50)లను చికిత్స నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. వీరిలో ఇద్దరు చిన్న పిల్లలు కూడా ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి, బాధితుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

**అతి వేగమే కారణమా?**

స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... ముందుగా వెళుతున్న లారీ పంచర్ కావడంతో పక్కకు ఆగగా వేగంగా వస్తున్న బస్ వెనుక నుంచి ఢీ కొనడంతో ప్రమాదం సంబవించినట్లు స్థానికులు చెబుతున్నారు. బస్ అతివేగమే ప్రమాదానికి గల కారణం అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని గాజువాక పోలీసులు తెలిపారు.

# సర్కార్ భూమి స్వాహా కుట్ర!

>> 18లో గల 10 ఎకరాల ప్రభుత్వ భూమి తమదంటూ దివంగత దశరథ్ కుటుంబ సభ్యులు వాదిస్తున్నారు. ఈ క్రమంలో దశరథ్ కుమారులు నిమ్మల రాజేష్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల రామస్వామి, కుమార్తె మంగలు సదరు 10 ఎకరాలకు తామే యజమానులమంటూ హైకోర్టును ఆశ్రయించారు. రెవెన్యూ శాఖకు వ్యతిరేకంగా వీరు పిటీషన్ దఖలు చేయగా గత సంవత్సరం అక్టోబరులో వీరి పిటీషన్‌ను కొట్టివేసిన కోర్టు సదరు భూమి ప్రభుత్వానిదని తేల్చి చెప్పింది. దీంతో వీరు బిల్ల రమేష్, ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడుతో కలిసి చేతులు కలిపి సదరు భూముల యజమానులు తామేనంటూ భారీ కుట్రకు పథకం వేశారు. ఇందులో భాగంగా నిమ్మల కుటుంబ సభ్యులు, బోల్ల రమేష్, బ్రహ్మానాయుడుల మధ్య ఓ ఎంఒయు చేసుకున్నారు. దీని లావాదేవీలో భాగంగా 4కోట్ల రూపాయలను నిమ్మల కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఈ లావాదేవీకి సునీల్, వేలాడి రాధాక్రిష్ణ అనే వ్యక్తులు మద్యవర్తులుగా వ్యవహరించారు. ఈ లావాదేవి కోసం నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులను తయారు చేశారు. ఓ వైపు కోర్టు వీరి పిటీషన్‌ను కొట్టివేసి ప్రభుత్వ భూమిగా తేల్చగా, మరోవైపు ఈ ముఠా నకిలీ డాక్యుమెంట్లతో ప్రభుత్వ స్థలం విక్రయించే పథకం వేసింది. సర్వే నెంబరు 18లోని 10 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం తమకు రెగ్యులరైజేషన్ చేసినట్లు నకిలీ డాక్యుమెంట్లు స ృష్టించారు. తాహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి పిర్యాదుతో రంగంలోకి దిగిన నార్సింగి పోలీసులు నిమ్మల రాజేష్‌గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల సాయికిరణ్‌లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే.

**కీలకంగా రాధాక్రిష్ణ...**

కాగా ఈ కుట్రకోణంలో వేలాడి రాధాక్రిష్ణ కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో 2006 నుంచి 2009 వరకు ఐటి ఆండ్ సిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసిన వేలాడి రాధాక్రిష్ణ(53) అనంతర కాలంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేయడం, పాస్ పుస్తకాలు, ప్రభుత్వ అనుమతులు ఇప్పిస్తానని ప్రజలను మోసం చేయసాగాడు. సచివాలంలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్నానని, న్యాయవాదినని ప్రచారం చేసుకుంటూ మోసాలకు పాల్పడ్డాడు. 2013లో ఉద్యోగం ఇప్పిస్తానని ఓ వ్యక్తి వద్ద 30 లక్షలు వసూలు చేయడంతో ఇతని మీద కరీంనగర్ టూటౌన్‌లో కేసు నమోదైంది. దీంతో పాటు ఉద్యోగం ఇప్పిస్తానని వెంకటాచారి అనే వ్యక్తిని మోసం చేయడంతో నల్గొండ పోలీస్ స్టేషన్‌లో, మొయినాబాద్‌కు చెందిన దివాకర్‌కు ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన ఘటనలో మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. దీంతో పాటు రాజేంద్రనగర్, కరీంనగర్, నేరెడ్‌మెట్, కర్నూలు జిల్లా బేతన్‌చెర్ల, కరీంనగర్ టౌన్ తదితర పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. తన డ్రైవర్ గ్యార ప్రవీణ్ ద్వారా కొవ్వూరు సునీల్‌తో పరిచయం పెంచుకున్నాడు. ఈ క్రమంలో గండిపేట మండలం సర్వే నెంబరు 18లో ఉన్న ప్రభుత్వ భూమికి హక్కుదారులమంటూ చెప్పుకుంటున్న నిమ్మల కుటుంబ సభ్యులతో సునీల్ ద్వారా పరిచయం పెంచుకొని పెద్దఎత్తున డబ్బు సంపాదించాలని పథకం వేశాడు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు, అతని సోదరుడు రమేష్‌లకు విషయం చెప్పి ప్రభుత్వ భూమికి వారసత్వం, ఇతర అనుమతులు పొందవచ్చని హామీ ఇచ్చి భూమి కొనుగోలుకు ఒప్పించాడు. కొవ్వూరు సునీల్‌తో కలిసి నకిలీ పత్రాలు తయారు చేస్తానని చెప్పి నిమ్మల కుటుంబ సభ్యుల నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేశాడు. ప్రభుత్వ అనుమతులు కష్టమని గ్రహించిన రాధాక్రిష్ణ సదరు భూమికి నకిలీ జీవోలు, నకిలీ సిసిఎల్‌ఏ ప్రొసీడింగ్‌లు, ఐఎస్ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి ఆధికారిక లేఖలను స ృష్టించాడు. ఈ ప్రక్రియలో కొవ్వూరు సునీల్, కరణం రాజేష్, గ్యార ప్రవీణ్, ప్రభుదాస్‌లు ఇతనికి సహకరించారు. మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడుకు తెలిసే ఈ తతంగం కొనసాగించినట్లు విచారణలో పోలీసులు తేల్చారు. ఈ కుట్రలో మొత్తం 12కోట్ల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోమైన అనంతరం రాధాక్రిష్ణ తన డ్రైవర్ ప్రవీణ్‌కుమార్ సహాయంతో సదరు పత్రాలను మొత్తం తరలించేందుకు ప్రయత్నించాడు. మరోవైపు నిమ్మల కుటుంబ సభ్యుల అరెస్టు తరువాత పరారీలో ఉన్న రాధాక్రిష్ణ కోసం గాలింపు చేపట్టిన పోలీసులు రాధాక్రిష్ణ, అతని డ్రైవర్ ప్రవీణ్‌కుమార్‌లను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నకిలీ ప్రభుత్వ జీవోల ప్రతులు, 5ల్యాప్‌టాప్‌లు, 12చెక్కుబుక్‌లు, 13 స్టాంపులు, 7బ్యాంకు పాస్‌బుక్కులు, నగరంలోని 31 భూములకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కేసులో కీలకంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడుతో పాటు అతని సోదరుడు, మిగిలిన నిందితుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

# సంబరాలా! విధ్వంసమా?

>> కుండా ఆనందం ఉద్రిక్తతలకు దారితీసి ఫ్రాన్స్ విధుల్లో భారీ ఎత్తున విధ్వంసానికి దారితీసింది. ఈఫిల్‌టవర్ ప్రాంతం మొత్తం కూడా నీలం, ఎరుపురంగుల పొగతో నిండిపోయింది. ఇప్పటివరకూ అందిన సమాచారం ప్రకారం ఒకవ్యక్తి మృతిచెందాడు. 264 కార్లు ధ్వంసం అయ్యాయి. మొత్తం 780 మందిని అరెస్టుచేసినట్లు ఫ్రాన్స్ పోలీసులు ప్రకటించారు. 20 వేలమందికిపైగా మద్దతుదారులు ఛాంప్స్ ఎలిసీస్ స్టేడియం వద్దకుచేరి ఆనందాలతతో ఉత్సా హంతో గంతులు వేయడం ప్రారంభించారు. విద్యుత్ బైకులను దగ్ధంచేసారు. గ్లాస్‌డోర్లు ఉన్న షాపులను పూర్తిగా ధ్వంసంచేసారు. పిఎస్జీ పార్క్ డెస్ ప్రిన్సిస్ స్టేడియం వద్ద ఉన్న ఒక బేకరీ, రెస్టారెంట్ పూర్తిగా ధ్వంసం అయ్యాయి. స్టేడియం బయట నాలుగునుంచి ఐదువేల మందికిపైగా గుమికూడి రాళ్లు, బంతులు వంటి సామగ్రిని విరుసుకోవడం ప్రారంభించారు. సుమారు 150 మంది ఫ్యాన్స్ స్టేడియం గేట్లు తోసివేసి లోనికిప్రవేశించి విధ్వంసం సృష్టించారని తేలింది. మొత్తం 22 వేలమంది పోలీసులను నియమించారు. వారిలో ఎనిమిది వేలమందిని ప్యారిస్‌లోనే నియమించారు. ట్రామ్‌లైన్లు సస్పెండ్‌చేసారు. మెట్రోస్టేషన్లు మూసివేసారు. బస్ సర్వీసులు పూర్తిగా నిలిపివేసారు. ఛాంప్స్ ఎలిసీస్ చుట్టూ ఉన్న అనేక షాపులకు నిప్పుపెట్టారు. గతంలో కూడా పిఎస్‌జి విజయం సాధించినపుడు ఇదే తంతు కొనసాగింది. అంతర్గత వ్యవహారాల మంత్రి లారెంట్ న్యూనెజ్ మాట్లాడుతూ ఏడుగురు అధికారులు గాయపడ్డారని, ఇలాంటి పరిస్థితులు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. భాష్పవాయుగోళాలుప్రయోగించి గుంపులను చెదరగొట్టారు. ఒక్కరాత్రిలోనే 100కుపైగా బాణాసంచా, తీవ్రస్థాయి పేలుడు ఉత్పత్తులను సీజ్‌చేసినట్లు చెప్పారు. పీఎస్జీ జట్టు క్రీడాకారులు విక్టరీ మారథాన్ నిర్వహించేందుకు ఈఫిల్ టవర్‌నుంచే ర్యాలీలో పాల్గొనాలని నిర్ణయించారు. ఈ వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ కూడా పాల్గొనాల్సి ఉంది. అయితే ఈలోపే తీవ్రస్థాయి ఉద్రిక్తతలు చోటుచేసుకోవడంతో అవన్నీ రద్దయ్యాయి. గతంలో 2009లో కూడా బార్సిలోనా గేమ్స్‌లో 3-1 తేడాతో పిఎస్జీ విజయం సాధించినపుడు కూడా అభిమానుల పిచ్చి పీక్‌స్టేజికి చేరింది.

**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

e-Proc. Short / NIT No.948/07/E/TO/2026-27, Dt.29-05-2026

Repairs to Certain Toilets & Providing Decorative & Artistical Painting, S/D Fixing of Bobcat Vechicles Tyres, Rims, Desiltation of Drain, under General funds and C.C.Roads, CC Drains, CC Cultvers under VMRDA funds Est Cost Rs.133.52 Lakhs.

| | | |
|---|---|---|
| Download start date & time | Dt. 01-06-2026 from 3.30 P.M. | Dt.01-06-2026 from 3.30 P.M. |
| Download end date & time | Dt.09-06-2026 upto 3.30 P.M. | Dt.16-06-2026 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | Dt.09-06-2026 upto 4.00 P.M. | Dt.16-06-2026 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt.09-06-2026 after 4.30 P.M. | Dt.16-06-2026 after 4.30 P.M. |

Contact Nos. 9849908295, 9849907020.
Further details can be seen at www.apeprocurement.gov.in

COMMISSIONER

# శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## ● మంత్రి కొలుసు పార్థసారథి



**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రాజకీయ నాయకులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎలాంటి హింసాత్మక చర్యలను ప్రోత్సహించరాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విభేదాలు చర్చలు, చట్టబద్ధ మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి, వాస్తవాలను ప్రజలకు చేరవేయడానికి ఉపయోగపడాలని, వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలు, అభండాలు వేయడానికి దానిని వినియోగించడం సమాజానికి హానికరమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో గ్రేవల్‌తో పాటు ఇతర ఖనిజ వనరులు కీలకమని, మైనింగ్ కార్యకలాపాలు పూర్తిగా చట్టబద్ధంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. అక్రమ మైనింగ్‌ను అరికట్టడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పక్కనపెట్టి ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నాలు చేయడం బాధాకరమని పేర్కొన్న మంత్రి. అధికారులను, వ్యాపార వర్గాలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం వ్యక్తిగత దాడులు చేయడం, శాంతిభద్రతలకు భంగం కలిగించడం సమంజసం కాదని స్పష్టం చేసిన మంత్రి కొలుసు పార్థసారథి, సమాజ శ్రేయస్సు కోసం అందరూ సంయమనం పాటిస్తూ చట్టాన్ని గౌరవించాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# అలిపిరిలో మొరాయించిన స్కానర్లు

## ● లగేజీ తనిఖీలకు భక్తుల ఇబ్బందులు



**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవిసెలవులు... ఆపై వారాంతం రద్దీతో కిటకిటలాడుతున్న అలిపిరి తనిఖీ కేంద్రంలో లగేజీ స్కానర్లు యంత్రాలు మొరాయించాయి. ఆరు లగేజీ స్కానర్లు ఉండగా నాలుగు పనిచేయడం లేదు. దీంతో భక్తులు తమ లగేజీల తనిఖీకి గంటల తరబడి బారులు తీరాల్సి వస్తోంది. వేకువజామున 3గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు భక్తుల రాకపోకలు, వాహనాలతో తనిఖీ కేంద్రం నిత్యం రద్దీగా ఉంటుంది. ఇక్కడ స్కానర్లు ఉంటే లగేజీల తనిఖీలు సులభమవుతుంది. ఆదివారం ఉదయం నుండి ఇదేపరిస్థితి కనిపించింది. సాయంత్రం కూడా ఇవి అలాగే పనిచేయకపోవడంతో భద్రత సిబ్బంది మాన్యువల్‌గా వాహనాలు దిగిన భక్తులను, వారి లగేజీలను తనిఖీ చేయాల్సి రావడంతో బాలా ఆలస్యమవుతోంది. టిటిడి అధికారులు ఈ స్కానర్లు బాగుచేసి భక్తుల అవస్థలు తొలగించాల్సి ఉంది.

# డిఎస్సీపై జగన్ ఆరోపణలు అర్ధరహితం

## ● మహానాడు విజయవంతం కావడానికి చూసి ఓర్వలేకనే: మంత్రి కొల్లు రవీంద్ర



**ఒంగోలు(కలెక్టరేట్), మే 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి చర్యలు, మహానాడు విజయవంతం కావడాన్ని చూసి ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిఎస్సీపై ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఆదివారం ఒంగోలులో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమానికి హాజరైన అనంతరం టిడిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని మంత్రి తెలిపారు. సుమారు 24 లక్షల మంది కార్యకర్తలు, నాయకులు హైబ్రిడ్ విధానంలో పాల్గొని 21 కీలక తీర్మానాలకు మద్దతు తెలిపారని పేర్కొన్నారు. మహానాడుకు ప్రజల నుంచి వచ్చిన ఆదరణ, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేకనే జగన్ విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుండటమే ప్రతిపక్షాలకు అసహనంగా మారిందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క డిఎస్సీ కూడా నిర్వహించలేదని, నిరుద్యోగ యువతను పూర్తిగా నిరాశపరిచారని మంత్రి ఆరోపించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. డిఎస్సీ నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ప్రక్రియను అడ్డుకునేందుకు అనేక కోర్టు కేసులు పెట్టినా ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా నియామకాలు పూర్తి చేసిందన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది యువతకు కూటమి ప్రభుత్వం న్యాయం చేసిందని పేర్కొన్నారు. జగన్ పాలనలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని విమర్శించిన మంత్రి, ప్రస్తుతం వాటి వివరాలు బయటపడుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించేందుకే డీఎస్సీ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలపై చర్చించకుండా రాజకీయ విమర్శలకు పరిమితం కావడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనేక రంగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రస్తుతం వాటిని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మహానాడులో కీలక తీర్మానం చేసినప్పటికీ ప్రతిపక్షం స్వాగతించలేకపోయిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, పెన్షన్ల పంపిణీ వంటి సూపర్ సిక్స్ హామీల అమలులో ముందుకు సాగుతోందన్నారు. పొగాకు రైతులు, మత్స్యకారులు, వివిధ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పలు నిర్ణయాలు తీసుకుంటున్నామని, మార్కెట్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. తమిళనాడు మత్స్యకారుల సమస్యల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏపి మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలిచిందని, వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం అందించిందని గుర్తుచేశారు. పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తోందన్నారు. ఆక్వా రంగం ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితుల ప్రభావంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటోందని మంత్రి చెప్పారు. ముడి సరుకుల ధరలు పెరగడం, డిమాండ్ తగ్గడం వంటి పరిస్థితులను ప్రభుత్వం పరిశీలిస్తోందని, రంగాన్ని ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎగుమతుల ప్రోత్సాహం, ఉత్పత్తి వ్యయాల తగ్గింపు, రైతులకు సాంకేతిక సహాయం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, పొడపాటి తేజస్విని తదితరులు పాల్గొన్నారు.



పొగాకు వ్యతిరేక దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా తదితరులు

# పొగాకు రహిత ఎన్‌టిఆర్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి: కలెక్టర్

**విజయవాడ, మే 31 ప్రభాతవార్త:** ప్రజల సహకారంతో ఎన్‌టిఆర్ జిల్లాను పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈగల్‌టీం ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలోని కలెక్టర్ కార్యాలయం వద్ద వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, విద్యార్థినీవిద్యార్థులతో ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల శరీరంలోని ప్రధాన అవయవాలకు తీరని నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. పొగాకు వినియోగించటం వల్ల ఊపిరితిత్తులు దెబ్బతినటమే కాకుండా పలు రకాల క్యాన్సర్‌ల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పొగాకు ఉత్పత్తులను నమలటం, దూమపానం వంటి దురలవాట్లను మానుకోవాలని హితవు పలికారు. విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులు విక్రయించకూడదనే నిబంధనను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలియచేసారు. స్వచ్ఛందసంస్థల సహకారంతో విద్యాస ంస్థల్లో పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరిస్తూ అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పొగాకు వినియోగిస్తున్న వారిని డిఅడిక్షన్ కేంద్రాల్లో కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. ఈగల్ ఐజి రవికృష్ణ మాట్లాడుతూ విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు విక్రయించకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడిన యువత భవిష్యత్‌లో మద్యం, మాదక ద్రవ్యాల వినియోగం వైపు ఆకర్షితులయ్యే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఓకంట కనిపెడుతుండాలని సూచించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ జి.సమరం, రాష్ట్ర ఎన్‌టిపిసిసి కన్సల్‌టెంట్ డాక్టర్ వి.సౌజన్యలక్ష్మీ, రాష్ట్ర విహెచ్‌ఏ ప్రధాన కార్యదర్శి షేక్ ఇస్మాయిల్, రాష్ట్ర కోఆర్డినేటర్ మన్మోహన్, ఈగల్ ఎస్పీలు నగేష్‌బాబు, ప్రభాకర్, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# సాత్విక్ చిరాగ్ జోడీ అభినందనీయులు

## ● సిఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్




**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ విభాగంలో స్వర్ణం సాధించిన సాత్విక్ చిరాగ్ జోడీని సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ అభినందించారు. "ఎక్స్" వేదికగా తమ ఖాతాల్లో వారు సాత్విక్ చిరాగ్ జోడికి శుభాకాంక్షలు తెలిపారు. నరాలు తెగే ఉత్కంఠతో కోర్టులో అసలైన బ్యాడ్మింటన్ సంబరం ఆవిష్కృతమైందని ఈ సందర్భంగా అన్నారు. పట్టుదల అంటే ఏంటో భారత స్టార్ ద్వయం ప్రపంచానికి చూపించిందన్నారు. సింగపూర్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్ ఇప్పుడు భారతదేశం సొంతమైందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎంపి సానా సతీష్‌బాబు కూడా సాత్విక్ చిరాగ్ జోడిని అభినందించారు.

# 'ఉత్తరాంధ్ర ప్రజల స్వప్నం నెరవేరింది'

## మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కాబోతుండటంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ సంతోషం వ్యక్తం చేశారు. విశాఖ కేంద్రంగా ఇక నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు సాగనున్నాయని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. కొత్త రైల్వేజోన్ ద్వారా ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

# వేలాది మంది టీచర్ల జీవితాలతో వైసిపి ఆటలు

## - మంత్రి సవిత మండిపాటు



**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** వేలాది మంది ఉపాధ్యాయుల జీవితాలతో వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆటలాడే ప్రయత్నం చేస్తున్నారని ఎపి బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆరోపించారు. ఆధార రహిత ఆరోపణలతో డిఎస్సీ-2025పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు చంద్రబాబు వస్తే జాబు.. జగనొస్తే చావేనని విమర్శించారు. ఆదివారం మీడియాతో మంత్రి సవిత మాట్లాడారు. మెగా డిఎస్సీలో అక్రమాలకు తావే లేదని స్పష్టం చేశారు. వైసిపి నేతల బిడ్డలు సైతం డిఎస్సీలో క్వాలిఫై అయ్యి టీచర్లగా పనిచేస్తున్నారని ప్రస్తావించారు. ముఖ్యమంత్రిగా 2 లక్షలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత సిఎం చంద్రబాబుదని వ్యాఖ్యానించారు. జగన్ రెడ్డి ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. టిడిపి మహానాడులో మహిళా రిజర్వేషన్ల ప్రకటనతో జగన్ మైండ్ బ్లాంక్ అయ్యిందని ఎద్దేవా చేశారు. మెగా డిఎస్సీలో అక్రమాలంటూ జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మంత్రి సవిత ధ్వజమెత్తారు.

# తిరుమల సమాచారం



# వేడుకగా పౌర్ణమి గరుడసేవ

**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** జ్యేష్ఠపూర్ణిమ సందర్భంగా ఆదివారంరాత్రి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప స్వామికి గరుడ వాహనసేవ వేడుకగా నిర్వహించారు. సాయంత్రం నిత్య కైంకర్యాలు ముగించుకున్న స్వామివారిని వాహన మండపం వద్ద గరుడ వాహనంపై ఆలయ అర్చకులు వేంచేపుచేశారు. అక్కడ వేదమంత్రాలు, కర్పూరహారతులు సమర్పించిన అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య స్వామివారి వాహనం ఊరేగింది. ఆలయ మాఢవీధుల్లో భక్తులు అడుగడుగునా కర్పూర హారతులిచ్చారు. ప్రతినెలా పౌర్ణమిన విశేషాభరణాల అలంకృతుడై మలయప్ప భక్తులకు కటాక్షించడం పరిపాటి. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గొన్నారు.




# భక్తులతో కొండ కిటకిట

## - వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిట లాడుతోంది. వేసవిసెలవులు ఆపై వారాంతం శని, ఆదివారాలు కలసి రావడంతో ఆదివారం ఉదయం 5గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1, 2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 18గంటలు పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఆరేడు గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. అసలే వేసవిసెలవులు ఆపై తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకుంటుండటంతో తిరుమల కిటకిటలాడుతోంది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 49వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# తిరుమలలో మూడో అన్నప్రసాద భవనం ఎప్పుడో?

## ● వెంగమాంబ భవనంలో నిరీక్షణ లేకుండా భక్తులకు ప్రత్యామ్నాయం



**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** "అన్నం పరబ్రహ్మ స్వరూపం"గా భావిస్తూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేస్తున్న లక్షలాది మంది భక్తులకు ఆకలి అనేది తెలియ కుండా రుచిగా, శుచిగా తిరుమల తిరుపతి దేవస్థానం అన్నప్రసాదాలు అందిస్తోంది. రోజువారీగా 1.60లక్షల మంది నుండి 2లక్షల మంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండటం విశేషం. భక్తుల రద్దీతో ఇప్పుడు తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనే గాక పిఎసి 4లో అన్నప్రసాదాలు భక్తులకు వడ్డిస్తున్నారు. ఇప్పటికీ వెంగమాంబ భవనంలో మధ్యాహ్నం వేళ భక్తులు నిరీక్షణ సమయం ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా మూడో అన్నప్రసాద భవనం కోసం టిటిడి అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఈ భవనాన్ని భక్తులకు సౌకర్యంగా, రద్దీవుండే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నారు. యాత్రికుల వసతి సముదాయాలు నెలకొన్న ప్రాంతంలో ఏర్పాటుచేస్తే భక్తులకు అందుబాటులో ఉంటుందా అనే ఆలోచన ఉంది. దీనిపై ఇప్పటికే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులతో సమీక్షించారు. అన్నప్రసాదంలో అదనంగా మసాలవడ అందిస్తుండటం, అన్నప్రసాదాల నాణ్యత వందశాతం మెరుగుపడటంతో ధనవంతులైన భక్తుల నుండి సామాన్యభక్తుల వరకు అన్నప్రసాదాలను దేవుని ప్రసాదంగా భావించి స్వీకరిస్తున్నారు.

**ఉదయం నుండి రాత్రివరకు నిరంతరాయంగా:** తిరుమలలో నిరంతరాయంగా ఉదయం 8.30 గంటల నుండి రాత్రి 11గంటల వరకు వెంగమాంబ అన్నప్రసాద భవనంలో నాణ్యమైన అన్నంతోబాటు సాంబారు, రసం, మజ్జిగ, చక్కెరపొంగలి, తాళింపు(కర్రీ)ని, మసాలవడ రుచికరంగా వడ్డిస్తున్న విషయం తెలిసిందే. రోజువారీగా తిరుమలకు లక్షమంది వరకు భక్తులు చేరుకుంటున్నా 80వేల మంది భక్తులు ఇష్టదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. అయితే ఒక లక్ష నుండి 1.40లక్షల మంది వరకు భక్తులు ప్రతిరోజూ అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నట్లు టిటిడి అధికారుల గణాంకాలు. ఈ నేపథ్యంలో దాతలు కూడా అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరివిగా విరాళాలందిస్తున్నారు. ప్రస్తుతం 2వేల కోట్ల రూపాయలపైగానే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు నిధులు డిపాజిట్లు రూపంలో ఉన్నాయి. దీని ద్వారా వచ్చే వడ్డీతోనే ప్రతిరోజూ తిరుమలలో భక్తులకు నాణ్యమైన రుచికరంగా, శుచిగా అన్నప్రసాదాలు అందిస్తుండటం విదితమే.

గత ఆరునెలల్లో వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో కూడా వంట సామాగ్రి, పాత్రలు, యంత్రాలను పాతవాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయించారు. ఇప్పటికే టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రముఖ చెఫ్‌ల సూచనలు తీసుకుని అన్నప్రసాదాలను ఎంతో నాణ్యతగా తయారు చేయించి భక్తులకు అందిస్తున్నారు. తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడు అన్నప్రసాదాలను భక్తివిశ్వాసంతో స్వీకరిస్తున్నారు. కాగా 17వ శతాబ్దంలోనే నాందిపలికిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో ఇప్పటి అవసరాలకు అనుగుణంగా రోజువారీగా 12 టన్నుల బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. దాతలు కూడా రోజుకు రూ.44లక్షలు విరాళమిస్తే వారిపేరున అన్నప్రసాదాలు వడ్డిస్తున్న సౌలభ్యం ఉంది. ఉదయం అల్పాహారం 12లక్షలు, మధ్యాహ్నం, రాత్రి భోజనం రూ.32లక్షలు వ్యయం అవుతోంది.



# కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్‌గా కల్యాణవెంకన్న

**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి జిల్లా నారాయణవనంలో పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం 8 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు రాజమన్నార్ అలంకారంలో కల్పవృక్ష వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. దేవేరులతో కలిసి కల్పవృక్ష వాహనంపై కొలువుదీరిన స్వామివారు సకల సంపదల ప్రదాతగా, భక్తుల మనోరథాలను నెరవేర్చే కల్పతరువుగా అనుగ్రహించారు. స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించిన భక్తులు భక్తి పరవశంలో మునిగిపోయారు. వాహనం ముందుగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు నిర్వహిస్తూ గోవింద నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ అత్యంత వైభవంగా సాగింది. మార్గమధ్యంలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారి ఆశీస్సులు పొందారు. రాత్రి 7 గంటల నుండి సర్వభూపాల వాహనసేవ వైభవంగా నిర్వహించారు. ఈ వాహనసేవలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, చెంగల్‌రాయులు, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# జూన్ 26 నుండి శ్రీవారి జ్యేష్టాభిషేకం



**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజుల పాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్ మాసంలో జ్యేష్టా నక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టా భిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారు కవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచు తారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషే కాలు జరిపిస్తారు.

సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు జూన్ 26వ తేదీ మంగళవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యథావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 28వ తేదీ గురువారం విశేష పూజలు, అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారు కవచం ధరింపజేస్తారు. బంగారు కవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్ నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

# కపిలతీర్థంలో దివ్య చక్రస్నానం

## ● స్నపన తిరుమంజనంతో ఆధ్యాత్మిక వైభవం



**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఉదయం అత్యంత వైభవంగా చక్రస్నాన మహోత్సవంతో పరమపవిత్రంగా ముగిశాయి. కపిల తీర్థం ఆళ్వార్ తీర్థం వద్ద జరిగిన ఈ దివ్య ఘట్టాన్ని వేలాది మంది భక్తులు భక్తి శ్రద్ధలతో వీక్షించి పుణ్యఫలాన్ని పొందారు. ఉదయం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి, చక్రత్తాళ్వార్ ఆలయం నుండి మంగళవాయిద్యాలు, వేదఘోషలు, గోవింద నామస్మరణల మధ్య ఊరేగింపు గా బయలుదేరి కపిలతీర్థంలోని ఆళ్వార్ తీర్థానికి విచ్చేశారు. మార్గమధ్యంలో భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలు, వివిధ రకాల పండ్లరసాలతో జరిగిన అభిషేకం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. తదనంతరం చక్రత్తాళ్వార్‌కు వైభవంగా చక్రస్నానం నిర్వహించగా, తీర్థంలో పవిత్ర స్నానాలు ఆచరించిన భక్తులు అపార భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం స్వామి టిటిడి పరిపాలనా భవనం ఎదుటనున్న పి.ఆర్.తోటకు వేంచేశారు. సాయంత్రం 5 గంటలకు పి.ఆర్.తోట నుండి స్వామి ఊరేగింపుగా బయలుదేరి గోవిందరాజస్వామి ఆలయానికి చేరుకున్నారు. రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడవీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ధ్వజావరోహణ మహోత్సవంతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ చిరంజీవి, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా ఉంటాం



## వారు దేశద్రోహులు కారు.. ఉజ్వల భవిష్యత్తుకు అర్హులు

## సిబిఎస్ఇ ఒఎస్ఎం వివాదంపై న్యాయవిచారణ జరపాలి

## విద్యార్థులతో మాటామంతిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

**న్యూఢిల్లీ, మే 31:** సిబిఎస్ఇ ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) వివాదంపై కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. కొంతమంది విద్యార్థులతో తాను జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియోను ఆదివారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సమంజసమైన ప్రశ్నలు అడిగినందుకు 'సమాధానాలకు బదులుగా అవమానాలను' ఎదుర్కొన్న ఆ విద్యార్థులను ధైర్యవంతులైన యువ భారతీయులుగా రాహుల్ అభివర్ణించారు. 'నా తోటి 'దేశద్రోహ సోరోస్ ఏజెంట్లతో' జరిగిన వాస్తవాలను వెల్లడించే సంభాషణ'గా పేర్కొన్నారు. విద్యార్థులు ఉజ్వలమైన, సురక్షితమైన భవిష్యత్తుకు అర్హులని, 'వారు దానిని పొందేలా తాము చూస్తాము' అని కూడా ఆయన భరోసానిచ్చారు. 'వేదాంత్, అతని స్నేహితులు ప్రతిభావంతులైన, ధైర్యవంతులైన యువ భారతీయులు. వారు సిబిఎస్ఇని, మోడీ ప్రభుత్వాన్ని సరళమైన ప్రశ్నలు అడిగారు, కానీ సమాధానాలకు బదులుగా అవమానాలను ఎదుర్కొన్నారు' అని వీడియోతో పాటు 'ఎక్స్'లో తన పోస్ట్‌లో గాంధీ పేర్కొన్నారు. ఆ వీడియోలో, గాంధీ విద్యార్థులతో వారి కష్టాల గురించి అనధికారికంగా మాట్లాడారు. సమంజసమైన ఆందోళనలు, సమస్యలుగా పేర్కొన్న వాటిని లేవనెత్తినందుకు వారిని 'పాకిస్థానీలు', 'డీప్ స్టేట్ ఏజెంట్లు' అని ఎలా ముద్ర వేశారో అని రాహుల్ గాంధీ చమత్కరించారు. 'మీరు విద్యార్థులు. మీరు మీ జవాబు పత్రాలు అడుగుతున్నారు, అంతే ఇప్పుడు, అకస్మాత్తుగా, మీరు దేశద్రోహులుగా మారిపోయారు. సమస్యను పరిష్కరించాలంటే, మీరు సమస్యను అంగీకరించాలి. మీరు సమస్యను అంగీకరించడానికి నిరాకరిస్తూ, ఆ పేద పిల్లలను నిందిస్తూ, 'మీరు డీప్ స్టేట్, మీరు గూఢచారులు, ఉగ్రవాదులు' అని అంటున్నారు' అని ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) వివాదంపై ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన స్కాన్ చేసిన కాపీలను చూసిన తర్వాత, ఆ జవాబు పత్రాలు తమవి కావని పలువురు సిబిఎస్ఇ 12వ తరగతి విద్యార్థులు తప్పుగా జరిగినట్లు గుర్తించారు. పునః మూల్యాంకన ప్రక్రియలో భాగంగా సిబిఎస్ఇ అప్‌లోడ్ చేసిన ఫిజిక్స్ జవాబు పత్రం తనది కాదని ఆరోపిస్తూ 12వ తరగతి విద్యార్థి వేదాంత్ 'ఎక్స్'లో పెట్టిన పోస్ట్ వైరల్ అయింది. ఆ తర్వాత పలువురు ఇతర విద్యార్థులు కూడా ఇలాంటి ఆరోపణలతోనే సోషల్ మీడియాను ఆశ్రయించారు. తర్వాత సిబిఎస్ఇ వారిని సంప్రదించి, వారి సరైన జవాబు పత్రాలను పంచుకుంది. సరిపోలని జవాబు పత్రాలకు సంబంధించిన కేసులు, పునర్మూల్యాంకన ప్రక్రియలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను 'అత్యంత ప్రాధాన్యత'తో చేపట్టినట్లు బోర్డు తెలిపింది. గాంధీతో మాట్లాడిన విద్యార్థుల బృందంలో వేదాంత్ కూడా ఉన్నాడు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఐఐటి మద్రాస్, ఐఐటి కాన్పూర్ నిపుణులు, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిఐసిఐ)తో కలిసి ఈ వ్యవస్థను పరిశీలిస్తూ, పోర్టల్, పేమెంట్ గేట్‌వే అనుసంధానాన్ని బలోపేతం చేస్తున్నారు. సిబిఎస్ఇ పరీక్షల కోసం ఓఎస్ఎం ప్రక్రియను నిర్వహించిన కోఎంప్ట్ సంస్థపై గాంధీ విమర్శలు గుప్పించారు. ఆ సంస్థ తన పాత పేరు గ్లోబరేనాతోనే ఇప్పటికే వివాదంలో చిక్కుకుందని ఆయన ఆరోపించారు. ఈ మొత్తం కుంభకోణం వెనుక ఉన్న నిజాన్ని వెలికితీసేందుకు స్వతంత్ర న్యాయ విచారణతో పాటు సిట్ విచారణ జరపాలని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు డిమాండ్ చేశారు. తెలంగాణలో అస్పష్టమైన గతం ఉన్న సంస్థకు బోర్డు ఈ కాంట్రాక్టును ఎందుకు ఇచ్చిందని కూడా ఆయన ప్రశ్నించారు.

# డికె కేబినెట్ కూర్పుపై ఏ ప్రతిపాదన రాలేదు



## ప్రమాణ స్వీకారం తర్వాత స్పష్టత: ఖర్గే

**కలబురిగి, మే 31:** కర్ణాటక కాబోయే ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ నేతృత్వంలో ఏర్పడే కొత్త మంత్రివర్గ కూర్పుకు సంబంధించి పార్టీ అధిష్టానానికి ఇంకా ఎటువంటి ప్రతిపాదన అందలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. జూన్ 3న జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమం తర్వాత జరిగే సంప్రదింపుల అనంతరం మాత్రమే మంత్రులు, కీలక నియామకాలపై నిర్ణయాలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కలబురగిలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన చర్చలు కొనసాగుతున్నాయని, అయితే పార్టీ అధిష్టానానికి ఇంకా ఎటువంటి అధికారిక ప్రతిపాదన అందలేదని ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే చెప్పారు. "మనం వేచి చూడాల్సిందే. (మంత్రుల నియామకంపై) మాకు ఇంకా ఎటువంటి ప్రతిపాదన రాలేదు. ఆ ప్రతిపాదన అందిన తర్వాతే, ఎంత మంది మంత్రులను, ఉప ముఖ్యమంత్రులను నియమించాలి? వారితో పాటే కీలకమైన చైర్మన్ పదవులను కూడా భర్తీ చేయాలా? అనే అంశాలపై చర్చలు జరుగుతాయి," అని ఆయన అన్నారు. మంత్రివర్గ కూర్పుపై పూర్తి స్పష్టత ప్రమాణ స్వీకార కార్యక్రమం తర్వాతే వస్తుందని ఖర్గే పేర్కొన్నారు. "ఈ అంశాలన్నీ ప్రస్తుతం చర్చల దశలో ఉన్నాయి. జూన్ 3 తర్వాతే మనకు పూర్తి వివరాలు తెలుస్తాయి. ప్రస్తుతానికి మనం వేచి చూడక తప్పదు," అని ఆయన అన్నారు. దశలవారీగా మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందా అని అడగగా, కాబోయే ముఖ్యమంత్రి నుంచి పార్టీకి ఇంకా ఎటువంటి వివరాలు అందలేదని ఖర్గే తెలిపారు. "ఆయన (కాబోయే సీఎం) ఎనిమిది మందిని నియమిస్తారా లేక పది మందిని నియమిస్తారా అనేదానికి సంబంధించి మాకు ఇంకా ఎటువంటి ప్రతిపాదన రాలేదు. ఆ ప్రతిపాదన అందిన తర్వాత, మొదట ఒక దశ పూర్తి చేసి, ఆపై 15 రోజులు లేదా ఒక నెల గడిచాక మిగిలిన (పదవుల) కోసం రెండో దశను చేపట్టే అవకాశం ఉంది" అని ఆయన చెప్పారు. మంత్రి పదవుల ఆశావహులకు అవకాశం కల్పించే విషయంపై ప్రశ్నించగా, చర్చలు కొనసాగుతున్నాయని, అయితే అధిష్టానానికి ఇంకా ఎటువంటి నిర్దిష్ట ప్రణాళిక అందలేదని ఖర్గే తెలిపారు. "మరో దశలో మిగిలిన సభ్యులకు కూడా అవకాశం కల్పించాలనే ఆలోచన ఉంది. అటువంటి చర్చ జరుగుతోంది కానీ, కాబోయే ముఖ్యమంత్రి కచ్చితంగా ఏమని ఆలోచిస్తున్నారో మాకు ఇంకా తెలియదు. మాకు ఇంకా ఎటువంటి సమాచారం రాలేదు" అని ఆయన అన్నారు.



## సొంతనియోజకవర్గంలోనే ఎంపి కల్యాణ్ బెనర్జీపై దాడి

**కోల్‌కత్తా, మే 31:** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస నేతలపై దాడుల పరంపర కొనసాగుతున్నది. టీఎంసీ నేతలపై వరుస దాడులు జరుగుతుండటం కలకలం రేపుతోంది. పార్టీ అగ్ర నేత, మమతాబెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పై దాడి జరిగిన మరుసటి రోజే ఆదివారం ఉదయం మరో టీఎంసీ ఎంపీపై దాడి జరిగింది. ఆయన సొంత నియోజకవర్గంలోనే కొందరు ఆయనపై దాడికి పాల్పడ్డారు. హుగ్లీ జిల్లాలోని చండీతాలలో ఎంపీ కల్యాణ్ బెనర్జీ పర్యటిస్తుండగా ఈఘటన చోటుచేసుకుంది. భద్రతా సిబ్బంది జనాన్ని అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే కొందరు ఆయన తలపై కొట్టారు. ఈ అనూహ్య పరిణామంతో ఆయన తలపట్టుకుని కిందపడిపోయారు. ఈ ఘటనతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దాడికి ముందు కొందరు వ్యక్తులు కల్యాణ్ బెనర్జీకి నల్ల జెండాలు చూపిస్తూ చోర్ చోర్(దొంగ దొంగ) అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శనివారం దక్షిణ 24 పరగణాల జిల్లా సోనార్‌పూర్‌లో అభిషేక్ బెనర్జీ పర్యటనలోనూ ఇలాంటి దృశ్యాలే కనిపించాయి. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు కీలక టీఎంసీ నేతలపై ఒకే తరహాలో దాడులు, నిరసనలు జరగడం రాష్ట్ర రాజకీయాల్లో ఉద్రిక్తతలకు తావిచ్చినట్లయింది.

# వియత్నాంకు బ్రహ్మోస్ క్షిపణులు

## ఒప్పందంపై భారత్ సంతకాలు

## ఇండోనేసియాకూ విక్రయంపై చర్చలు






**న్యూఢిల్లీ, మే 31:** వియత్నాంకు బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఎగుమతి చేసేందుకు భారత్ ఒక ఒప్పందంపై సంతకం చేసిందని, ఇండోనేషియాతో ఇదే తరహా ఒప్పందం తుది దశలో ఉందని రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు. సింగపూర్‌లో నిర్వహించిన షాంగ్రిలా డైలాగ్‌లో ప్రసంగిస్తూ, వియత్నాం ఒప్పందం ఇప్పటికే ఖరారైందని, అయితే దానిని బహిరంగంగా ప్రకటించలేదని సింగ్ చెప్పారు. 'నాకు తెలిసినంత వరకు, ఇండోనేషియా, వియత్నాం రెండింటితోనూ ఒప్పందం తుది దశలో ఉంది. వాస్తవానికి, వియత్నాంతో ఒప్పందంపై ఇప్పటికే సంతకాలు జరిగాయని భావిస్తున్నాను. బహుశా దీనిని బహిరంగంగా ప్రకటించక పోయినా, సంతకాలు జరిగిపోయాయి' అని ఆయన అన్నారు. రక్షణ సహకారం గురించి ప్రస్తావిస్తూ, విశ్వసనీయ భాగస్వాములతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకుంటున్నామని, ఆసియాన్ దేశాలకు భారతదేశ నిబద్ధతను ఆయన నొక్కి చెప్పారు. 'మీరు విశ్వసించే వారితోనే సాంకేతికతను పంచుకుంటారు కదా' అని ఆయన అన్నారు. ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని విస్తరించడం, స్వదేశీ ఉత్పత్తిని బలోపేతం చేయడం, పటిష్టమైన సరఫరా వ్యవస్థను నిర్మించడం వంటి సంస్కరణల మద్దతుతో భారతదేశం రక్షణ తయారీ, నిర్వహణ కేంద్రంగా నిలుస్తోందని ఆయన తెలిపారు. మరోవైపు ఇండోనేషియాకు బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఎగుమతి చేసే అంశంపై చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలోనే కొలిక్కి వచ్చే అవకాశముందని రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు.

# పెట్రో ఉత్పత్తులపై విండ్‌ఫాల్ ట్యాక్స్ తగ్గింపు



**న్యూఢిల్లీ, మే 31:** ఆయిల్ కంపెనీలకు ఉపశమనం కలిగిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులపై విండ్‌ఫాల్ గైన్స్ పన్నును కేంద్రం తగ్గిస్తూ ఆర్థిక మంత్రిత్వశాఖ ఆదివారం నోటిఫికేషన్ జారీ చేసింది. పెట్రోలియం ఎగుమతులపై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ డ్యూటీని లీటరుకు రూ.1.5 చొప్పున తగ్గించింది. డీజిల్ ఎగుమతులపై లీటరుకు రూ.13.5గా నిర్ణయించారు. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ఎగుమతులపై లీటరుకు రూ.9.50 పన్ను విధించనున్నారు. సవరించిన రేట్లు జూన్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దేశీయ మార్కెట్‌లో విక్రయించే పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీలో మాత్రం ఎలాంటి మార్పు లేదని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులకే ఈ సవరణ వర్తిస్తుందని స్పష్టం చేసింది. మరో కీలక నిర్ణయం కూడా కేంద్రం తీసుకుంది. పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై విధించే రోడ్డు, మౌలిక సదుపాయాల సెస్‌ను పూర్తిగా తగ్గించింది. ఈ చర్య ఎగుమతిదారులపై పన్ను భారం తగ్గించనుంది. విండ్‌ఫాల్ పన్ను అంటే దేశీయ మార్కెట్‌లో ఇంధన లభ్యతను నిర్ధారించడం, అంతర్జాతీయ ధరల వ్యత్యాసం వల్ల ఎగుమతిదారులు అధిక లాభాలు పొందకుండా నియంత్రించడానికి కేంద్రం ఈ విండ్‌ఫాల్ పన్నును ప్రవేశపెట్టింది. అంతర్జాతీయ మార్కెట్లో హెచ్చుతగ్గుల ఆధారంగా ఈ రేట్లను ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమీక్షిస్తుంటుంది. ప్రస్తుతం గ్లోబల్ చమురు మార్కెట్లు కొంత స్థిరత్వం దిశగా పయనిస్తుండటంతో ప్రభుత్వం విండ్‌ఫాల్ పన్నును తగ్గించాలనే నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# అమెరికా డ్రోన్‌ను కూల్చేశాం: ఇరాన్



**టెహ్రాన్, మే 31:** అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. తాజాగా తమ గగనతలంలోకి ప్రవేశించిన అమెరికాకు చెందిన ఎంక్యూ-1 డ్రోన్‌ను కూల్చివేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) ఆదివారం ప్రకటించింది.

శత్రుత్వ కార్యకలాపాలు నిర్వహించే ఉద్దేశంతో తమ జలాల్లోకి ప్రవేశించిన డ్రోన్‌ను వెంటనే గుర్తించి, గగనతల రక్షణ క్షిపణులతో కూల్చివేసినట్లు ఐఆర్‌జిసి తన ప్రకటనలో పేర్కొన్నది. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. ఇటీవలి కాలంలో అమెరికా-ఇరాన్ దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు పెరిగాయి.

గత మంగళ వారం కూడా అమెరికాకు చెందిన ఎంక్యూ-9 డ్రోన్‌ను తమ గగనతల రక్షణ విభాగాలు కూల్చి వేశాయని ఐఆర్‌జిసి తెలిపింది. అమెరికా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ప్రతీకారం తీర్చుకునే హక్కు తమకు ఉందని అప్పుడే ఇరాన్ హెచ్చరించింది. తమ గగనతలంలోకి ప్రవేశించిన ఒక యుద్ధ విమానంపై కూడా కాల్పులు జరి పినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. మరోవైపు, ఇరాన్‌పై తాము 'ఆత్మరక్షణ దాడులు' చేసినట్లు అమెరికా ప్రకటించింది.

సోమవారం దక్షిణ ఇరాన్‌లోని క్షిపణి ప్రయోగ కేంద్రాలు, మైన్‌లను అమర్చేందుకు ప్రయత్నిస్తున్న పడవలపై దాడులు చేసినట్లు యుఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్రకామ్) తెలిపింది. తమ దళాలను ఇరాన్ నుంచి వచ్చే ముప్పుల నుంచి కాపాడుకోవడానికే ఈ దాడులు నిర్వహించామని, కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ తమ దళాల రక్షణకు కట్టుబడి ఉన్నామని సెంట్రకామ్ ప్రతినిధి టిమ్ హాకిన్స్ ఒక ప్రకటనలో తెలిపారు.

అంతేకాకుండా గురువారం రాత్రి కూడా ఇరాన్‌లోని ఒక సైనిక స్థావరంపై అమెరికా దాడులు నిర్వహించింది.

# సంక్షిప్తంగా..

## సిడిఎస్‌గా రాజా సుబ్రమణి బాధ్యతల స్వీకారం



**న్యూఢిల్లీ,మే 31:** భారత నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సిడిఎస్‌గా జనరల్ రాజా సుబ్రమణి బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం భారత మాజీ సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు. దాంతో మిలిటరీ థియేటరైజేషన్ బాధ్యతలను ఇక నుంచి సుబ్రమణి పర్యవేక్షించనున్నారు. వీటి ద్వారానే భారత త్రివిధ దళాల్లో సమన్వయం పెరుగుతుందని అం చనా వేస్తున్నారు. జనరల్ రాజా సుబ్రమణికి చైనా, పాకిస్థాన్ అంశాల్లో నైపుణ్యం కలిగిన అధి కారిగా సైనిక వర్గాల్లో పేరుంది. నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటేరియట్‌కు మిలిటరీ అడ్వైజర్‌గా కూడా పనిచేశారు. వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్‌గానూ బాధ్యతలు నిర్వహించారు. తాజా బాధ్యతల్లో ఆయన ఇంటిగ్రేటెడ్ మిలిటరీ కమాండ్స్ ఏర్పాటుతో థియేటరైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది.

## 30కి.మీ మేర స్తంభించిన చార్‌ధామ్ ట్రాఫిక్



**డెహ్రాడూన్, మే 31:** ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్రకు భక్తులు పోటెత్తడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. చార్‌ధామ్ యాత్రలో భాగంగా బద్రీనాథ్ వెళుతున్న భక్తులు భారీ ట్రాఫిక్‌జామ్ కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారాంతపు సెలవులు, యాత్రి కుల రద్దీ భారీగా పెరగడంతో కేదార్‌నాథ్, జోషి మఠ్, గోవింద్ ఘాట్స్ సమీపంలోని బద్రీనాథ్ మార్గం అలాగే కేదార్‌నాథ్‌కు దారితీసే సోన్ ప్రయాగ్ వంటి కీలక మార్గాల్లో త్రీ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నది. ముఖ్యంగా జోషిమఠ్ నుండి బద్రీనాథ్ వరకు 25 నుండి 30 కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరడంతో యాత్రికులు గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తున్నది.

## కులూ జిల్లాలో తుపాకీ కాల్పుల కలకలం

**సిమ్లా, మే 31:** హిమాచల్ ప్రదేశ్‌లోని కులూ జిల్లాలో తుపాకీ కాల్పులు కలకలం రేపింది. పర్యాటక ప్రాంతమైన కసోల్ పర్యాటకులతో సందడిగా మారింది. శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో ప్రసిద్ధ గ్రీన్ వ్యాలీ హోటల్‌లో ఒక విషయంపై రెండు వర్గాల మధ్య వాగ్వాదం చెలరేగింది. అది ఘర్షణగా మారడంతో పంజాబ్‌కు చెందిన ఒక పర్యాటకుడు పిస్టల్ తీసి కాల్పులు జరిపాడు. అయితే స్థానికుడైన వ్యక్తి కాలికి తగలడంతో గాయమైంది. దీంతో బాధతో అతడు కుప్పకూలిపోయాడు. ఆ తర్వాత హోటల్ పార్కింగ్ ప్రాంతం నుంచి ఆ వ్యక్తి బయటకు వెళ్తుండగా కాల్పులు జరిపిన పర్యాటకుడు చేతిలోని గన్‌తో అనుసరించాడు. అతడు మరోసారి పిస్టల్ గురిపెట్టగా పంజాబ్‌కు చెందిన ఇతర పర్యాటకులు అడ్డుకున్నారు.

## బాబాగా మారాలని జననాంగం కోసుకున్న ప్రబుద్ధుడు..

**ఛతార్‌పూర్, ఎంపి, మే 31:** ప్రాపంచిక సుఖాలను వదిలిపెట్టి భక్తి మార్గంలో వెళ్లాలనుకుని బాబాగా మారాలని భావించిన ఓ వ్యక్తి తన జననాంగాన్ని గొడ్డలితో నరుక్కొని బావిలో పడేశాడు. ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రాం మిలాన్ అనే ఓ రైతు (42) పాప భీతి నుంచి విముక్తి పొంది సన్యాస జీవితాన్ని గడపాలని, అలాగే ప్రాపంచిక కోరికలకు దూరంగా ఉండాలని ఆకాంక్షించి తీవ్రమైన మానసిక వ్యథకు లోనయ్యాడు. తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన సదరు వ్యక్తి గొడ్డలితో తన జననాంగాన్ని కట్ చేసుకోవడంతో తీవ్ర రక్తస్రావం అయింది. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్‌లో తెలిపాడు. వెంటనే బాధితుడిని కుటుంబ సభ్యులు ఛతర్‌పూర్ జిల్లా దవాఖానకు తరలించారు.

# 18 యేళ్లుగా సర్కారు నౌకరీకోసం ఎదురుచూపులు

## రిటైర్‌మెంట్ వయసు దాటాకా చేతికి అందిన అపాయింట్‌మెంట్



**మలప్పురం, మే 31:** ప్రభుత్వ ఉద్యోగం కోసం ఏళ్ల తరబడి ఎదురుచూసిన ఓ వ్యక్తికి, సరిగ్గా ఉద్యోగ విరమణ వయసు దాటాక నియామక పత్రం చేతికి అందిన సంఘటన కేరళలో చోటుచేసుకుంది. 18 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (పీఎస్‌సీ) పంపిన ఈ లేఖ సంతోషానికి బదులు ఆయనకు తీరని వేదనను మిగిల్చింది. మలప్పురం జిల్లా కాళికావుకు చెందిన అబ్దుల్ మజీద్ 2005లో పార్ట్ టైమ్ జూనియర్ అరబిక్ టీచర్ పోస్టు కోసం పీఎస్‌సీ నిర్వహించిన పరీక్ష రాశారు. ఆ తర్వాత విడుదలైన ర్యాంక్ జాబితాలో ఆయన పేరు కూడా ఉంది. ఆ ర్యాంక్ లిస్ట్ గడువు 2008లోనే ముగిసిపోయింది. దీంతో ఉద్యోగంపై ఆశలు వదులుకున్న మజీద్‌కు, గత నెలలో అనూహ్యంగా పీఎస్‌సీనుంచి నియామక ఉత్తర్వు (అడ్వైజ్ మెమో)అందింది. ఇది చూసి ఆయన ఆనందించాలో, బాధపడాలో తెలియని స్థితిలో పడిపోయారు. ఈ పోస్టుకు సంబంధించి పలు మార్లు నోటిఫికేషన్లు ఇచ్చినా అర్హులైన అభ్యర్థులు దొరకలేదని తెలుస్తోంది. దీంతో చాలాకాలంగా ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేసేందుకు అధికారులు పాత ఫైళ్లను పరిశీలించి, మజీద్‌ను ఎంపిక చేశారు. ఈ పరిణామంపై మజీద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగం నా కల. కానీ దానిని నెరవేర్చుకోవడానికి పీఎస్‌సీ 18 ఏళ్లు తీసుకుంది. ఇప్పుడు నేను ఉద్యోగంలో చేరే వయసు కూడా దాటిపోయాను. ఈ లేఖతో నాకేం ప్రయోజనమని ఆయన వాపోయారు. నిబంధనల ప్రకారం, నియామక పత్రం అందిన మూడు నెలల్లోగా ఉద్యోగంలో చేరాలి. మజీద్ ఎస్ఎస్ఎల్‌సీ సర్టిఫికెట్ ప్రకారం ఆయన పుట్టిన తేదీ 1966 మే 27. అంటే, ఈ ఉత్తర్వు అందే సమయానికే ఆయనకు 60 ఏళ్లు సమీపించాయి. ఇప్పటికే ఆయన అధికారికంగా ఉద్యోగ విరమణ వయసును దాటేశారు. దీంతో సాంకేతికంగా ఆయన ఆ ఉద్యోగంలో చేరే అర్హతను కోల్పోయి దశాబ్దాల కల చేతికి అందినట్టే అంది చేజారి ఆయనకు నిరాశనే మిగిల్చింది.

## లోయలో పడిన టూరిస్టు ట్యాక్సీ

## డ్రైవర్,ఇద్దరు చిన్నారులు సహా 8 మంది మృతి

**సిమ్లా, మే 31:** హిమాచల్‌ప్రదేశ్‌లో పర్యాటకులతో వెళ్తున్న ఓటూరిస్టు ట్యాక్సీ అదుపుతప్పి లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో డ్రైవర్, ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఎనిమిది మంది మృతిచెందారు. మృతుల్లో బెంగళూరు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రెండు కుటుంబాల వాళ్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. చంబా జిల్లాలోని బైరాగఢ్‌సచ్ పాస్ మార్గంలో కాలాబన్ సమీపంలో ఈ విషాదం జరిగింది. బెంగళూరుకు చెందిన ఓ కుటుంబం, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మరో కుటుంబం వేసవి సెలవుల కోసం డల్హౌసీ హిల్‌స్టేషన్‌కు వచ్చారు. అక్కడే ఓ ట్యాక్సీని అద్దెకు తీసుకుని, మంచు పర్వతాలను చూసేందుకు సచ్ పాస్ మార్గంలో బయలుదేరారు. అయితే వారు తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన ట్యాక్సీ యజమాని వాహనానికి ఉన్న జీపీఎస్ సిగ్నల్‌ను ట్రాక్ చేశాడు. కాలాబన్ సమీపంలో వాహనం కదలకుండా ఒకే చోట ఉన్నట్లు చూపించడంతో అనుమానంతో పోలీసులకు సమాచారం అందించాడు. పరిశీలనలో వాహనం లోయలో పడిపోయినట్లు తేలింది. ప్రమాదం జరిగిన ప్రాంతం మారుమూల ప్రాంతం కావడం, అక్కడ ఎలాంటి మొబైల్ నెట్‌వర్క్ సిగ్నల్స్ లేకపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ఈ ఘటనపై హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్‌సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎనిమిది మందితో వెళ్తున్న వాహనం లోయలో పడిపోవడం అత్యంత బాధాకరమని, స్థానిక యంత్రాంగం, ప్రజల సహాయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# బ్యూఫోర్ట్ క్యాజిల్‌ను స్వాధీనంచేసుకున్న ఇజ్రాయెల్



**బీరూట్, మే 31:** దక్షిణ లెబనాన్‌లోని బ్యూఫోర్ట్ క్యాజిల్‌ను ఇజ్రాయెల్‌కు చెందిన గోలానీ బ్రిగేడ్ దళాలు స్వాధీనం చేసుకొన్నాయి. అనంతరం బ్యూఫోర్ట్ క్యాజిల్‌పై ఇజ్రాయెల్ పతాకాలను ఎగరవేశాయి. 1982లో లెబనాన్‌తో తొలి యుద్ధంలో ఇజ్రాయెల్ దళాలు ఈ కోటను మొదటిసారి స్వాధీనం చేసుకొన్నాయి. అప్పుడు కూడా గోలానీ బ్రిగేడ్ దళాలే పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్ దళాలతో పోరాడి కోటను ఆక్రమించాయి. నాటి నుంచి 2000 సంవత్సరం వరకు ఈ కోట ఇజ్రాయెల్ ఆధీనంలోనే ఉంది. ఆ తర్వాత లెబనాన్ ఆధీనంలోకి వచ్చింది. తాజాగా ఇజ్రాయెల్‌పై హమాస్ దళాలు భారీగా దాడులు చేసిన మర్నాడే తిరిగి ఈ కోటను ఐడీఎఫ్ స్వాధీనం చేసుకుంది. దక్షిణ లెబనాన్, ఉత్తర ఇజ్రాయెల్‌పై నిఘా పెట్టడానికి ఈ కోట అత్యంత వ్యూహాత్మక ప్రదేశం. ఈ ప్రాంతంలోని రాకెట్ లాంచింగ్ వ్యవస్థలపై తాము దృష్టి పెట్టబోతున్నట్లు ఇజ్రాయెల్ బలగాలు వెల్లడించాయి. బ్యాటిల్ ఆఫ్ బ్యూఫోర్ట్ ముగిసిన 44 ఏళ్ల తర్వాత ఇజ్రాయెలీ దళాలు తిరిగి ఆ కోటపై పతాకాలను ఎగురవేశాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ ప్రకటించారు. ఈ కోటను స్వాధీనం చేసుకోవడానికి యుద్ధ విమానాల సాయంతో ఇజ్రాయెల్ దళాలు భారీ ఎత్తున బాంబింగ్ నిర్వహించాయి. అదేవిధంగా భూతల పోరాటం కూడా చేసి చివరకు కోటను దక్కించుకున్నాయి.

# డబ్బుసంచితో చెట్టుపైకి ఉడాయించిన కోతి

## కరెన్సీనోట్లు కిందికి విసిరేసిన వైనం

**బులంద్‌షహార్, మే 31:** ఉత్తరప్రదేశ్‌లో ఒక ఆసక్తికర సంఘటన జరిగింది. ఒక కోతి చెట్టుపై నుంచి రెండు లక్షల రూపాయల నోట్లు కురిపించిన వైనంసోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఉత్తర్ ప్రదేశ్, బులంద్ షహర్ ప్రాంతానికి చెందిన ఒక లాయర్ కచేరి రోడ్‌లో వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ఆ లాయర్ ఒక ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ కోసం రూ.2లక్షల నగదు ఉన్న బ్యాగును చేతిలో పట్టుకుని నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఉన్నట్లుండి ఒక కోతి వెనుక నుంచి వచ్చి ఆ బ్యాగును ఎత్తుకుని పోయింది. దగ్గర్లో ఉన్న ఒక చెట్టు పైకి ఎక్కింది. ఆ బ్యాగ్ ఓపెన్ చేసి, అందులో ఉన్న కరెన్సీ నోట్లను చెట్టు పైనుంచి కిందికి విసిరేయడం షురూచేసింది. అలా రూ.500 నోట్లను వరుసగా కిందికి విసిరేస్తూనే ఉంది. కిందే ఉన్న లాయర్, అతడి అసిస్టెంట్ ఏమీ చేయలేక చూస్తుండిపోయారు. ఇదే క్రమంలో చెట్టుపైనుంచి రూ.500 కరెన్సీ నోట్లు కింద పడటం చూసిన స్థానికులు కొందరు అక్క డికి వచ్చి ఆ నోట్లను ఏరుకున్నారు. ఇంకొందరు ఆ నోట్లను తీసి, లాయర్‌కు అప్పగించారు. కొం తసేపటి తర్వాత ఒక వ్యక్తి ఆ చెట్టు పైకి ఎక్కి, కోతిని భయపెట్టేందుకు ప్రయత్నించాడు. అలా కొంతసేపు ప్రయత్నించిన తర్వాత ఆ కోతి నోట్లున్న బ్యాగును అక్కడే వదిలేసి వెళ్లిపోయింది. అనంతరం ఆ బ్యాగును ఎలాగోలా లాయర్ తీసుకున్నాడు. కానీ, ఈలోపే ఆ రూ.2 లక్షల నోట్లలో చాలా వరకు కోతి కింద పడేసింది. కొందరు ఆ నోట్లను తీసుకుని వెళ్లిపోయారు. ఇంకొందరు తిరిగిచ్చారు. అందరిదగ్గరి నుంచి నోట్లు కలెక్ట్ చేసి, కింద పడ్డ నోట్లను ఏరిన తర్వాత చూస్తే కొంత నగదు తగ్గింది. ఈ విషయంపై అతడు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశాడు. ఈ తతంగం మొత్తం అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డైంది. మరికొందరు తమ సెల్‌ఫోన్లలో రికార్డ్ చేశారు.

# హత్యకేసు నిందితుడు ఎన్‌కౌంటర్



**ఘజియాబాద్,మే 31:** ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ పట్టణంలో సంచలనం సృష్టించిన 17 ఏళ్ల బాలుడు సూర్యప్రతాప్ చౌహాన్ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అసద్ ఈ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. పోలీసులపై కాల్పులు జరిపి తప్పించుకునేందుకు యత్నించిన అసద్‌ను పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. తీవ్రంగా గాయపడిన అసద్ ఆసుపత్రిలో మంణించాడు. ఈ ఆపరేషన్‌లో ఒక పోలీస్ కానిస్టేబుల్‌కు కూడా గాయాలయ్యాయి. బక్రీద్ పండుగ రోజున ఖోడా పోలీస్ స్టేషన్ పరిధిలో సూర్యప్రతాప్ చౌహాన్‌ను అసద్, అతడి అను చరులు కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

1-6Pg6exHMNWJQE.qxd:1-6Pg6exHMNWJQE.qxd 1/1/02 6:22 AM Page 1



## దక్షిణ కోస్తా రైల్వే సిపిఆర్‌ఒగా బాలాజీ కిరణ్



**తిరుపతి, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ అధికారి వై బాలాజీ కిరణ్ దక్షి ణ కోస్తా రైల్వే ప్రధాన ప్రజా సంబంధాల అధికారి (సిపిఆర్‌ఒ)గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. బాలాజీ కిరణ్ నవంబర్ 2025 నుంచి దక్షి ణ కోస్తా రైల్వేలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌కమ్ సెక్రటరీ టు జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. భారతీయ రైల్వేల్లో ట్రాఫిక్, కమర్షియల్ విభాగాల్లో విశేష అనుభవం కలిగిన ఆయన గుంతకల్ డివిజన్‌లో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్‌గా, సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్లలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తిరుపతి జిల్లా వెంకటగిరికి చెందిన బాలాజీ కిరణ్ శ్రీకాళహస్తీశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (స్కిట్)లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో బిటెక్ పట్టా పొందారు. అనంతరం ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి ఎంబిఎ పూర్తి చేయడంతో పాటు, పొలిటికల్ సైన్స్ ఇండస్ట్రియల్ రిలేషన్స్‌లో మాస్టర్స్ డిగ్రీలను కూడా సాధించారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని నాయుడుపేటకు చెందిన ఆయన సామాజిక సేవా కార్యక్రమాలు, యువత అభివృద్ధి పట్ల ప్రత్యేక ఆసక్తి కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. నాయుడుపేటలో "ఆశయ" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, పలు సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. సివిల్ సర్వీసుల్లో చేరకముందు సింగపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. ఢిల్లీలోని శ్రీ చైతన్య ఐఎఎస్ అకాడమీ డైరెక్టర్‌గా సేవలందిస్తూ, అనేక మంది సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు మార్గదర్శకత్వం వహించారు. తన విస్తృత పరిపాలనా అనుభవం, వృత్తిపరమైన నైపుణ్యం, సమర్థమైన కమ్యూనికేషన్ సామర్థ్యాలతో వై. బాలాజీ కిరణ్ దక్షి ణ కోస్తా రైల్వే ప్రజా సంబంధాలు, మీడియా అనుసంధాన కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తారని రైల్వే వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

## నేడు తిరుపతి- రక్సౌల్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

**తిరుపతి, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** దక్షిణ కోస్తా రైల్వే గుంతకల్ డివిజన్ ఆధ్వర్యంలో తిరుపతి-రక్సౌల్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవం సోమవారం లాంఛనంగా తిరుపతిలో జరగనుంది. ఈ కార్యక్రమం నేటి ఉదయం 8:15 గంటలకు తిరుపతి రైల్వే స్టేషన్‌లో నిర్వహించనున్నారు. తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు ఈ రైలు తొలి ప్రయాణాన్ని జెండా ఊపి ప్రారంభించనున్నారు. గతంలో ప్రత్యేక రైలుగా నడిచిన ఈ సేవకు శాశ్వత రూపం కల్పిస్తూ రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైలుగా ప్రవేశపెడుతున్నారు. ఈ రైలు తిరుపతి నుండి బయలుదేరి రేణిగుంట, కడప, గుంతకల్, రాయచూర్, వికారాబాద్ మార్గాల మీదుగా ప్రయాణించి సాయంత్రానికి సికింద్రాబాద్ చేరుకుంటుంది. అనంతరం చర్లపల్లి, కాజీపేట, మంచిర్యాల, బిలాస్‌పూర్, రాంచీ, చిత్తరంజన్ తదితర ప్రధాన స్టేషన్ల మీదుగా సుమారు 2,795 కిలోమీటర్లు ప్రయాణించి రక్సౌల్ జంక్షన్ చేరుకుంటుంది. ఈ వివరాలను మండల వాణిజ్య అధికారి, గుంతకల్ స్టేషన్ డైరెక్టర్ మోహన కృష్ణ వెల్లడించారు.

## ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, నాదస్వర పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి పలు రెగ్యులర్ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. జూన్ 2వ తేదీ నుండి కళాశాలలో దరఖాస్తులు జారీ చేస్తారు. పూర్తిచేసిన దరఖాస్తులను జూన్ 30వ తేదీ వరకు స్వీకరిస్తారు. కళాశాలలో ఫుల్ టైమ్ / పార్ట్‌టైమ్ వ్యవధి గల కోర్సులలో గాత్రం, వీణ, వేణువు, వయోలిన్, నాదస్వరం, డోలు, భరతనాట్యం, కూచిపూడి నృత్యం, హరికథ, మృదంగం, ఘటం విభాగాలున్నాయి. బి.మ్యూజిక్, బి.డ్యాన్స్, విశారద, ప్రవీణ కోర్సులు న్నాయి. ఎస్వీ నాదస్వర పాఠశాలలో సర్టిఫికేట్, డిప్లొమా రెగ్యులర్ కోర్సుల తోపాటు సాయంత్రం కళాశాల పార్ట్‌టైమ్ కోర్సులున్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల కార్యాలయ పనివేళల్లో 50 రూపాయలు చెల్లించి దరఖాస్తు పొందొచ్చు. రెగ్యులర్ కోర్సులకు 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. సాయంత్రం కళాశాలకు 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. రెగ్యులర్ కోర్సు చదివే విద్యార్థులకు మాత్రమే నిబంధనలకు లోబడి హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుంది. ఇతర వివరాలకు 08772 264597, 98483 74408, 94407 93205, 96427 96991 నంబర్లలో సంప్రదించగలరు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

- 89777 79471కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వండి

**తిరుపతి, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రాధాన్యతనిస్తున్నామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి ఆదివారం పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, వ్యవస్థలో లోటుపాట్లు, ఓల్టేజ్ మార్పులు, బిల్లింగ్, సోలార్ నెట్ మీటరింగ్, ఓపెన్ యాక్సెస్‌తోపాటు భద్రతా అంశాలకు సంబంధించిన సమస్యలను పారిశ్రామిక వినియోగదారులు చర్చించేందుకు వీలుగా ప్రతి సోమవారం డయల్ యువర్ సిఎండి నిర్వహిస్తున్నామని తెలిపారు. వినియోగదారులు 89777 79471 ఫోన్ నంబరుకు కాల్ చేసి విద్యుత్ సమస్యకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకోవాల్సి వుంటుందని తెలియజేశారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 89777 16661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. తిరుపతి: 87126 52679, చిత్తూరు: 79931 47979, నెల్లూరు: 08612 320427, అన్నమయ్య: 94408 17449, కడప: 08562 242457, కర్నూలు: 73826 14308, నంద్యాల: 73826 18976, అనంతపురం: 91547 90350, శ్రీసత్యసాయి: 99637 07847.

## తిరుపతి జిల్లా వ్యాప్తంగా సెక్షన్30 అమలు




**తిరుపతి, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ, అవాంఛనీయ సంఘటనల నివారణ శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ 1861లోని సెక్షన్30 అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా సబ్‌డివిజనల్ పోలీస్ అధికారులు తెలిపారు. ముఖ్యంగా తిరుపతి, తిరుమల ప్రాంతాలకు దేశ విదేశాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వేంకటేశ్వర స్వామి దర్శనార్థం తరలివస్తున్న నేపథ్యంలో, ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు నేటి నుండి నెలరోజుల పాటు అమల్లో ఉంటాయి. ఈ కాలంలో తిరుపతి జిల్లా పరిధిలో ఎటువంటి ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు, సమావేశాలు ఇతర సామూహిక కార్యక్రమాలు నిర్వహించదలచిన వారు సంబంధిత పోలీస్ అధికారుల అనుమతితో పాటు సంబంధిత సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి (ఎస్‌డిపిఒ) కార్యాలయం నుండి ముందస్తు లిఖితపూర్వక అనుమతి పొందడం తప్పనిసరి. ప్రజా రహదారులు, కూడళ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఒకేసారి వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడే అవకాశం ఉన్నందున ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే వివాహాలు, అంత్యక్రియలు, సంప్రదాయ కుటుంబ కార్యక్రమాలకు ఈ ఉత్తర్వులు వర్తించవని స్పష్టం చేశారు.

## 10 నుంచి సిపిఐ రాష్ట్ర రాజకీయ, సైద్ధాంతిక శిక్షణా తరగతులు

### - సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య



**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూన్ 10వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులోని స్నేహ గార్డెన్‌లో పార్టీ శ్రేణులకు రాష్ట్రస్థాయి రాజకీయ, సైద్ధాంతిక శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య వెల్లడించారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా హాజరవుతారన్నారు. మార్క్సిస్టు అధ్యయన కేంద్రాల నుంచి ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలపై బోధించేందుకుగాను అనేక మంది ప్రముఖులు ఉపాధ్యాయులుగాను, ఎపి, తెలంగాణ నుంచి మేధావులు విచ్చేస్తారని తెలిపారు. విజయవాడ దాసరి భవన్‌లో ఆదివారం ఈశ్వరయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్రంలోని 28 జిల్లాల నుంచి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర సమితి సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు ప్రతినిధులుగా హాజరవుతారని తెలిపారు. వర్తమాన రాజకీయ అంశాలపై, ఎప్పటికప్పుడు మారుతున్న రాజకీయ స్థితిగతులపైన అధ్యయనం చేసేందుకుగాను కేంద్రంలోని, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగట్టేందుకుగాను, భవిష్యత్తు పోరాటాలకు మరింత సన్నద్ధమయ్యేందుకు ఈ శిక్షణా తరగతులు దోహదపడతాయని అన్నారు.

**రైతాంగ సమస్యలపై పోరాటానికి సంఘీభావం:** రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యాన జూన్ 1వ తేదీన జరిగే పోరాటానికి సిపిఐ రాష్ట్ర సమితి సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. రైతాంగ సమస్యలపై చంద్రబాబు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేస్తున్నదేగాని, రైతులు పండించిన పంటలకు కల్పించడంలో విఫలమైందన్నారు. మొక్కజొన్న, వర్జీనియా పొగాకులకు గిట్టుబాటు ధరలు లేకపోయా యన్నారు. ఖోఖో నుంచి దానిమ్మ, బత్తాయి రైతుల వరకు ఆందోళనతో ఉన్నారన్నారు. మహానాడు వేదికగా సీఎం చంద్రబాబు ఆర్భాటపు వ్యాఖ్యలేగానీ, రైతాంగ సమస్యల పరిష్కానానికి నిర్దిష్టమైన ప్రకటన ఒక్కటీ చేయకపోవడం దారుణమని అన్నారు. నీటి పారుదల ప్రాజెక్టుల అంశంలోను, అన్నదాత సుఖీభవలోను ఈ ప్రభుత్వం రైతుల పట్ల మోసపూరిత విధానాల్ని అవలంభిస్తోందని ఈశ్వరయ్య మండిపడ్డారు.

**నేటి నుంచి పెట్రోల్ ధరల పెంపుపై నిరసనలు:** జూన్ 1 నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రంలోని పది వామపక్షాల నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను నిరసిస్తూ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పది వామపక్షాల నేతృత్వంలో రాస్తారోకోలకు పిలుపునిచ్చినట్లు వివరించారు.

## మంజీరా నదిలో మునిగి ఇద్దరు గొర్రెల కాపర్లు మృతి

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లా పోతంగల్‌లో విషాదం చోటుచేసుకుంది. స్థానిక గొర్రెల కాపర్లు గొర్రెలను మేపేందుకు మంజీరా నదికి వచ్చి, వాటిని నీటిలో కడుగుతున్న క్రమంలో ఇద్దరు నీటిలో మునిగి మరణిం చారు. ఉదయం పది గంటల సమయంలో జరిగిన ఈ ఘటన పోతంగల్‌లో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాలు ఇలావున్నాయి. పోతంగల్‌కు చెందిన గంగారం(50), గంగొండ(43)తోపాటు మరికొందరు తమ గొర్రెలను తోలుకుకుని సమీపంలోని మంజీరా నది వద్దకు వచ్చారు. ఇక్కడికి వారు నిత్యం వస్తుంటారు. గొర్రెలను మేత కోసం తీసుకురాగా ఇదే సమయంలో నదిలో వాటిని కడుగుతున్న క్రమంలో గంగారం అక్కడే వున్న ఓ గుంతలో మునిగి పోగా అతన్ని కాపాడేందుకు గంగొండ నీటిలో దూకాడు. అయితే ఇద్దరికి ఈత రాకపోవడంతో నీటిలో మునిగి చని పోయారు. దూరంగా వున్న మిగతా వారు దీనిని గమనించి గ్రామస్థులకు సమాచారం అందించగా వారు వెంటనే రంగంలో దిగి పోలీసుల సహా యంతో నీటిలో ముగిగిపోయిన గంగారాం, గంగొండను బయటకు తీసుకువచ్చారు. అయితే అప్పటికే వారు చనిపోయారు. దీనిపై కోటగిరి పోలీసులు కేసు నమోదు చేసి నీటి లో మునిగి చనిపోయిన గొర్రెల కాపర్లు గంగారాం, గంగొండల మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేయించిన తరువాత వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటన పోతంగల్ గ్రామంలో విషాదం నింపింది. దీనిపై కోటగిరి ఎస్ఐ సునిల్ విచారణ చేస్తున్నారు.

## 'దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా లేదు'

**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** హైందవ ధర్మాన్ని విడిచిపెట్టి ఇతర మతాలను స్వీకరించిన వారికి షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) రిజర్వేషన్లు వర్తించవని, దళిత క్రైస్తవులకు ప్రస్తుతం రాజ్యాంగబద్ధంగా ఎస్సీ హోదా లేదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్ పేర్కొన్నారు. ఈ అంశంపై దేశంలోని న్యాయ స్థానాలు పలుమార్లు స్పష్టమైన తీర్పులు ఇచ్చాయని తెలిపారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ కొందరు రాజకీయ పార్టీలు చేస్తున్న ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని ఆయన విమర్శించారు. కోర్టుల తీర్పులు, రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజల్లో ఆశలు కల్పించడం అవివేకమని అన్నారు. ప్రత్యేకించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దళిత క్రైస్తవులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తోందని దేవానంద్ ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం సున్నితమైన సామాజిక అంశాలను ఉపయోగించుకోవడం బాధ్యతా రాహిత్యమని వ్యాఖ్యానించారు. చట్టాలు, న్యాయస్థానాల తీర్పులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

## వైఎస్ విగ్రహం ధ్వంసం నంద్యాలలో ఉద్రిక్తత

**నంద్యాల(సిటీ), మే 31 ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. విగ్రహ ధ్వంసం జరిగినప్పటికీ కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడంపై విమర్శలు వ్యక్తమవు తున్నాయి. ఘటనపై అధికారుల నిర్లక్ష్యం ఉందని, ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి రాకపోవడం పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసిపి) శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఘటన వెనుక ఉన్న నిందితులను గుర్తించడంలో పోలీసులు విఫలమయ్యారని, శాంతిభద్రతల పరిరక్షణలో యంత్రాంగం వైఫల్యం చెందిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శలు వినిపిస్తున్నాయి. విగ్రహ ధ్వంసం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నా ప్రభుత్వం స్పందించకపోవడం, చర్యలు తీసుకోకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. నిందితులతో పాటు వారి వెనుక ఉన్న సూత్రధారులను కూడా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి నిందితులను అరెస్ట్ చేయకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని వైసిపి శ్రేణులు హెచ్చరించాయి.

## వైఎస్ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయకపోతే ఆమరణ దీక్షకు దిగుతా: షర్మిల




**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లాలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయకపోతే ఆమరణ దీక్షకు దిగుతానని కూటమి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబును ఆమె హెచ్చరించారు. ఈ ఘటనను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నంద్యాలలోని శ్రీనివాస సెంటర్‌లో వైఎస్‌ఆర్ విగ్రహంపై ఓ వ్యక్తి దాడి చేసి ధ్వంసం చేశాడని షర్మిల తెలిపారు. పట్టపగలు ఈ ఘటన జరుగుతుంటే, అక్కడే ఉన్న పోలీసులు నిలువరించకపోవడం హేయమైన చర్య అని ఆమె విమర్శించారు. దాడి చేసిన వ్యక్తికి మానసిక స్థితి బాగోలేదని చెప్పి పోలీసులు చేతులు దులుపుకోవడం సరికాదని అన్నారు. ఇది చంద్రబాబు రాజకీయ కక్ష సాధింపు ఉందని షర్మిల ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి ఘటనలను చూస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైఎస్‌ఆర్ విగ్రహాలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితుడితో పాటు, అతని వెనుక ఉన్న శక్తులెవరో తేల్చి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. పాత విగ్రహం స్థానంలో వెంటనే కొత్తది ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో నంద్యాలలో అదే సెంటర్‌లో తాను ఆమరణ దీక్షకు దిగుతానని స్పష్టం చేసారు.

## రోడ్డు ప్రమాదంలో సిమ్స్ హాస్పిటల్ రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



**తడ, మే 31 ప్రభాతవార్త:** సిమ్స్ హాస్పిటల్ రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కారణ మునుస్వామి యాదవ్ ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. తిరుపతి నుండి స్వగ్రామం మాంబట్టు గ్రామంలో దేవాలయంలో జరుగుతున్న పూజలో పాల్గొనేందుకు వెళుతున్న సమయంలో మాంబట్టు అపాచీ రోడ్డు వద్ద ప్రయాణిస్తున్న కారు వెనుక టైరు పగలడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న వేప చెట్టును కారు ఢీకొంది. కారులో ప్రయాణిస్తున్న డాక్టర్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సిమ్స్ హాస్పిటల్ నందు ఎందరికో వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడిన మునస్వామి డాక్టర్ మరణం స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సూళ్లూరుపేట పరిసర ప్రాంతాల్లోనే కాక తిరుపతి జిల్లాలో నిరుపేదలకు అనారోగ్య సమస్య తలెత్తితే మొదటగా గుర్తొచ్చే పేరు మునుస్వామి డాక్టర్ తిరుపతికి వెళితే మునుస్వామి డాక్టర్ అన్ని చూసుకుంటారనే భావన ప్రజల్లో ఉంది వైద్యం అందించడమే కాకుండా వారికి కావలసిన సదుపాయాలు సమకూర్చి ఆర్థిక సహాయం అందించేవారు. సోమవారం ఉదయం 9 గంటలకు వారి స్వగ్రామం తడ మండలం మాంబట్టు నందు అంత్య క్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

**నివాళులర్పించిన ఎమ్మెల్యే విజయశ్రీ:** డాక్టర్ మునుస్వామి మృతదేహా నికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాళులర్పించారు. డాక్టర్ కుటుంబ సభ్యు లను ఓదార్చారు. ప్రమాదా నికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు వైద్యరంగంలో డాక్టర్ మునస్వామి ఎనలేని సేవలు అందించారని ఎందరో ప్రాణాలను నిలబెట్టారని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే గొప్ప మనసున్న వ్యక్తిని కోల్పోవడం వైద్య రంగానికి తీరని లోటని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు.



## బస్సు ప్రమాదంలో గాయపడిన వారి ఆరోగ్యంపై మంత్రి సత్యకుమార్ ఆరా

**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** గాజువాక ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడిన వారికి అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.

క్షతగాత్రులకు అండగా ఉండాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. ఈ క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షిస్తుండాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్‌ను మంత్రి సత్యకుమార్ ఆదేశించారు.

ఆదివారం విశాఖపట్నంలో కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ బాధితుల తాజా ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యంపై వైద్యులు, జిల్లా అధికారులతో మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. ఈ ప్రమాదంలో గాయపడిన 9 మందిలో 8 మందికి కేజీహెచ్‌లో వైద్యం అందిస్తున్నామని మంత్రికి వైద్యులు తెలిపారు.

మరొకరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వివరించారు. వీరందరికీ వైద్య చికిత్స కొనసాగుతుందన్నారు. వారిలో ఒకరికి శస్త్ర చికిత్స చేసే అవకాశం ఉందని తెలిపారు. అయితే వీరిందరి ఆరోగ్యం నిలకడగా ఉందని ఈ సందర్భంగా వైద్యులు స్పష్టం చేశారు. ఈ ప్రమాదంలో మరణించిన మూడు మృతదేహాలకు పోస్ట్‌మార్టం పూర్తయిందని.. వాటిని వారి వారి కుటుంబ సభ్యులకు అందజేశామని మంత్రికి వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు మంత్రి సత్య కుమార్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గాజువాక రోడ్డు ప్రమాదం బాధాకరం

- మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్

**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్నం నగరంలోని గాజువాక శ్రీనగర్ ప్రాంతంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందడం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం నుంచి రామభద్రాపురం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో జరిగిన ఈ ప్రమాదం లో ఇద్దరు మహిళలు, ఒక డ్రైవర్ ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు వైయస్ జగన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఏడుగురు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఆయన, బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని వైయస్ జగన్ ప్రార్థించారు.

## ఘట్టమనేని కృష్ణకు సిఎం చంద్రబాబు నివాళి



**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** సూపర్ స్టార్, మాజీ ఎంపి ఘట్టమనేని కృష్ణ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమకు కృష్ణ చేసిన సేవలను ఆయన కొనియాడారు. నటుడిగా, దర్శకుడిగా, సాహసోపేత నిర్మాతగా కళామతల్లికి విశిష్ట సేవలందించారని సిఎం ప్రశంసించారు. నూతన సాంకేతికతలను తెలుగు సినిమా పరిశ్రమకు పరిచయం చేసి కొత్త పుంతలు తొక్కించారని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు పోస్టు చేశారు. "తెలుగు సినీ పరిశ్రమకు నటుడిగా, దర్శకుడిగా, సాహసోపేత నిర్మాతగా విశిష్ట సేవలందించిన పద్మభూషణ్ కృష్ణ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటున్నాం. నూతన సాంకేతికతలను తెలుగు సినిమాకు పరిచయం చేస్తూ సినీ రంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయం. అభిమానుల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించిన ఆ మహానటుడికి నివాళి" అంటూ పోస్టు చేశారు.

## టిడ్కో ఇళ్ల నిర్మాణానికి రూ.273.79 కోట్లు

**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టిడ్కో గృహాల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో హౌసింగ్ సముదాయాల్లో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల కల్పనకు రూ.273.79 కోట్ల విడుదలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.

## శరవేగంగా తుడా టవర్స్ నిర్మాణం



**తిరుపతి, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి నగరానికే తలమానికంగా, అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న తుడా టవర్స్ నిర్మాణ పనులను తుడా చైర్మన్ సి. దివాకర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణంలో కలియతిరుగుతూ ప్రతి దశను నిశితంగా గమనించారు. ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులకు పలు కీలక సూచనలు, సలహాలు జారీ చేశారు. భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని తుడా చైర్మన్ తేల్చి చెప్పారు. నగర ప్రజలకు, వ్యాపార వర్గాలకు వీలైనంత త్వరగా ఈ టవర్స్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని, అందుకోసం పనుల వేగాన్ని రెట్టింపు చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టును నూటికి నూరు శాతం పూర్తి చేయాలని, పనుల్లో ఎలాంటి జాప్యాన్ని లేకుండ త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. భవిష్యత్ రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన, పకడ్బందీ పార్కింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. భవనం నలుమూలలా గాలి, వెలుతురు పుష్కలంగా వచ్చేలా నిర్మాణ ప్రణాళికను తూచా తప్పకుండా పాటించాలన్నారు. అత్యాధునిక అగ్నిమాపక భద్రతా వ్యవస్థను అత్యవసర మార్గాలను ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్మించాలన్నారు. నిర్మాణంలో పాలుపంచుకుంటున్న ప్రతి కార్మికుడి ప్రాణరక్షణ ముఖ్యమని, నిర్మాణ ప్రదేశంలో విధిగా రక్షణ చర్యలు, పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, ఎస్ఇ రవీంద్రయ్య, భూసేకరణ అధికారి సుజన, తుడా ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లిలో ప్లాట్ల సమస్య పరిష్కరించాలి

- సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

**తిరుపతి, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లా శెట్టిపల్లి లేఅవుట్‌లో పెండింగ్‌లో ఉన్న ప్లాట్ల సమస్యను తక్షణం పరిష్కరించాలని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో శెట్టిపల్లి బాధితుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వందవాసి నాగరాజు మాట్లాడుతూ 2019లో ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం అధికారులు ఇచ్చిన హామీల మేరకు రిజిస్ట్రేషన్ చేసుకుని, పత్రికల్లో ప్రకటనల ఆధారంగా అర్హత పొందిన ప్రతి ప్లాటుదారునికి ప్లాట్లు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. అప్పట్లో జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులు అన్ని అర్హులైన ప్లాటుదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం శెట్టిపల్లి సమస్యను పూర్తిగా పరిష్కరించామని ప్రకటిస్తున్నప్పటికీ, ఇంకా అనేక మంది తమకు ప్లాట్లు కేటాయించలేదని వినతులు అందజేస్తుండటం సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని స్పష్టం చేస్తోందన్నారు. ప్రతి అర్హత కుటుంబానికి కనీసం 2 సెంట్ల స్థలం కేటాయించాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో పలువురు ప్లాటుదారులు మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ల కోసం ప్రభుత్వానికి కోట్ల రూపాయలు చెల్లించినప్పటికీ, ఇప్పటికీ తమకు ప్లాట్లు కేటాయించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. శెట్టిపల్లి ప్లాట్ల సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం తప్ప తమకు మరో మార్గం లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ నాయక్, బాబు, సుజాత, చంద్రకళ, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు పేరిట ప్రభుత్వ వైఫల్యాలపై నిరసనలు

- వైసిపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని వైసిపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి వెన్నుపోటుకు రెండేళ్లు నిరసనలను విజయవంతం చేయాలని అన్నారు. ప్రజాసంఘాలు, కలిసివచ్చే రాజకీయ పార్టీలను కూడా ఈ ఉద్యమంలో భాగ స్వాములను చేయాలి" అని ఆదేశించారు. డిఎస్సీ అంశంపై పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్యులు పడు తున్న ఇబ్బందులను కూడా ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వ రెండేళ్ల పాలనా వైఫల్యాలపై పార్టీ కమిటీలు ప్రత్యేకంగా సమావేశమై తీర్మానాలు చేయాలని, వాటిని డిజిటల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్), ఇంటింటి సర్వే సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సజ్జల హెచ్చరించారు. అలాగే, జూన్ 1న డీఎస్సీ అంశంపై పార్టీ యువజన విభాగం చేపట్టనున్న నిరసనలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఎపిలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ఈ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి నిరసన కార్యక్రమాలను ఉధృతం చేయాలని వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. 'వెన్నుపోటుకు రెండేళ్లు' నిరసన కార్యక్రమంపై ఆయన పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో జూమ్ సమావేశం నిర్వహించారు.



# విశాఖ ఐటీఐ క్లస్టర్‌కు రూ.200.21 కోట్ల మంజూరు : ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

ప్రధానమంత్రి నైపుణ్య విద్య, శిక్షణ అభివృద్ధి పథకం (పీఎం-సేతు) కింద విశాఖపట్నం ఐటీఐ క్లస్టర్‌కు రూ.200.21 కోట్ల పెట్టుబడి మంజూరైనట్లు విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పరిశ్రమల భాగస్వామ్యంతో అమలవుతున్న ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఐటీఐలను ఆధునీకరించి, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా సంస్థ రూపొందించిన వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళిక ద్వారా హబ్ అండ్ స్పోక్ విధానంలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా రానున్న ఐదేళ్లలో 25 వేల మందికి పైగా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఐటీఐలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆధునిక పరికరాల ఏర్పాటు, పరిశ్రమలతో ప్రత్యక్ష అనుసంధానం, ఉపాధి అవకాశాల 8వ పేజీలో

# సెర్ప్‌తో మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం

**అర్హులైన ప్రతి స్వయం సహాయక సంఘ మహిళకు జీవనోపాధి -జూలై నెలాఖరుకు ప్రతి జిల్లాలో 200 మంది మహిళా పారిశ్రామికవేత్తలుండాలి -ఉత్తరాంధ్ర జిల్లాల జీవనోపాధి కార్యక్రమ సమీక్షలో మంత్రి కొండపల్లి**



విశాఖపట్నం, మే 31 ప్రభాతవార్త

ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త అన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి విజన్‌కు అనుగుణంగా ప్రతి స్వయం సహాయక సంఘాన్ని ఒక పారిశ్రామిక వేత్త కుటుంబంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధి కారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మంత్రి పెందుర్తిలోని టిటిడిసి ప్రాంగణంలో ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్లు, డీపీఎంలు, జిల్లా సమాఖ్య సభ్యులతో నిర్వహించిన జీవనోపాధి కార్యక్రమాల సమీక్షలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెర్ప్ తో స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళల ఆర్థిక సాధికారతే తమ లక్ష్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 లక్షల మంది సంఘం మహిళలు, 4584 మంది నిపుణులు, 27 వేల మంది వీఓఏలు, 1.5 లక్షల మంది ఈనారీలతో సెర్ఫ్ చాలా బలంగా ఉందని దీని ద్వారా ఉపాధి కల్పన మరింత విస్తృతం చేస్తామని మంత్రి తెలిపారు. మోడ్రన్ లాండ్రీ యూనిట్లు, హెయిర్ సెలూన్లు, కార్పెంట్రీ, బొటిక్ మేనేజ్‌మెంట్ రంగాల్లో శిక్షణ కోసం పైలెట్ ప్రాజెక్టులు చేపడతామని వెల్లడించారు. సంఘం మహిళలకు సాంకేతిక సాయం, మార్కెట్ సౌకర్యాలు కల్పించడంతో పాటు పీఎం సూర్య ఘర్ యోజన ద్వారా సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి కల్పనలో బ్యాంకుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్న మంత్రి, అర్హులైన మహిళలకు రుణ సదుపాయాలు కల్పించి, 2026 జూన్ నెలాఖరు నాటికి ఒక్కొక్క జిల్లాలో కనీసం 200 మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు సమగ్ర బిజినెస్ ప్లాన్ రూపొందించుకోవాలని, కస్టమ్ హైరింగ్ సెంటర్ల ద్వారా రైతులకు యంత్ర పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పాడి రైతుల 9వ పేజీలో



# నేటి నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు

**విశాఖలో కొత్త అధ్యాయానికి శ్రీకారం -డెక్ భవనం నుంచి పరిపాలన ప్రారంభం**

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

ఉత్తరాంధ్ర ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ కల సోమవారం నుంచి వాస్తవరూపం దాల్చుతోంది. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దేశ 18వ రైల్వే జోన్ అయిన దక్షిణ కోస్తా రైల్వే (ఎస్‌సీఓఆర్) కార్యకలాపాలు సోమవారం నుంచి అధికారికంగా ప్రారంభం కానున్నాయి. ముడసర్లోవలో శాశ్వత ప్రధాన కార్యాలయ నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో తాత్కాలికంగా నగరంలోని డెక్ భవనం నుంచి జోన్ పరిపాలన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విశాఖలో కీలక సమీక్ష సమావేశం జరిగినట్లు సమాచారం. వాల్తేరు, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్ల డీఆర్ఎంలు సమావేశానికి హాజరుకాగా, ఈస్ట్ కోస్ట్ రైల్వే, దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్లు వర్చువల్‌గా పాల్గొన్నట్టు సమాచారం. జోన్ ఏర్పాటు నేపథ్యంలో ఆస్తుల పంపకం, సిబ్బంది సర్దుబాటు, పరిపాలనా వ్యవహారాలపై విస్తృతంగా చర్చించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలో విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు ఉండనున్నాయి. వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా విశాఖ డివిజన్ ఏర్పడగా, మరో భాగాన్ని రాయగడ డివిజన్‌గా ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో కొనసాగిస్తున్నారు. జోన్‌కు సంబంధించిన సిబ్బంది కేటాయింపు ప్రక్రియ దాదాపు పూర్తయింది. నాన్-గెజిటెడ్, అకౌంట్స్, ఇతర విభాగాలకు చెందిన వేలాది మంది ఉద్యోగులు కొత్త జోన్ పరిధిలో విధులు నిర్వహించనున్నారు. అయితే ఖుర్దా డివిజన్‌కు చెందిన ఉద్యోగుల బదిలీలు, ఎన్వోసీల అంశం ఇంకా పూర్తిస్థాయిలో 9వ పేజీలో

# నేడు డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ



విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. ఈ కార్యక్రమం విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు నిర్వహించబడుతుంది. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు, తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు 8688400499 ఫోన్ నంబర్ ద్వారా తమ సమస్యలను తెలియజేయవచ్చు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సరఫరా అంతరాయాలు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, కొత్త కనెక్షన్ల జారీలో జాప్యం, సరఫరా పునరుద్ధరణలో ఆలస్యం, ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి, రూఫ్‌టాప్ సోలార్ వంటి వివిధ సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకురావచ్చు. ఈ అవకాశాన్ని సంస్థ పరిధిలోని 11 జిల్లాల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఈపీడీసీఎల్ ఆదివారం తెలిపింది.

# గాజువాకలో ఘోర రోడ్డు ప్రమాదం

**ముగ్గురు దుర్మరణం -ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు -మృతుల్లో ఇద్దరు మహిళలు, డ్రైవర్.. ఏడుగురికి తీవ్ర గాయాలు**




9లో

**ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చిట్టచివరి వ్యక్తికి కూడా చేరాలి -జిల్లా ప్రశిక్షణ అభియాన్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్**

# వికసిత్ భారత్ లక్ష్యమే బీజేపీ ధ్యేయం..



విశాఖపట్నం, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో నిర్వహించిన "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్" కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీయన్ మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు ఆడిటోరియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బీజేపీ ఫోటో గ్యాలరీని సందర్శించి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో "సైద్ధాంతిక భూమిక" అంశంపై కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీ దేశభక్తి, జాతీయవాదం, సాంస్కృతిక విలువలు, ప్రజాసేవలను ప్రాతిపదికగా చేసుకుని పనిచేస్తున్న సిద్ధాంతబద్ధ రాజకీయ పార్టీ అని పేర్కొన్నారు. బీజేపీ నినాదం "భారత్ మాతాకీ జై" కాగా, పార్టీ సిద్ధాంతం "ఏకాత్మ మానవతావాదం" అని వివరించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఈ సిద్ధాంతం సమాజంలోని ప్రతి వ్యక్తి సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని రూపొందించబడిందని తెలిపారు. అలాగే బీజేపీ భావజాలం "సాంస్కృతిక జాతీయవాదం"పై ఆధారపడి ఉందని పేర్కొంటూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వ పరిరక్షణతో పాటు జాతీయ ఐక్యతను బలోపేతం చేయడమే పార్టీ ప్రధాన ధ్యేయమని అన్నారు. పార్టీ రాజకీయ ప్రాతిపదిక "పంచ నిష్ఠలు" అని పేర్కొన్న ఆయన, జాతీయత, ప్రజాస్వామ్యం, సానుకూల లౌకికవాదం, విలువల ఆధారిత రాజకీయాలు, సమగ్ర అభివృద్ధి వంటి అంశాలు బీజేపీ కార్యాచరణకు మార్గదర్శకాలని తెలిపారు. సమాజంలోని చిట్టచివరి వ్యక్తి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా 9వ పేజీలో

# బాలల కోసం భవిత పేరిట ప్రత్యేక కార్యక్రమాలు

**వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్**



విశాఖపట్నం-ప్రభాతవార్త

వీఎంఆర్డీఏ స్వచ్ఛంద సంస్థల సహకారంతో బాలలను వారికి నచ్చిన అంశాల్లో రాణించేలా తీర్చిదిద్దటానికి బాల వికాస తరంగిణి పేరిట ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించామని వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ అన్నారు. ఎవీ=ణూ అధ్వర్యంలో 8వ పేజీలో

## సామాన్య కార్యకర్త వాహనంలో ప్రయాణించిన

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



విశాఖపట్నం, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ పీవీఎన్ మాధవ్ సాధారణ కార్యకర్త వాహనంలోనే సమావేశ ప్రాంగణానికి చేరుకోవడం విశేషంగా నిలిచింది. పార్టీ కార్యకర్తలతో మమేకమవుతూ, వారికి సమాన ప్రాధాన్యత ఇస్తూ మాధవ్ వ్యవహరించిన తీరు కార్యకర్తలను ఆకట్టుకుంది. రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ ఎలాంటి ఆడంబరాలకు తావివ్వకుండా సామాన్య కార్యకర్త వాహనంలో ప్రయాణించడం బీజేపీ నాయకత్వం కార్యకర్తల పట్ల కలిగి ఉన్న విశ్వాసం, గౌరవానికి నిదర్శనమని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు మాధవ్ సరళతను, నాయకత్వ లక్షణాలను అభినందించారు.

# సమాధి తవ్వి మృతదేహం వెలికితీత..

**యువకుడి మృతిపై కొత్త అనుమానాలు -తల్లి ఫిర్యాదుతో మూడు నెలల తర్వాత చర్యలు.. ఫోరెన్సిక్ నివేదికపై ఉత్కంఠ**



8లో

# జూన్ 1 నుంచి విశాఖ రైల్వే జోన్

**ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల సాకారం -అభివృద్ధికి కొత్త ఇంజిన్‌గా దక్షిణ కోస్తా రైల్వే జోన్ -విశాఖ రైల్వే జోన్ కేవలం పరిపాలనా విభాగం కాదు.. ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే అభివృద్ధి వేదిక -రైల్వే ఉద్యోగులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్**

విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో రాష్ట్రానికి ఇచ్చిన అత్యంత కీలక హామీలలో ఒకటైన విశాఖ రైల్వే జోన్ జూన్ 1వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో కార్యాచరణ ప్రారంభించనున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రజలకు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్న రైల్వే జోన్ కల సాకారం కావడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ప్రస్తుతానికి విశాఖపట్నం సిరిపురం డెక్‌లో తాత్కాలిక భవనం నందు కార్యాచరణ మొదలుకాబోతుందని జోన్ కొరకు 9వ పేజీలో




# కోలాహలంగా మరిడమ్మ పండుగ



**మొక్కులు చెల్లించుకున్న భక్తులు -కర్రి అప్పలస్వామి చార్టిబుల్ ట్రస్ట్ ద్వారా చల్లని పానీయాలు పంపిణి**

సింహాచలం, మే 31, ప్రభాతవార్త

అడివివరం గ్రామ పొలిమేర దేవత శ్రీ మరిడమ్మ (సత్తెమ్మ) వారి పండుగ ఆదివారం కోలాహలంగా జరిగింది. దుష్టశక్తుల నుండి గ్రామాన్ని కాపాడే శక్తి స్వరూపిణిగా పూజలందుకుంటున్న అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి పసుపు, కుంకుమ, చీర, రవిక వస్త్రం, ఫలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి మొక్కుబడులుగా వచ్చిన చీరలను దాతలకు ఉచితంగా పంపిణీ చేసి ఆలయ కమిటీ ప్రత్యేకతను చాటుకుంది. ఉత్సవంలో భాగంగా మిట్టమధ్యాహ్నం మండు టెండలో అమ్మవారి ఊరేగింపు సంప్రదాయంగా ప్రారంభమైంది. ఆచారాన్ని అనుసరించి 9వ పేజీలో

# జిబి వాకప్తుఉచీ స్థలాబ్బ్చి గ్రిండు,ఎమ్మెల్యే




**సబ్బవరం - షీలానగర్ ప్రత్యేక హైవేతోనే భారీ వాహనాలకు చెక్: పల్లా శ్రీనివాసరావు -మృతుల కుటుంబాలకు ఆర్టీసీ ఇన్సూరెన్స్ ద్వారా అదనపు సాయం: మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

గాజువాక,మే 31,ప్రభాతవార్త

గాజువాక శ్రీనగర్ వద్ద ఆదివారం తెల్లవారుజామున ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన స్థలాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం మధ్యాహ్నం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రమాద తీవ్రతకు ధ్వంసమైన బస్సును, లారీ ఆగిన తీరును వారు నిశితంగా చూశారు. ఈ సందర్భంగా ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై అక్కడి రవాణా, పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు, ఆర్టీసీ ఇన్సూరెన్స్ (భీమా) ద్వారా కూడా బాధిత కుటుంబాలకు అదనంగా ఆర్థిక సహాయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్షతగాత్రులకు 9వ పేజీలో




## విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా



**ఎలమంచిలి, మే 31, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని గుంటూరు వారి వీధి సెయింట్ జ్యూడ్స్ ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలు గత నెల రోజుల నుండి విద్యుత్ సరఫరా లో తరచూ అంతరాయం ఏర్పడుతుందంటూ ఆదివారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి విద్యుత్ సరఫరా లోని తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన పట్టించుకోవడం లేదంటూ తమ గోడును వినిపించారు. ఈ ప్రాంతానికి ప్రధాన సమస్యగా ట్రాన్స్ఫారం చిన్నదిగా ఉండటం వల్ల తరచూ ట్రిప్ అయ్యి విద్యుత్తు సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని, అధికారులకు తెలియజేసిన అధికారులు మాత్రం కరెంటు పోయినప్పుడు మాత్రం వచ్చి ఫీజు వేసి వెళ్ళిపోతున్నారు తప్ప ఆ ట్రాన్స్ఫార్మర్ మార్చి పెద్ద ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలంటూ నిరసన తెలియజేశారు. శనివారం రాత్రి ట్రాన్స్ఫారం పేలి మంటలు కూడా వచ్చాయని అప్పటినుండి విద్యుత్ సరఫరా ఆగిపోయిందని , ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలంటూ సబ్ స్టేషన్ వద్ద తమ నిరసన తెలియజేశారు.దీనిపై విద్యుత్ శాఖ అధికారులు స్పందిస్తూ శనివారం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేసామని కానీ వినియోగదారులు వాడకం అధికంగా ఉండడంతో ట్రాన్స్ఫారం లోడ్ ఎక్కువై మంటలు వచ్చాయని తక్షణం స్పందించి ట్రాన్స్ఫార్మర్ మార్చుతామని తెలియజేశారు. పాత ట్రాన్స్ఫార్మర్ ప్రదేశంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసిన విద్యుత్ శాఖ సిబ్బంది.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**అనకాపల్లి, మే 31చ (ప్రభాతవార్త):**

అనకాపల్లి మండలం సంపత్ పురం పంచాయతీ అమృతపురం కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సత్య దైవం ప్రేయర్ హాల్లో పాస్టర్ జాన్ నాక్స్, సువర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు గొంప రాంబాబు, సుబ్బలక్ష్మి లు విచ్చేసి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు వైద్య శిబిరాన్ని నిర్వహించి వైద్యం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి పరీక్షలు జరిపి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు, కళ్ళజోళ్ళు అందజేయనున్నట్లు వైద్యులు తెలియజేశారు. ఈ శిబిరంలో సుమారుగా 50 మంది పాల్గొని వైద్య సేవలు పొందారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

## కొత్తూరులో లోకకల్యాణార్థం ఘనంగా జ్యేష్ట పౌర్ణమి యజ్ఞం

**పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్**



**ఎలమంచిలి, మే 31, ప్రభాతవార్త:**

లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో జ్యేష్ట పౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలో వెలసియు న్న శ్రీ గుమ్మడి అమ్మలు అమ్మవారి ఆలయంలో దేశ, రాష్ట్ర , నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక యజ్ఞ క్రతువును అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ విశేష హోమ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తో పాటు సుందరపు సతీష్ కుమార్ , సుందరపు రవి కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు మూడు గంటల పాటు శాస్త్రోక్తంగా సాగిన ఈ యజ్ఞంలో ఆలయ పీఠం వద్ద కూర్చుని విశేష ఆహుతులను సమర్పించారు.ఈ పవిత్ర క్రతువు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య దిగ్విజయంగా సాగింది. స్థానిక వేద పాఠశాల కార్యదర్శి పెద్దింటి సూర్యనారాయణ మూర్తి పర్యవేక్షణలో, పాఠశాల అధ్యాపకులు కులకర్ణి, ఆకొండి సాయి, రాచకొండ శ్రీనివాస శర్మ, భాగవతుల సాయి , వేద పాఠశాల విద్యార్థులు ఈ యజ్ఞంలో పాల్గొని మంత్రపాఠాలను పఠించారు. జ్యేష్ట పౌర్ణమి వంటి విశిష్ట దినాన ప్రజల క్షేమాన్ని కోరుతూ ప్రజాప్రతినిధులు, వేద పండితులు కలిసి ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడంపై స్థానిక భక్తులు ,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు.

## గోదావరి కాలుష్య నిర్మూలనకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్




**అనకాపల్లి మే 31 (ప్రభాత వార్త):**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రధాన నదుల కాలుష్య నివారణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జనసేన పార్టీ నాయకులు తెలియజేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో గోదావరి సహా రాష్ట్రంలోని ప్రధాన నదులను కాలుష్య రహితంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాజమహేంద్రవరంలో పవన్ కళ్యాణ్ స్వయంగా గోదావరి పరివాహక ప్రాంతాలను పరిశీలించి, పరిశ్రమలు , మురుగు నీటి వల్ల ఏర్పడుతున్న కాలుష్యంపై ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులు స్వచ్ఛమైన, పవిత్రమైన గోదావరి జలాల్లో స్నానం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు స్వచ్ఛమైన నదీ జలాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. సమావేశంలో దూలం గోపి, విల్లూరి హరికృష్ణ, అప్పికొండ గణేష్, బర్నికాన రాము, బుద్ధ రాందాస్, కసిరెడ్డి వాసు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి ఇంగ్లీష్ గ్రామర్ శిక్షణ తరగతులు



**అనకాపల్లి మే 31 (ప్రభాత వార్త) :**

అనకాపల్లి లక్ష్మీనారాయణ నగర్ లో కీ:శే: కోట్ని కన్నయ్య దొర, కీ:శే:తలారి భాస్కర్ రావు జ్ఞాపకార్థం 84 వార్డు టిడిపి పార్టీ ప్రెసిడెంట్ తలారి లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో నెలరోజులపాటు ఉచిత ఇంగ్లీష్ గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్, కాలిగ్రఫీ (హ్యాండ్ రైటింగ్) వేసవి శిక్షణ తరగతులు ఆదివారం తో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా కోట్నివీధి కల్యాణ మండపంలో నెలరోజుల పాటు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు పెంటకోట మహేష్, కోట్ని సూర్యప్రకాష్ కె ఎస్ వి ఎస్ పార్థసారథి, వైఎస్ఎస్ జీఎస్ చక్రవర్తి కు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి నాయకులు మాధవ్ శెట్టి నీలబాబు పాల్గొని ఉపాధ్యాయులను విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. కోట్ని అయ్యన్న దొర,కోరుకొండ రాఘవ, కోట్ని రామకృష్ణ, మజ్జి శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, నందన శర్మ, కోట్ని రాంబాబు, కొణతాల కృష్ణ, తలారి లక్ష్మి ప్రసాద్ మిత్రమండలి సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ కోసం..ఎండను సైతం లెక్క చేయకుండా

**నక్కపల్లి, మే 31, ప్రభాతవార్త :**



రేబాక గూడుపమ్మతల్లి ఆలయాన్ని దర్శించుకోవడానికి భక్తులు ఎండను సైతం లెక్క చేయకుండా తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఆదివారం అధిక జ్యేష్టమాసం పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా భక్తులు అమ్మవారికి పసుపు,కుంకుమలు, చీర, రవికలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అ అమ్మవారికి సింహ హారతి, రుద్ర హారతి, కుంభహారతులు ఇచ్చినప్పుడు అమ్మవారి నామంతో ఆలయం మార్మోగింది. ఎలమంచిల, కోటవురట్ల, నక్కపల్లి, ఎస్.రాయవరం, పాయకరావుపేట, తుని, నాతవరం, కోటనందూరు తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రేబాక తరలివచ్చారు. అమ్మవారి దర్శన అనంతరం ఆలయ ప్రాంగణంలోనే చాలా మంది వంటలు చేసుకుని భోజనాలు చేశారు. ఆలయాన్ని దర్శించుకున్న భక్తులందరికీ సౌభాగ్య ప్రసాదంగా పసుపు కొమ్ములు, గాజులు పంపిణీ చేశారు. ప్రసాదాలను పంపిణీ చేశారు.

## ఇందిరమ్మ కాలనీలో ఆంజనేయస్వామి వార్షికోత్సవ వేడుకలు

**( అచ్చుతాపురం మే 31 ప్రభాతవార్త ):**



అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలంలోని అచ్యుతాపురం పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి వారి మొదటి వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి సుందరపు సతీష్‌కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వచనాలు స్వీకరించి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. వేద మంత్రోచ్ఛారణలు, భజనలు, ప్రత్యేక పూజలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కార్యక్రమంలో బొందలపు శ్యామ్, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ ఆంజనేయస్వామి వారి అనుగ్రహంతో ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భక్తులు ఆకాంక్షించారు.

## నక్కపల్లిలో సందడి తీసిన పూర్వ విద్యార్థులు

**(నక్కపల్లి, ప్రభాతవార్త) :**



నక్కపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి 1995- 96 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకచోట కలిసి ఆదివారం సందడి చేశారు. 30 సంవత్సరాల తర్వాత ఒకచోట కలవడంతో ఒకరికొకరు ఆప్యాయతగా పలకరించుకొని స్థిరపడిన కుటుంబ పరిస్థితులు మాట్లాడుకుని సంతోషంగా గడిపారు. అరే.. ఒరే.. అంటూ ఒకరికొకరు పిలుచుకొని గత పరిస్థితులను గుర్తుకు తెచ్చుకొని అప్పుడు పాఠాలు నేర్పిన గురువుల మధ్య సంతోషంగా గడిపారు. ముందుగా ఆ పూర్వ విద్యార్థుల్లో కొరిమిల్లి విజయకుమార్ వారి మధ్య లేకపోవడం బాధను వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సహాయం అందజేయాలని ఉద్దేశంతో 20000 రూపాయలు సమకూర్చి ఉపాధ్యాయుల మధ్య ఆ కుటుంబ సభ్యులకి అందజేశారు. 30 సంవత్సరాలు ఎలా గడిచిపోయాయో అర్థం కావడం లేదని ,ఈ 30 సంవత్సరాల్లో ఏమి సాధించమనడానికి ఏమీ కనిపించడం లేదని, ఉన్న కాలమైనా పదిమందికి ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేద్దామని, ఆ విధంగా అడుగులు వేద్దామని, పూర్వ విద్యార్థులు మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా అప్పట్లో పాఠాలు నేర్పిన గురువులకు నమస్కరించి ఘనంగా సత్కరించారు. 30 సంవత్సరాలు తర్వాత అందరూ ఒక చోట కలవటం ఎంతో సంతోషంగా ఉందని ఎవరెవరు ఎక్కడున్నారు.. అనేది తెలుసుకునేందుకు కష్టమైన తరుణంలో తోటి మిత్రులు శ్రమపడి అందరిని ఒక చోట చేర్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించే విధంగా అందరం కలిసికట్టుగా ముందుకు నడవాలని కొప్పిశెట్టి హేమలత, మీగడ నీలిమ, శ్రీపాద ప్రణవ్ రామ్, గొడుగుల బంగార్రాజు, వినోద్, లచ్చబాబు, కరుణ, లక్ష్మి, మంగతాయారు, అమలకంటి అప్పారావు, బద్ది అప్పారావు, సతీష్ , గొర్స శీను, శ్రీకాంత్ తదితరులు అన్నారు.

## నేడు హోం మంత్రి అనిత ప్రజాదర్బార్

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**



రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత పాయకరావుపేట నియోజకవర్గం సోమవారం విస్తృతంగా పర్యటించనున్నట్లు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. సోమవారం ఉదయం 7 గంటలకు పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని తెలిపారు. అనంతరం శ్రీరాంపురం గ్రామంలో బొడ్డపాటి వీరాస్వామి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శిస్తారు అని చెప్పారు. ఇటీవలే కాలంలో అకాల వర్షాలకు మరణించిన అరట్లకోట గ్రామానికి చెందిన మృతుల కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించనున్నట్లు తెలిపారు. అక్కడినుంచి 10 గంటలకు నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద మంత్రి చేరుకొని ప్రజలనుండి వినతులు స్వీకరిస్తారు అని పేర్కొన్నారు. కార్యక్రమాలు జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## క్రీడాకారులకు బహుమతులు

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగిన వేసవి హాకీ శిక్షణ ప్రత్యేక శిబిరం నేటితో ముగిసిన సందర్భంగా హాకీ క్రీడాకారులను కలిసేందుకు క్రీడా ప్రాంగణానికి సిఐ జె.మురళి వచ్చారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందిస్తూ వారి ఆలోచనలను భవిష్యత్తు కార్య చరణము అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేసవి క్రీడా శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. సిఐ మురళి మాట్లాడుతూ క్రీడాకారులకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యమని, క్రీడాకారులు చాలా ధైర్యంగా ఉంటారని, జీవితంలో దేనినైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి వారికి ఈ క్రీడలో ఎంతో మేలు చేస్తాయని ,గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి హాకీ శిక్షణ ప్రారంభించడం చాలా గర్వించదగ్గ విషయమని, క్రీడాకారులను ప్రోత్సహించి అనేక మంది వెనుక ఉండి సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయం అని అన్నారు. కార్యక్రమంలో హాకీ క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన హాకీ వేసవి క్రీడా శిక్షణ.. నిర్వాహకులకు అభినందనలు.!



**( నక్కపల్లి రూరల్/అడ్డు రోడ్డు ):**

జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో నెలరోజులపాటు నక్కపల్లి హాకీ క్రీడా ప్రాంగణంలో జరిగిన హాకీ వేసవి క్రీడా శిక్షణ ఆదివారం సాయంత్రంతో ఘనంగా ముగిసింది. ఈముగింపు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్లు, పేరం రవీంద్రనాథ్, కొవ్వాసు జగదీశ్వరి, ఇ. రజిని( భారత క్రీడాకారిణి), బుచ్చిరాజు, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారిని పూజారి శైలజ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదలతో విజయం కొరకు కష్టపడి ఎలాంటి క్రీడాకారుడికైనా విజయం వరిస్తుందని ,దీనికి నిదర్శనమే ఈ ప్రాంతం నుండి హాకీలో ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో గీతశ్రీ ఆడేందుకు అవకాశం వరించిందని అన్నారు. ప్రభుత్వం క్రీడల పట్ల ఎన్నో సౌకర్యాలతో పాటు వారికి ఉద్యోగ అవకాశాల్లో 3% ఇస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతమైన నక్కపల్లి కి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడం అంటే అందరికీ సాధ్యం కాదని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో పాటు స్థానిక హాకీ సభ్యులు, గ్రామస్తులు తల్లిదండ్రులు ఇలా ఎందరో కృషి చేసి ఫలితం నిత్య సాధన కు ఇంత ఫలితాన్ని తీసుకొచ్చారని, భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం డీఎస్సీలో ఉద్యోగాలు కల్పనకై ఎంతో పారదర్శకంగా వ్యవహరించిందని, స్పోర్ట్స్ కోటాలో 421 ఉద్యోగాలు కల్పించిందని, ఇదంతా క్రీడాకారులు స్పోర్ట్స్ సర్టిఫికెట్ల ద్వారా సాధించారని అంతేగాని గత ప్రభుత్వ నాయకులు ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార సంస్థలో దగా మోసం జరిగిపోయాయని అనవసరంగా దూషిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని పలికారు. ఈ ప్రభుత్వం క్రీడాకారుల భవిష్యత్తుకి మరింతగా శక్తిని పెంచేలా ఎన్నో నిర్ణయాలు తీసుకుంటుందని , గతంలో 21 అకాడమీలు రాష్ట్రవ్యాప్తంగా ఉండేవని వాటిని సమర్థవంతంగా నడిపించే అనుభవం లేక మూసివేసారని ,దీనివల్ల ఎందరో క్రీడాకారులకు అన్యాయం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో క్రీడాకారులకి జీవితాల్లో వెలుగులు నింపే దిశగా ఆలోచన చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడాకారులకి మంచి చేయాలనే ఉద్దేశంతో కాకినాడ ,తిరుపతి, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో అకాడమీలు మరలా ప్రారంభించి వారు వజ్రాల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. అనంతరం ఇక్కడ హాకీ కోచ్ గా విధులు నిర్వహిస్తున్న గాజుల రాంబాబుకి పదోన్నతి రావడంతో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్లు, అధికారులు,హాకీ క్రీడాకారులు తల్లిదండ్రులు సమక్షంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాయకరావుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు చంచలపు పద్దు,డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అధికారులు, కోచ్ లు, బిఎస్ హాకీ క్లబ్ ఫౌండర్ సూరిబాబు, కార్యదర్శి తాతాజీ, అధ్యక్షులు చిన్న అప్పారావు, గాజుల రామచంద్రరావు, నానాజీ, రమేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## జీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత .. 'ప్రసాద్ వారియర్స్'

**ఎలమంచిలి, మే 31, ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద గొల్లలపాలెం, చిన్న గొల్లలపాలెం గ్రామ యువకుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో నిర్వహించే జీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈనెల 12వ తేదీన ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌లో పలు జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. పోటీల్లో భాగంగా ఆదివారం జరిగిన ఉత్కంఠ భరితమైన ఫైనల్ మ్యాచ్‌లో ప్రసాద్ వారియర్స్, లోవరాజు వారియర్స్ జట్లు తలపడ్డాయి. ఈ ఫైనల్ పోరులో అద్భుత ప్రతిభ కనబరిచిన ప్రసాద్ వారియర్స్ జట్టు విజేతగా నిలవగా, గట్టి పోటీనిచ్చిన లోవరాజు వారియర్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత జట్లకు దాతల ఆర్థిక సహాయంతో నిర్వాహకులు బహుమతులను అందజేశారు. గెలిచిన టీంలకు మొదటి బహుమతి 5000 రూపాయలు, మెమెంటోను జనసేన పార్టీ నాయకులు పల్లా సత్యనారాయణ అందజేశారు. రెండువ బహుమతి మూడు వేలు రూపాయలు, మెమొంటోను జోగా బ్రదర్స్ అందజేశారు. మూడోవ బహుమతి రెండు వేల రూపాయల జనసేన నాయకులు ఓమ్మి మాణిక్యం అందజేశారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం ఈ టోర్నమెంట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, ఇందుకు సహకరించిన దాతలకు, క్రీడాకారులకు గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపారు. రెండు గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

రాష్ట్ర హోం , విపత్తుల నిర్వహణ శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ , నక్కపల్లి మండల టీడీపీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు నాయకత్వంలో ముఖ్యమంత్రి సహాయనితి చెక్కులు మండలంలోని రాజయ్యపేటకు చెందిన పిక్కి మసేనుతల్లి,పిక్కి నాగమణి లకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు (బుజ్జి), పిక్కి కొండలరావు, మాజీ సిరిపల్లి అప్పలరాజు, నక్కపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొంది గుర్రన్న, యూనిట్ ఇంచార్జ్ వాసుపల్లి శివాజీ, ఐ-టీడీపీ అనకాపల్లి జిల్లా కమిటీ సభ్యులు మడదా రాంబాబు, కూటమి నాయకులు , పిక్కి చిన్నారి, అప్పలరాజు, లోవరాజు, గోపి, కోటి , జగ్గ, కాశి, సోమేష్, లక్ష్మణ, కోటి, కోదండరావు, అప్పలరాజు , కోటి, ముత్యాలు, తాతీలు, దేముడు, ముత్యాలు, రాంబాబు, అప్పన్న, రాజు, సూరిబాబు, మాధవరాజు, తదితరులు ఉన్నారు.

## పట్టుదలతో సాధించాలి: రజిని



**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త):**

డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నక్కపల్లి హాకీ క్రీడా ప్రాంగణంలో వేసవి ప్రత్యేక హాకీ శిక్షణ ముగింపు సందర్భంగా క్రీడాకారులను కలుసుకునేందుకు పలువురు క్రీడా ప్రాంగణానికి వచ్చారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికారి సంస్థ బోర్డు డైరెక్టర్, ఒలంపియన్(హాకీ గోల్ కీపర్ )కే.రజిని నక్కపల్లి లో హాకీ క్రీడాకారులకు (గోల్ కీపర్ లకు )తర్ఫీదు తోపాటు ప్రత్యేక శిక్షణతో కూడిన సూచనలు ఇచ్చారు. పట్టుదలతో ముందడుగు వేస్తే ఏదైనా సాధించవచ్చని రజిని చెప్పారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**అనకాపల్లి, మే 31,(ప్రభాత వార్త) :**



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు అనకాపల్లి గవరతపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఆదివారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా చుట్టుపక్కల నుండి పట్టణ గ్రామీణ ప్రాంతాలు నుండి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి ముక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు,కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

1-6Pg8.qxd:1-6Pg8.qxd 1/1/02 7:52 AM Page 1





ఆదివారం బిసి సంఘాల సమావేశంలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

# బిసిలకు రూ.20 లక్షలు ఇవ్వాలి

## రాష్ట్ర అవతరణ కానుకగా ముఖ్యమంత్రి ప్రకటించాలి

### జాతీయ బిసి సంక్షేమ సంఘం డిమాండ్

**హైదరాబాద్, మే 31ప్రభాతవార్త:** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల కోసం ప్రత్యేకంగా బీసీ బంధు' పథకాన్ని ప్రవేశపెట్టి, ప్రతి బీసీ కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్ అధ్యక్షతన 14 బీసీ సంఘాల కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర అవతరణ దినోత్సవం బీసీల జీవితాల్లో పండుగలా మారాలంటే ప్రభుత్వం తక్షణమే బీసీల ఆర్థికాభివృద్ధికి విప్లవాత్మక నిర్ణయాలు ప్రకటించాలని కోరారు. గడిచిన 13 ఏళ్ల తెలంగాణ పాలనలో బీసీలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయకపోవడం వల్ల వారి ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. **భారీ బడ్జెట్ కేటాయింపులు:** బీసీ కార్పొరేషన్‌కు సబ్సిడీ రుణాల కోసం రూ.20 వేల కోట్లు, ఎంబీసీ కార్పొరేషన్‌కు రూ.2 వేల కోట్లు, 12 బీసీ కుల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తి ప్రకారం రూ.2 వేల కోట్లు కేటాయించాలి. రాష్ట్రవ్యాప్తంగా సీట్ల డిమాండ్ అధికంగా ఉన్నందున అదనంగా 120 బీసీ కాలేజీ హాస్టళ్లను, 120 బీసీ గురుకుల పాఠశాలలను తక్షణమే మంజూరు చేయాలి. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నల్గొండ, వరంగల్, కరీంనగర్, సంగారెడ్డి, నిజామాబాద్, ఖమ్మం జిల్లా కేంద్రాల్లో విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలన్నారు. విదేశీ విద్యా నిధి బడ్జెట్‌ను రూ.60 కోట్ల నుండి రూ.300 కోట్లకు పెంచి అర్హులందరికీ స్టైఫండ్ ఇవ్వాలి. బీసీ స్టడీ సర్కిళ్లకు రూ.200 కోట్లు కేటాయించి.. డీఎస్సీ, పోలీస్, ఎస్ఐ, గ్రూప్, సివిల్స్, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వాలి. బీసీ అడ్వకేట్లకు ఇచ్చే స్టైఫండ్‌ను నెలకు రూ.1000 నుండి రూ.10 వేలకు పెంచాలి. ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే కులాంతర వివాహాలు చేసుకునే బీసీ కులాల వారికి ఇచ్చే ప్రోత్సాహక పారితోషికాన్ని రూ.2 లక్షల 50 వేలకు పెంచాలి. రాష్ట్ర జనాభాలో 52 శాతానికి పైగా ఉన్న బీసీల మనోభావాలను, ఆశలను గుర్తించి ప్రభుత్వం ఈ డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# ఢిల్లీలో కూలిన ఐదంతస్తుల భవనం

## ఇప్పటివరకూ నలుగురు మృతిచెందినట్లు ప్రకటన

**న్యూఢిల్లీ, మే 31:** నగరంలోని సాకేత్ మెట్రోస్టేషన్ సమీపంలో కూలిపోయిన ఐదంతస్తుల భవనం శిథిలాలనుంచి పదిమందిని రక్షించారు. కాగా నలుగురి మృతదేహాలను వెలికితీసారు. సుమారు 16 గంటలకుపైగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసులు, అధికారులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటి వరకు పదిమందిని కాపాడారు. నలుగురు వ్యక్తుల మృతదేహాలను బయటకు తీశారు. కూలిన ఐదంతస్తుల బిల్డింగ్‌లో ఒక కోచింగ్ ఇన్‌స్టిట్యూట్, కేఫ్‌లు, పలు కార్యాలయాలు ఉన్నాయి. పని దినాల్లో ఆ భవనంలో సుమారు 200 నుంచి 300 మంది వరకు ఉద్యోగులు ఉండేవారని స్థానికులు తెలిపారు. వారాంతం కావడంతో ఎక్కువ మంది మరణించే ప్రమాదం తప్పిందని చెప్పారు. ఆ బిల్డింగ్ పై అంతస్తులో నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. మరోవైపు వైద్య ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు తరచుగా వచ్చే బిల్డింగ్ పక్కనే ఉన్న రేకుల షెడ్డు క్యాంటీన్‌పైనా శిథిలాలు పడ్డాయి. దీంతో ఎంత మంది చిక్కుకున్నారో అన్నది తెలియడం లేదు. భారీ యంత్రాలు, హైడ్రాలిక్ కట్టర్లు, కెమెరాలు, జాగిలాల ద్వారా శిథిలాల కింద చిక్కుకున్న వారిని గుర్తించేందుకు రెస్క్యూ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ఆదివారం సంఘటనా స్థలాన్ని సందర్శించారు. పరిసరాల్లోని శిథిలావస్థలో ఉన్న, ప్రమాదకరమైన భవనాలను తనిఖీ చేసి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన అధికారులపైనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# సోనాపూర్ ఘటనపై మమతా బెనర్జీ ఫైర్

## ఆసుపత్రి సిబ్బందిని బెదిరించారంటూ ఆడియో వైరల్

**కోల్‌కత్తా, మే 31:** బెంగాల్‌లోని సోనాపూర్‌లో జరిగిన హింసాత్మక ఘటనపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అత్యంత తీవ్రంగా స్పందించారు. దాడి అనంతరం అభిషేక్ బెనర్జీని చికిత్స నిమిత్తం చేర్పించిన బెలె వ్యూ ఆసుపత్రి సిబ్బందిని ఆమె బెదిరించినట్లు ఒక ఆడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. బెంగాలీ భాషలో ఉన్న ఆ ఆడియో సంభాషణలో దేవుడు మిమ్మల్ని క్షమించడు మీరు హాస్పిటల్ నడుపుతున్నారు, ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంది కానీ రేపు గనుక కేంద్రంలో ఆ ప్రభుత్వం లేకపోతే, మేమేంటో మీకు చూపిస్తాం అని మమతా బెనర్జీ హెచ్చరించినట్లు వినబడుతోంది. అంతేకాకుండా,హాస్పిటల్ యాజమాన్యం తీరుపై, రాష్ట్రంలో శాంతిభద్రతలపై ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అసలు అభిషేక్ బెనర్జీ పరిస్థితి విషమంగా లేనప్పుడు ఐసియూలో ఎందుకు ఉంచారు ఒకవేళ పరిస్థితి సీరియస్ గానే ఉంటే, ఇప్పుడు ఎవరి ఒత్తిడికి తలొగ్గి డిశ్చార్జ్ చేశారంటూ నిలదీశారు. దీనిని భద్రతా పరమైన అతి పెద్ద లోపంగా దీదీ అభివర్ణించారు. అభిషేక్ శరీరంలో రక్తం గడ్డకట్టిందని, ఒకవేళ సమయానికి అభిషేక్ హెల్మెట్ ధరించకపోయి ఉంటే అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయి ఉండేవారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై అభిషేక్‌కు ఆసుపత్రి తరహాలోనే ఇంట్లోనే చికిత్స అందిస్తామని, ఇందు కోసం ఆక్సిజన్ సిలిండర్లు, ఇతర అవసరమైన వైద్య పరికరాలను ఇంట్లోనే ఏర్పాటు చేస్తున్నట్లు



మమతా బెనర్జీ తెలిపారు. భవిష్యత్తులో అభిషేక్ ఆరోగ్యానికి ఏ చిన్న ముప్పు వాటిల్లినా దానికి ఆ ఆసుపత్రి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మొత్తం వ్యవహారాన్ని ప్రజాస్వామ్య హత్యగా అభివర్ణించిన ఆమె, ఈ ప్రభుత్వం ప్రజల మద్దతుతో మారలేదని, దీనిని బలవంతంగా మార్చారని ఆరోపించారు. బెంగాల్‌లోని స్థానిక విపక్ష నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఢిల్లీలోని బీజేపీ నాయకులు కూడా ఇక్కడి బెంగాల్ నాయకులంత దుర్మార్గులు కారని విమర్శించారు. అలాగే రాష్ట్ర సీఐడీ ని కూడా ఆమె పిరికిపందలని సంబోధిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ ప్రకంపనలు రేపుతున్న తాజా సంఘటనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీశాయి. తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, సీఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ సోనార్‌పూర్‌లో పర్యటించగా, అక్కడ ఉగ్రరూపం దాల్చిన ఒక గుంపు ఆయనపై ఒక్కసారిగా దాడికి తెగబడింది. ఈ ఆకస్మిక దాడిలో అభిషేక్ బెనర్జీ గాయపడ్డారు. అభిషేక్‌ను చుట్టుముట్టిన జనాలు విపరీతంగా రాళ్లు, గుడ్లు విసురుతున్నప్పటికీ భద్రతా సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి, ఆయనకు హెల్మెట్ ధరింపజేసి అత్యంత కష్టమ్మీద అక్కడి నుంచి సురక్షితంగా బయటపడేశారు.

# ఆంధ్రప్రదేశ్‌లో భిన్న పరిస్థితులు

## ఒక పక్క ఎండలు, మరో పక్క వానలు

**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి, కొన్ని ప్రాంతాల్లో ఎండలు, ఉక్కపోత వాతావరణం ఉంటే, మరి కొన్ని చోట్ల ఈదురుగాలులు,మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం పల్నాడు జిల్లా అచ్చంపేటలో 44.3 డిగ్రీలు, నెల్లూరు జిల్లా కావలిలో 43.9 డిగ్రీలు, కృష్ణా జిల్లా ఉయ్యూరు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో 43.7, ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో 43.6, ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరం, మార్కాపురం జిల్లా నందనమారెళ్లలో 43.4, తిరుపతి జిల్లా దొరవారిసత్రంలో 43.3, బాపట్ల జిల్లా కారంచేడులో 43,గుంటూరుజిల్లా మంగళగిరిలో 42.7 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షాలు, కొన్ని చోట్ల ఎండ ప్రభావంతో విభిన్న వాతావరణ పరిస్థితులు సోమవారం కూడా కొనసాగుతాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. విదర్భ మీదుగా ఉత్తరాంధ్ర,పశ్చిమమధ్య బంగాళాఖాతం మరి యు దానిని ఆనుకొని ఉన్న వాయువ్య బంగా ళాఖాతం మీదుగా ఉన్నఉపరితల ఆవర్తనం నుండి ద్రోణివిస్తరించి ఉందని,దీని ప్రభావంతో సోమవారం అనంతపురం,శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

# హామీలు నెరవేర్చని సిఎం రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలి:కెటిఆర్

**కంటోన్మెంట్,మే 31 ప్రభాతవార్త:** సిఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేస్తేనే ఎన్నికల్లో పోటీ చేస్తా అని ప్రకటించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఆదివారం సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్‌లో నిర్వహించిన కంటోన్మెంట్ నియోజకవర్గం బూత్ లెవల్ శిక్షణా తరగతులు,ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సిఎం రైతుల మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయను అని మరో సారి అబద్దాలు చెప్పే ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు,ఇందిరమ్మ ఇండ్లు నిర్మించకపోతే ఎన్నికల్లో పోటీ చేయం అన్న సవాళ్లను కాకుండా 420 హామీలను, 6 గ్యారెంటీలు అమలు చేయకుంటే పోటీ చేయమని ప్రకటించాలన్నారు. రెవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతన్నలకు కేవలం 3 గంటలు కరెంట్ ఇస్తే సరిపోతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటలు కరెంట్ ఇచ్చామ న్నారు. రైతన్నలకు ఇచ్చే 24 గంటల కరెంట్‌ను ఇవ్వకుండా కుట్ర చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేయడని,ఇచ్చిన హామీలను నెరవేర్చడని తెలంగాణ ప్రజలకు తెలిసిపోయిందన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్‌బెడ్‌రూమ్‌లు,మల్టీపర్‌పస్ ఫంక్షన్ హాల్స్, కేసీఆర్ కిట్లు, వృద్ధులకు, వితంతువులకు రూ.2 వేల 116,వికలాంగులకు రూ.3 వేల 116 ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.అదే విధంగా కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకంలో రూ. 1లక్ష 116 ఇవ్వడం జరిగిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత తులం బంగారం ఇస్తామని ప్రజలను మోసం చేశాడన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్‌లు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. కంటోన్మెంట్‌కు ప్రజలకు ఉచిత మంచినీరు, జేబిఎస్ షామీర్‌పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పనులు తమ ప్రభుత్వ హయాంలోనే జరిగాయన్నారు. బోర్డు ఎన్నికలు నిర్వహించకుండా బిజెపి నామినేటెడ్ మెంబర్‌తో కాలయాపన చేస్తుందన్నారు.మాజీ మంత్రి ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జి మన్నెక్రిషాంక్‌లు మాట్లాడుతూ



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కంటోన్మెంట్ నియోజకవర్గం బూత్ లెవల్ శిక్షణ తరగతులు, కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఇంటింటికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలన్నారు. బేవరేజెస్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే నివేదిత సాయన్న,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి,బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, లోకనాథం, ప్యారసాని శ్యామ్ కుమార్,అనితా ప్రభాకర్, నళిని కిరణ్, మాజీ కార్పోరేటర్ ఆకులరూప హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టాప్ ఏడు కంపెనీల్లో రూ.1.54 లక్షల కోట్లు ఎంక్యాప్ నష్టం

**ముంబయి, మే 31:** ఈక్విటీ మార్కెట్లలోని టాప్ పదికంపెనీల్లో ఏడు కంపెనీల మార్కెట్ విలువలు గత వారంలో రూ.1.54 లక్షలకోట్లు ఆవిరి అయ్యాయి. వీటిలో రిలయన్స్ విలువలు భారీగా తగ్గాయి. గతవారం సెన్సెక్స్ కూడా 639.61 పాయింట్లు క్షీణిస్తే నిఫ్టీ కూడా 171.55 పాయింట్లు క్షీణించింది. టాప్ పది కంపెనీల జాబితాలో రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి, భారతి ఎయిర్‌టెల్ ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, బజాజ్‌ఫైనాన్స్, హిందూస్థాన్ యూనిలీవర్‌లు నష్టపోతే స్టేట్‌బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఎల్‌ఐసిలు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ మార్కెట్ విలువలు 46,078 కోట్లు క్షీణించి రూ.17,87, 039.40 కోట్లకు చేరితే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు విలువలు రూ. 33, 333.06 కోట్లు క్షీణించి రూ.11,46,641.84





కోట్లకు చేరింది. భారతి ఎయిర్‌టెల్ విలువలు రూ.25,408.96 కోట్లు క్షీణించి రూ. 11,14, 886.53 కోట్లకు చేరితే టిసిఎస్ కూడా 22, 920.58 కోట్లు క్షీణించి రూ.8,15,480.75 కోట్లకు చేరింది. ఇక హిందూస్థాన్ యూనిలీవర్ కూడా రూ.13,169.46 కోట్లు క్షీణించి రూ.5,04,210.54కోట్లకు చేరింది. బజాజ్ ఫైనాన్స్ విలువలు రూ.7253. 24కోట్లు క్షీణించి రూ.5,63,262.33కోట్లకు చేరితే ఐసిఐసిఐ బ్యాంకు కూడా 6311.41కోట్లు దిగజారి రూ.9,00,589.91 కోట్లకు చేరింది. ఎల్‌అండ్‌టి మార్కెట్ విలువలు రూ. 20,608.43 కోట్లు పెరిగి రూ.5,60,836.64 కోట్లకు చేరింది. ఎస్‌బిఐ పరంగా చూస్తే రూ. 13,753.62 కోట్లుపెరిగి రూ.8,89,831.54 కోట్లకు చేరింది. ఎల్‌సి కూడా 7040.37 కోట్లు ఎరిగి రూ.5,20,484.06 కోట్లకు చేరింది. టాప్ పదిజాబితాలో వరుసగా రిలయన్స్ అగ్రస్థానంలో ఉంటే తర్వాత వరుసగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్; ఐసిఐసిఐబ్యాంకు, ఎస్‌బిఐ, టిసిఎస్, బజాజ్‌ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, ఎల్‌ఐసి, హిందూస్థాన్‌యూనిలీవర్‌లు నిలిచాయి.

# రూ.32,963 కోట్ల విదేశీ పెట్టుబడులు విత్‌డ్రా

**న్యూఢిల్లీ,మే 31:** విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు మేనెలలో రూ.32,963 కోట్లు విత్‌డ్రాచేసారు. కార్పొరేట్ రాబడుల్లో క్షీణత, రూపాయి మారకం విలువల్లో భారీ పతనం వంటివి నిధులు విత్‌డ్రాకు దారితీసింది. మొత్తం ఎఫ్‌పిఐలు ఈక్విటీ మార్కెట్లనుంచే రూ.2.25లక్షలకోట్లు ఈ ఏడాది ఇప్పటివరకూ విత్‌డ్రాచేసుకున్నారు. 2025లో మొత్తంగాచూస్తే రూ.1.66 లక్షలకోట్లు విత్‌డ్రా చేస్తే ఈ ఏడాది అంతకుమించి విత్‌డ్రాచేసారు. ఈ ఏడాది జనవరినుంచి ఇప్పటివరకూ అన్ని మాసాల్లోను విదేశీ ఇన్వెస్టర్లు ఎక్కువ లాభాల స్వీకరణకే మొగ్గుచూపించారు. ఒక్క ఫిబ్రవరిలో మాత్రం రూ.22,615 కోట్లు పెట్టుబడులుపెడితే మార్చినెలలో రికార్డుస్థాయిలో రూ.1.17 లక్షలకోట్లు విత్‌డ్రా అయ్యాయి. అదే ఏప్రిల్‌లో కూడా రూ.60,847 కోట్లు విత్‌డ్రాచేసుకున్నారు. మొత్తం మేనెలలో చూస్తే రూ.33వేల కోట్లు పెట్టుబడులు వెనక్కితీసుకున్నట్లు తెలుస్తోంది.





కార్పొరేట్ రాబడుల్లో క్షీణత, డాలరుతో రూపాయి మారకం విలువల్లో క్షీణత, ఇతర మార్కెట్లలో మంచి అవకాశాలు వంటివి తోడయ్యాయి. జియోజిత్ పరిభాస్ ముఖ్య పెట్టుబడుల వ్యూహకర్త వికె విజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ ఫలితాలకు తోడు యుఎస్, జపాన్, దక్షిణకొ రియా, తైవాన్ వంటి మార్కెట్లు ఆశాజనకంగా కనిపించడంతో దేశీయ ఈక్విటీల్లో పెట్టుబడులన్నీ విదేశీ మార్కెట్లకు తరలించారు. దక్షిణకొరియా, తైవాన్‌లలో ఎఐ ర్యాలీ కూడా కనిపించడం కొంతకారణం అయింది. విదేశీ పెట్టుడిదారులను ఎఐ ఎక్కువ ఆకర్షించింది. విదేశీ పెట్టుబడులు విత్‌డ్రాకు డాలరుతో రూపాయి భారీ క్షీణత కూడా ఒక కారణమని చెపుతున్నారు. వెల్త్‌టెక్ ఈక్విటీస్ హెడ్ సచిన్‌జాసూజా అయితే ముడిచమురు దిగుమతులపై ఎక్కువ ఆధారపడటం కూడా ఒకింత కారణం అయింది. 80శాతం ముడిచ మురు దిగుమతులపైనే ఆధారపడ్డామని దీనితో బ్రెంట్ ముడిచమురుధరలు బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 95నుంచి 105 డాలర్లవరకూ వెళ్లిందని, దీనికి తోడు హర్ముజ్ జలసంధి స్తంభన కూడా మరో కారణంగా చెప్పారు.

చెల్లింపులన్నీ డాలర్ల లోనే జరగడంకూడా రూపాయి క్షీణతకు కారణం అయింది. ముందునెలలకంటే మేనెలలో కొం తమేర విత్‌డ్రాలు తగ్గాయి. సమీపకాలంలో కూడా ఎఫ్‌పిఐ పెట్టుబడులు అంతగా రాకపోవచ్చన్న అంచనాల్లోనే పెట్టుబడి సలహాదారులు చెపుతున్నారు.

# ఆర్బీఐ సమీక్ష, ఇరాన్ యుఎస్ డీల్‌లే కీలకం

## ఈవారంలో మార్కెట్లకు హెచ్చు తగ్గులు తప్పవన్న అంచనాలు

**ముంబయి, మే 31:** మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా వచ్చే వారం కూడా మార్కెట్లలో అనిశ్చితి తప్పదన్న అంచనాలున్నాయి. ఇక ఒకటో తేదీతోప్రారంభం అయ్యేవారంలో రిజర్వు బ్యాంకు ఎంపిసి సమావేశం, అమెరికా ఇరాన్ చర్చలు, రుతుపవనాల రాక, ముడిచమురుదరలు వంటివి మార్కెట్లకు కీలకం అవుతాయి. అలాగే డాలరుతో రూపాయి మారకం విలువలు కూడా కొంత తోడవుతాయి. ఇరాన్ అమెరికా డీల్ ఖరారవుతున్నట్లే అయి మళ్లీ మొదటికి వస్తోంది. ఈపరిస్థితుల్లో ఈ డీల్ ఎఫెక్ట్ ఈక్విటీలపై ఉంటుంది. ఎలాంటి పరిహారం లేకపోవడం, యురేనియం నిల్వలు అప్పగించడం వంటివి ఉంటే డీల్ వీలుకాదని, ఇరాన్ స్పీకర్ వమ్మద్ బాఘేర్ ఘాలిబాఫ్ స్పష్టంచేయడంతో ఇరాన్ వార్ మళ్లీ మొ



దటికి వచ్చిందని తెలుస్తోంది. ఇక ఎంపిసి సమావేశం జూన్ 3నుంచి ఐదువరకూ కొనసాగుతుంది. గవర్నర్ సంజయ్ మల్హోత్రా పాలసీ నిర్ణయాలను తుదిరోజు వెల్లడిస్తారు. ఆర్థిక ముఖచిత్రం కూడా మొత్తం వెలువడనున్నది. గత సమీక్షలో సెంట్రల్ బ్యాంకు రెపోరేట్లను 5.25శాతం వద్దనే కొనసాగించింది. ఇక దేశం మొత్తం రుతుపవనాలు సకాలంలో వస్తాయని ఆశిస్తోంది. ఐఎండి మాత్రం కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్‌లలో జూన్ 3వ తేదీకే వసానతయని, ఒడిశా, కర్ణాటక, మధ్యప్రదేశ్‌లతోపాటు ఈశాన్యప్రాంతాల్లోకూడా ఒకటోతేదీనుంచే వర్షా లుంటాయని అంచనావేసింది. అలాగే పెట్రోలు డీజిల్‌దరలు కూడా కొంతప్రభావితంచేస్తాయి. అమెరికా ఇరాన్ వార్‌ప్రారంభం అయిన తర్వాత వీటిధరలు రూ.7.5నుంచి 8వరకూ పెంచారు. ఇక శుక్రవారం మేనెల ఉపాధి గణాంకాలు ఐదో తేదీ విడుదలవుతాయి. ఏప్రిల్‌లో 1.15 లక్షల మంది ఉపాధి పెరిగింది. అయితే మార్చిలో 1.78 లక్షలతోపోలిస్తే తగ్గింది. నిరుద్యోగిత రేటు 4.3శాతంగా ఉంది. ఇక ఈవారంలో రెండు ఐపిఒలు వస్తున్నాయి.సిఎంఆర్‌గ్రీన్ టెక్నాలజీస్ రూ.630.88 కోట్లవరకూ ఉంది. హెక్సాగాన్ న్యూట్రిషన్ రూ.138.87 కోట్లకు రానున్నది.





# అమలులోకి భారత్ ఒమన్ ఒప్పందం

## ఒకటో తేదీ నుంచే అమలుకు నిర్ణయం

**న్యూఢిల్లీ,మే 31:** భారత్ ఓమన్‌లమధ్య జరిగిన సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ఒకటవ తేదీనుంచి అమలులోకి వస్తోంది. భారత్‌పరంగా ఈ ఒప్పందం ఐదో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం. ఇప్పటివరకూ మారిషస్, ఆస్ట్రేలియా, యుఎఇ, ఈఎఫ్‌టిఎ, స్విట్జర్లాండ్, ఐస్‌ల్యాండ్, లీచెస్టిన్, నార్వేలతో ఒప్పందాలు జరిగాయి. గత ఏడాది యుకె, న్యూజిలాండ్, యూరోపియన్ యూనియన్లతోకూడా ఈ ఏడాదిచేసుకోగా ఇపుడు ఓమన్‌తో తాజాగా ఈ ఒప్పందం అమలులోకి వస్తోంది. రెండుదేశాలమధ్య గత ఏడాది 11.18 బిలియన్ డాలర్లవాణిజ్యం జరిగింది. ఎగుమతులు 4.02 బిలియన్ డాలర్లు, దిగుమతులు 7.16 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది 10.61 బిలియన్ డాలర్లుగా ఉంది. సేవలరంగ ఎగుమతులు కూడా 397 మిలియన్ డాలర్లనుంచి 665 మిలియన్ డాలర్లకు పెరిగాయి. టెలికామ్, కంప్యూటర్, ఇన్‌ఫర్మేషన్, ట్రాన్స్‌పోర్టు, పర్యాటకరంగాల్లోనే ఎక్కువ ఉన్నాయి. ఇపుడు భారత్‌కు నూరు శాతం డ్యూటీఫ్రీ మార్కెట్ అవకాశం ఉంది. 98.08 శాతం ఓమన్‌సుంకాలు వర్తించవు. భారత్ ఎగుమతులకు ఐదుశాతం సుంకాలు విధిస్తున్నాయి. సుమారు 3.64బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.ఈ ఒప్పందంతో అన్నీ ముగుస్తాయి. కొత్త ఒప్పందంతో ఖనిజాల వరులు, రసాయనాలు, బేస్‌మెటల్స్, మెషినరీ, ప్లాస్టిక్ రబ్బర్, రవాణా, ఆటోమొబైల్, గ్లాస్ సిర మిక్, మార్బుల్ పేపర్ రంగాలకు మేలు చేస్తుంది. అలాగే ఇనుము ఉక్కు, విద్యుత్ యం త్రాలు, సముద్ర ఉత్పత్తులు, పారిశ్రామిక యం త్రాలు, రాగి ఉత్పత్తులకు ఎలాంటిసుంకాలు ఉండవు. భారత వాహనాలపై ఐదుశాతం సుంకాలు కూడా తొలగిస్తారు.ఔషధాలు, వ్యాక్సిన్లకు కూడా ఈఒప్పందం వర్తిస్తుంది. తేనె, జీడి పప్పు, ఆలుగడ్డలు,బోన్‌లెస్‌మాంసం, బేకరీ ఉత్పత్తులకు సుంకాలే ఉండవు. ఓమన్‌నుంచి చౌకగా ఖర్జూరాలు దిగుమతి అవుతాయి. రెండువేల టన్నులు ప్రతిఏటా భారత్‌కు వస్తుంటుంది. గమ్ అరబికా,ఫ్రాంకిన్‌సెన్స్ ఉత్పత్తులు భారత్‌కు వస్తుంటాయి.సుమారు ఏడులక్షలమంది భారతీయులు ఓమన్‌లో నివసిస్తుంటేవారి ద్వారా ఏటా రెండుబిలియన్ డాలర్ల విదేశీ జమలరూ పంలో భారత్‌లోని ఖాతాలకు జమ అవుతున్నాయి.

# కంపెనీల డివిడెండ్లు, బోనస్ ఇష్యూలతో కార్పొరేట్ రద్దీ..

**ముంబయి, మే 31:** మార్కెట్లలో అనేక కంపెనీలు డివిడెండ్లు, స్టాక్ విభజన, బోనస్ ఇష్యూలు, రైట్స్ ఇష్యూలు వంటి వాటితో అత్యంత రద్దీగా మారబోతున్నాయి. జూన్ ఒకటినుంచి ఆరోతేదీవరకూ కార్పొరేట్‌రంగం మొత్తం రద్దీ అవుతుందని అంచనా. దీనివల్ల స్వల్పకాలిక ట్రేడింగ్ సెంటిమెంట్, వాటాదారుల రిటర్నులపై ప్రభావం ఉంటుందని అంచనా. అశోక్‌లేలాండ్



తాత్కాలిక డివిడెండ్ ప్రతి వాటాకు రూ.2.5గా ప్రకటించింది. సిప్లా కూడా తన రికార్డుతేదీని జూన్ ఐదుగా ప్రకటించింది. తుది డివిడెండ్ రూ.13గా ప్రకటించింది. ఇక రిలయన్స్ ఇండస్ట్రీస్‌కూడా తన రికార్డుడేట్‌ను జూన్ ఐదుగా ప్రకటించింది. డివిడెండ్ ప్రతి వాటాకు ఆరు రూపాయలుగా ప్రకటిస్తే ఐసిఐసిఐప్రుడెన్షియల్‌లైఫ్ కూడా తుది డివిడెండ్‌ను రూ.1.65 ప్రకటించింది.ఇదేరోజు రికార్డు తేదీగా మరో కంపెనీ జెఎస్‌డబ్ల్యు ఎనర్జీ రూ.2 డివిడెండ్ ఇస్తోంది.ఇక పోన్నీ సుగర్స్ ఈరోడ్ కూడా తన తుది డివిడెండ్ రూ.5గా వెల్లడిస్తే బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా తుది డివిడెండ్ రూ.8.5గా ప్రకటించింది. రికార్డుతేదీ కూడా జూన్ ఐదే కావడం గమనార్హం. ఇక కాల్గేట్ పామోలివ్ తాత్కాలిక డివిడెండ్ రూ.24గా జూన్‌ఒకటి రికార్డుతేదీప్రకటించింది. ఎపిగ్రాల్ సంస్థకూడా జూన్ ఒకటినే రికార్డుతేదీగా ప్రకటించి తుది డివిడెండ్ ప్రతి వాటాపై రూ5గా వెల్లడించింది. సెట్కో ఆటోమోటివ్ తాత్కాలిక డివిడెండ్ రూ.13 అయితే రికార్డుతేదీ జూన్ రెండుగా ప్రకటించింద.ఇ పోసెకో ఇండియా కూడా జూన్ మూడో తేదీ రికార్డుతేదీగా నిర్ణయించి డివిడెండ్ రూ.25గా ప్రకటించింది. మోనార్క్ సర్వేయర్స్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు రూ.1.6 రెమ్సన్స్ ఇండస్ట్రీస్ డివిడెండ్ రూ.0.2, నవ్‌నీత్ ఎడ్యుకేషన్ లిమిటెడ్ డివిడెండ్ రూ.1.5ఇవన్నీ కూడా జూన్3 రికార్డుతేదీగా ప్రకటించాయి. ర్యాలీస్ ఇండియా రూ.3 డివిడెండ్, టెక్నోక్రాఫ్ట్ రూ.20 డివిడెండ్ల రికార్డు తేదీలు జూన్4గా వెల్లడించారు. ఆర్చీన్ కెమికల్స్ తుది డివిడెండ్ రూ.2.5గా వెల్లడిస్తే క్యూజివో ఫైనాన్స్ తాత్కాలిక డివిడెండ్ ప్రతి వాటాకు రూ.0.15గా వెల్లడించింది. కార్పొరేట్ పునర్వ్యవస్థీకరణ కూడా ఈ వారంలోమెండుగా జరుగుతుంది. ట్రెంట్ బోనస్ ఇష్యూ 1:2కు రికార్డుతేదీ జూన్ నాలుగుగా ప్రకటించింది. ఆనంద్ రాఠి వెల్త్ లిమిటెడ్ 1:1 బోనస్ ఇష్యూను జూన్‌మూడుగా వెల్లడించింది. ఈ బోనస్ ఇష్యూ సంస్థలో ఉన్న వాటాదారుల కోసమే ప్రకటించాయి.

# భారత్-అమెరికాలమధ్య వాణిజ్య ఒప్పంద చర్చలు షురూ

## భారత్‌కు వస్తున్న అమెరికా సంప్రదింపుల బృందం

**న్యూఢిల్లీ,మే 31:** భారత్ అమెరికాలమధ్య జరుగనున్న తాత్కాలిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి ముఖ్య సమన్వయకర్తలు ఈనెల ఒకటవ తేదీనుంచి చర్చలు ప్రారంభించనున్నారు. గత ఫిబ్రవరిలో తాత్కాలిక ఒప్పందం ఫ్రేమ్ వర్క్‌పై ఏకాభిప్రాయానికి వచ్చిన రెండుదేశాలు అమెరికా టీమ్ బ్రెండాన్ లించ్, భారత్‌నుంచి దర్పణ్‌జైన్‌ల సారథ్యంలో ఈ చర్చలుప్రారంభం కానున్నాయి. మార్కెట్లకు చేరువకావడం, నాన్ ట్యారిఫ్ అంచనాలు, కస్టమ్స్, ట్రేడ్ వనరులు, పెట్టుబడుల ప్రోత్సాహం, ఆర్థిక భద్రత సమన్వయం వంటివి ఈ చర్చల్లో కీలకంకానున్నాయని వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది. గత ఫిబ్రవరి ఏడోతేదీనే ఇండో యుఎస్‌లు సంయుక్తంగా మొదటిదశ వాణిజ్య ద్వైపాక్షిక ఒప్పందానికి సంబంధించి కొలిక్కివచ్చిందని ప్రకటించాయి. ఈ చర్చల్లో ముందు అమెరికా సుంకాలను భారత్‌పై 50 నుంచి 18శాతానికి తగ్గిస్తామని వెల్లడిస్తూ రష్యా చమురు దిగుమతులపై విధించిన 25శాతం సుంకాలు కూడా తొలగిస్తామని, మిగిలిన 25శాతం కూడా 18శాతానికి చేరుస్తామని స్పష్టంచేసింది. సుప్రీం తీర్పు





తర్వాత ట్రంప్ మొత్తం అన్ని దేశాలపైనా 150 రోజులపాటు 10శాతం సుంకాలు విధించారు. ఇపుడు ఈ తొలిదశ చర్చలకోసం నాలుగురోజుల పాటుజరిగే సంప్రదింపులు ఇపుడు కీలకం అవుతాయి. భారత్‌కూడా వచ్చే ఐదేళ్లకాలంలో 500 బిలియన్ డాలర్ల యుఎస్ ఇంధన ఉత్పత్తులు, ఎయిర్‌క్రాఫ్ట్, విడిభాగాలు, విలువైన ఖనిజాలు, టెక్నాలజీ ఉత్పత్తులు, కోకింగ్ కోల్ వంటివి కొనుగోలు చేస్తామని ప్రకటించింది. భారత్ అమెరికాల మధ్య వాణిజ్యం 87.3 బిలియన్ డాలర్లుగా ఉంది. దిగుమతులు కూడా 15.95శాతం పెరిగి 52.9 బిలియన్ డాలర్లు అయితే వాణిజ్య మిగులు 34.4 బిలియన్ డాలర్లుగా ఉంది.



# వైభవంగా ఆదిదంపతుల గిరిప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, మే 31 ప్రభాతవార్త:** ఆది దంపతుల ఇంద్రకీలాద్రి గిరిప్రదక్షిణ ఆదివారం వైభవంగా భక్తుల జయజయనాదాల నడుమ కొనసాగింది. అధిక జేష్ఠ్యమాస పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణలో శ్రీ దుర్గా మల్లేశ్వరులు, శ్రీ విఘ్నేశ్వరుడు, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ ఆంజనేయస్వామి వంటి సకల దేవతలను ప్రత్యేక రథంపై వేంచేపు చేశారు. ఉదయం ఘాట్ రోడ్డు ఎంట్రెన్స్ వద్ద గల శ్రీ కామధేను అమ్మవారి సన్నిధి వద్ద ఇఓ వి.కె. శీనానాయక్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షిణ కార్యక్రమంను ప్రారంభించారు. స్థానాచార్య వి శివప్రసాద్ శర్మ, ముఖ్య అర్చకులు ఆర్ శ్రీనివాసశాస్త్రి తదితరులు పూజా కార్యక్రమం నిర్వహించారు. సంప్రదాయ తప్పెట్లు, కోలాట నృత్యప్రదర్శనలు, భజన సంకీర్తనా గానం వంటి కళా బృందాల కళా ప్రదర్శనలు, మంగళ వాయిద్యముల, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా నిర్ణయించిన మార్గంలో సాగింది. ఘాట్ రోడ్ శ్రీ అమ్మవారి గుడి, కుమ్మరిపాలెం సెంటర్, విద్యాధరపురం, పాలప్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, బ్రాహ్మణవీధి నుండి తిరిగి ఇంద్రకీలాద్రి వరకు గిరి ప్రదక్షి ణ కొనసాగింది. శ్రీ దుర్గా మల్లేశ్వరులు కొలువైన వాహనం ముందు రహదారులను వివిధ ప్రాంతాల్లో స్థానిక మహిళలు పసుపు నీళ్లతో శుద్ధి చేసి, హారతులు, కొబ్బరికాయలు సమర్పించి, జయ జయద్వానాలు చేశారు. గిరి ప్రదక్షి ణ మార్గమంతా భక్తులకు శ్రీ అమ్మవారి కుంకుమ, ప్రసాదంను భక్తులకు దేవస్థానం నుండి అందించారు. వేలాది మంది భక్తులు విశేషముగా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారిని స్వామివారిని దర్శించుకున్నారు.



**భక్తుల రద్దీ:** ఇంద్రకీలాద్రి క్షేత్రంలో ఆది దంపతుల సన్నిధిలో పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజాము నుండి భక్తుల రద్దీ బాగా పెరిగింది. భక్తుల రద్దీ అనుసరించి 500 దర్శనం టికెట్ అమ్మకాలు నిలుపుదల చేసి, బంగారు వాకిలి నుండి దర్శనం ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో శీనా నాయక్ దంపతులు కూడా గర్భగుడి బయట నుండే శ్రీ అమ్మవారి దర్శనం చేసుకొని, ముందుకు సాగారు ఘాట్ రోడ్,కనకదుర్గానగర్ వైపు భక్తుల రద్దీ ఉండటం, వాహనాల రాకపోకలు నిలుపుదల చేశారు. దేవస్థానం బస్సులు, ఆర్.టి.సి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ నుండి దేవస్థానంకు త్రిప్పుతున్న బస్సులు భక్తులతో నిండి నడుస్తున్నాయి. అన్ని ఆర్జిత సేవల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**దుర్గమ్మ సేవలో ప్రముఖులు:** శ్రీ కనక దుర్గమ్మని



రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ దర్శించుకున్నారు. మంత్రికి వేద ఆశీర్వచనం, చిత్రపటం ప్రసాదములను అందించారు.

**వెండి విరాళము:** వెండి విరాళం వెండి దిమ్మ బరువు 508 గ్రాములు సుమారు విలువ 1,36,500 స్వరూప రాణి, కుటుంబీకులు మధు చౌక్ విజయవాడ వాస్తవ్యులు ఆలయ చైర్మన్ రాధాకృష్ణ గాంధీకి విరాళముగా అందించారు.

**దుర్గమ్మ ఆలయంలో సేవలందించడం మహద్భాగ్యం:** దుర్గమ్మ ఆలయంలో విధినిర్వహణలో భాగంగా భక్తులకు సేవలందించడం మహద్భాగ్యం అని ఇఓ వికె శీనానాయక్ అన్నారు. ఆదివారం శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో వేదపండితులుగా పనిచేస్తున్న వివిఎస్ మహర్షి, ఉప ప్రధాన అర్చకులు పి.శ్రీనివాసశర్మ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.కోటేశ్వరరావు పదవీ విరమణ సభలో ఇఓ, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు వారిని ఘనంగా సత్కరించారు. వారి సేవలను ప్రస్తుతించారు.

**అన్నదాన పథకమునకు విరాళాలు:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎం నరేంద్ర జ్యోతి దంపతులు రూ.1,00,116, సికింద్రాబాద్‌కు చెందిన వి. కల్కి చరణ్, శివానిలు రూ. 1,00,000 విరాళంగ అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



భక్తులకు లస్సీ పంపిణీ చేస్తున్న దృశ్యం

# సెర్ప్‌తో మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం

- అర్హులైన ప్రతి స్వయం సహాయక సంఘ మహిళకు జీవనోపాధి
- జులై నెలాఖరుకు ప్రతి జిల్లాలో 200 మంది మహిళా పారిశ్రామికవేత్తలుండాలి
- ఉత్తరాంధ్ర జిల్లాల జీవనోపాధి సమీక్షలో మంత్రి కొండపల్లి



**విశాఖపట్నం, మే 31 ప్రభాతవార్త:** ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త అన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్‌కు అనుగుణంగా ప్రతి స్వయం సహాయక సంఘాన్ని ఒక పారిశ్రామిక వేత్త కుటుంబంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మంత్రి పెందుర్తిలోని టిటిడిసి ప్రాంగణంలో ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్లు, డిపిఎంలు, జిల్లా సమాఖ్య సభ్యులతో నిర్వహించిన జీవనోపాధి కార్యక్రమాల సమీక్షలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెర్ప్‌తో స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళల ఆర్థిక సాధికారతే తమ లక్ష్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 లక్షల మంది సంఘం మహిళలు, 4584 మంది నిపుణులు, 27 వేల మంది విఒఎలు, 1.5 లక్షల మంది ఈనారీలతో సెర్ప్ చాలా బలంగా ఉందని దీని ద్వారా ఉపాధి కల్పన మరింత విస్తృతం చేస్తామని మంత్రి తెలిపారు. మోడ్రన్ లాండ్రీ యూనిట్లు, హెయిర్ సెలూన్లు, కార్పెంట్రీ, బొటిక్ మేనేజ్‌మెంట్ రంగాల్లో శిక్షణ కోసం పైలెట్ ప్రాజెక్టులు చేపడతామని వెల్లడించారు. సంఘం మహిళలకు సాంకేతిక సాయం, మార్కెట్ సౌకర్యాలు కల్పించడంతో పాటు పిఎం సూర్య ఘర్ యోజన ద్వారా సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి కల్పనలో బ్యాంకుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్న మంత్రి, అర్హులైన మహిళలకు రుణ సదుపాయాలు కల్పించి, 2026 జూన్ నెలాఖరు నాటికి ఒక్కొక్క జిల్లాలో కనీసం 200 మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు సమగ్ర బిజినెస్ ప్లాన్ రూపొందించుకోవాలని, కస్టమ్ హైరింగ్ సెంటర్ల ద్వారా రైతులకు యంత్ర పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పాడి రైతుల కోసం నాణ్యమైన పశుగ్రాసం, సైలేజ్ మేకింగ్ యూనిట్లు, పాలు, పాల ఉత్పత్తుల బ్రాండింగ్, మార్కెటింగ్‌పై శిక్షణ ఇస్తామన్నారు. అలాగే పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై, పథకాల కింద అర్హులైన మహిళలందరికీ బీమా కల్పించాలని సూచించారు.

**5 లక్షల మంది మహిళా వ్యాపారవేత్తలే లక్ష్యం:** గతంలో డిజిటలైజేషన్ ఇబ్బందులు ఉండేవని, ఇప్పుడు డ్వాక్రా మహిళలకు అందుబాటులో ఉండేలా డిజిటలైజేషన్ తీసుకువచ్చామని గ్రామీణ మహిళల పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారని మంత్రి తెలిపారు. త్వరలోనే మన డబ్బులు మన లెక్కలు అనే ఫోన్ యాప్ డ్వాక్రా మహిళల కోసం తీసుకు వస్తున్నామని, దీని ద్వారా 85 లక్షల మంది సభ్యులు డ్వాక్రాలో చేసుకున్న అప్పులు, పొదుపు గురించి తెలుసుకోవచ్చన్నారు. అదేవిధంగా 5 లక్షల మంది మహిళలను వ్యాపారస్తులుగా చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారని, అందుకు అనుగుణంగానే మన ప్రణాళికలు ఉండాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా జిల్లాల జిల్లా సమాఖ్య (జిల్లా సమాఖ్య) పాలకవర్గ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. అలాగే గాటోస్ కేఫ్, నేటివ్ అరకు కేఫ్ తదితర జీవనోపాధి భాగస్వామ్య సంస్థల ప్రతినిధులతో కూడా ముఖాముఖి సమావేశమై వారి అనుభవాలు, వ్యాపార విస్తరణ అవకాశాలపై చర్చించారు. అలాగే రాష్ట్రంలోని పిడి, డిపిఎం, ఎపిఎంలకు 912 ల్యాప్‌ట్యాప్‌లు అందజేసే కార్యక్రమానికి మంత్రి శ్రీకారం చుట్టారు. సెర్ప్ సిఇఒ కరుణ వాకాటి మాట్లాడుతూ, ప్రతి జిల్లాలో జీవనోపాధి అవకాశాలను స్థానిక వనరులకు అనుగుణంగా విస్తరించాలని, మహిళలకు రుణాలు, మార్కెటింగ్, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార నిర్వహణలో పూర్తి స్థాయి సహకారం అందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో లైవ్లీహుడ్స్ డైరెక్టర్ శివశంకర్ ప్రసాద్, హెచ్ఆర్ డైరెక్టర్ కల్యాణ్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు అసత్యాలతో జనాన్ని నమ్మిస్తున్నారు

- వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి





**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబు అసత్యాలతో జనాన్ని నమ్మిస్తున్నారని, ఆయన చేసేందంతా క్రెడిట్ చోరీ అని వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గొడ్డలి పార్టీ అంటూ మహానాడులో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు ఆరోపణలు చేయడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో మహిళా నేతల సమావేశంలో టిడిపి నేతలు సూపర్ సిక్స్ గురించి అడిగితే చంద్రబాబు సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటున్నారు. ఈ మాటలు వింటుంటే ఈ మధ్య నెల్లూరు వెళ్లినప్పుడు స్టవ్ వెలిగించకుండా చేపల పులుసు వండినట్లే ఉంటుంది. సూపర్ సిక్స్‌లో మొదటి హామీ కూడా పూర్తిగా అమలు చేయకుండా సూపర్ హిట్ అని చెప్పుకుంటున్నారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాల్సి న బాధ్యత పార్టీ మహిళా విభాగంపై ఉంది. ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 ఇస్తామని రాజమండ్రిలో జరిగిన మహానాడులో హామీ ఇచ్చి, ఎన్నికలు జరిగి రెండేళ్లయినా ఇప్పటికీ ఇవ్వలేదు. కూటమి పాలనలో అభివృద్ధి లేదు, జిడిపి లేదు, నేరాలు మాత్రం పెరుగుతున్నాయి. లోకేష్ ఇప్పుడు చంద్రబాబు కంటే ఘోరంగా అబద్దాలు చెప్తున్నారు. ఈ రెండేళ్లలో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండానే ప్రజల్ని మభ్యపెడుతున్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు ఇస్తానంటున్న లోకేష్.. ఆయనకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడు ఇస్తున్న రాజ్యసభ సీట్లు, ఎమ్మెల్సీ సీట్లలో ఇవ్వొచ్చు కదా. కేంద్రం ఎలాగో ఇస్తున్న రిజర్వేషన్ల క్రెడిట్ కొట్టేయాలన్న ఆలోచన తప్ప ఏమీ లేదు. బోత్ ఆర్ నాట్ సేమ్ అంటున్న లోకేష్.. ఒకే ఒక్క నోటిఫికేషన్‌తో లక్షా 30 ఉద్యోగాలు భర్తీ చేసిన ముఖ్యమంత్రి జగన్ అని గుర్తుపెట్టుకోవాలి. కూటమి రెండేళ్ల పాలనలో 20 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేకపోయారు. కాబట్టి ఆయన చెప్పిన బోత్ ఆర్ నాట్ సేమ్ నిజమే. మహిళల కోసం ఎంతో పాటుపడిన జగన్మోహన్ రెడ్డి పనితీరుపై అన్ని స్థాయిలో మహిళలకు పూర్తి స్థాయిలో అవగాహన తీసుకురావాల్సి న బాధ్యత అందరిపైనా ఉంది. మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిట్టడానికే మహానాడు పెట్టారని వరుదు కళ్యాణి ఆరోపించారు. జగన్‌కు ఎదురుగా నిలబడే ధైర్యం తెలుగుదేశం పార్టీ నేతలకు ఉందా అని వరుదు కళ్యాణ్ ప్రశ్నించారు. జగన్‌ను తిట్టేందుకే మహానాడు నిర్వహించినట్లుందని వరుదు కళ్యాణి విమర్శిచారు. తమ బ్రాండ్ సంక్షేమమని, టిడిపి బ్రాండ్ సంక్షోభమని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బోత్ ఆర్ నాట్ సేమ్ అని హామీల పేరుతో మహిళలను మోసం చేశారని వరుదు కళ్యాణి మండిపడ్డారు. మాజీ మంత్రి విడుదల రజని తదితరులు ఈ సమావేశంలో మాట్లాడారు.

# జనసేన సేవా గళం

- జెన్ జి యువత ఆశయాలకు అనుగుణంగా గళం వినిపించడమే లక్ష్యం: జనసేనాని పవన్ కల్యాణ్



**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజిక సామరస్యం బాధ్యతాయుత రాజకీయాలు రాజ్యాంగ విలువల పరిరక్షణ ముఖ్యంగా కీలక నిర్ణయం తీసుకున్నట్లు జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. జనసేన పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. జెన్ జీ యువత ఆశయాలకు అనుగుణంగా గళం వినిపించడమే లక్ష్యంగా సేనా గళం అనే కమిటి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సమకాలీన రాజకీయాల్లో రాజ్యాంగానికి కట్టుబడి అన్ని వర్గాలకు గౌరవం ఇస్తూ దేశ సమగ్రతకు భంగం కలగకుండా వ్యవహరించేలా ఈ కమిటీ పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ముల్లును ముల్లుతోనే తీయాలి. కాపులు తిడితే కాపులతోనే తిట్టించాలి. రెడ్లు, కమ్మలు, విమర్శిస్తే ఆ సామాజిక వర్గాలతోనే ప్రతి విమర్శ చేయించాలి. షెడ్యూల్ కులాల వారు ఆరోపణలు చేస్తే అదే కులాలవారితో ఆరోపణలు చేయించాలి అనే బూర్జువా ధోరణిని తోసిరాజంటూ సేవా గళం పని చేయాలని స్పష్టం చేశారు. జనసేన అభ్యుదయ భావాలతో ముందుకు వెళ్లాలని పాతబడి బూజుపట్టిన విధానాలకు తిలోదకాలు ఇవ్వాలని జనసేనాని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. రాజకీయ పార్టీగా సామాజిక బాధ్యతతో జనసేన పార్టీ ముందుకు వెళ్తూ సేవా గళం ఏర్పాటు చేసినట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో కొందరు వ్యక్తులు తప్పులను వారి వ్యక్తిగత చర్యలుగా కాకుండా, వారు చెందిన కులం, మతం లేదా వర్గాలతో ముడిపెట్టి సామాజిక తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కొందరు కులం, మతం, ప్రాంతీయత వంటి భావావేశాల ముసుగు వేసుకుని దాక్కొనే ప్రయత్నం చేస్తున్నారనీ మండిపడ్డారు. ఇటువంటి రాజకీయ సంస్కృతిని నేటి యువత తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్న వాస్తవాన్ని అందరూ గుర్తించాలి అన్నారు. వ్యక్తిగత తప్పులను వ్యక్తిగత స్థాయిలోనే ప్రశ్నించాలి తప్ప సామాజిక వర్గాలను ఆ వ్యవహారంలోకి లాగకూడదనే స్పష్టమైన విధానాన్ని జనసేన పార్టీ అవలంబిస్తోందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు.

## అమెరికాలోని లూసియానాలో విషాదం

# ముగ్గురు స్నేహితులను కాపాడి ప్రాణాలు కోల్పోయిన తెలుగు యువకుడు

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** అమెరికాలోని లూసియానాలో విషాద ఘటన చోటుచేసుకుంది. అమెరికా లూసియానాలోని టోరోడో పార్క్‌లో ఉన్న సెబాన్ రివర్‌లో సరదాగా స్నేహితులతో ఈత కొట్టేం దుకు కోడూరు అనురూప్‌రెడ్డి వెళ్లారు. ఈతకొట్టే సమయంలో అతనితోపాటు మరో ముగ్గురు స్నేహితులు ఉన్నారు. హఠాత్తుగా ముగ్గురు స్నేహితుల్లో ఒక్కొక్కరు లోతు ప్రదేశంలోకి వెళుతూ రక్షిం చండి అంటూ హాహాకారాలు చేశారు. గమనించిన అనురూప్‌రెడ్డి ఆ ముగ్గురిని ఒక్కొక్కరిని పైకిలాగుతూ ఒడ్డుకు చేర్చారు. అనంతరం అనురూప్‌రెడ్డి పైకి వచ్చే క్రమంలో అనూహ్యంగా చెరువులో ఉన్న ఫిషింగ్ వైరు కాలికి చుట్టుకుంది. పైకి రావడం ఇబ్బందికరంగా మా రింది. అదే సమయంలో నీటి ప్రవాహం పెరగడంతో అనురూప్‌రెడ్డి అందులోనే మృత్యువాతపడ్డాడు. ఒడ్డున ఉన్న స్నేహితులు, అక్క డున్న ఇతర ఈతగాళ్లు రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే జర గాల్సి న నష్టం జరిగింది. అనురూప్‌రెడ్డిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. అప్పటికే అను రూప్ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. టీం ఎయిడ్ అనే స్వచ్ఛంద సంస్థ, ఇండియన్ ఎంబసీ, లూసియానా కాన్సులేట్‌లు సంయుక్త సహకారాలు అందించి, మరో వారంరోజుల్లో అతని మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.



అనురూప్‌రెడ్డి(ఫైల్)

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కవాడిపల్లికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కోడూరు రాజేందర్‌రెడ్డి, దుర్గాభవాని దంపతులకు అనురూప్‌రెడ్డి రెండో సంతానం. మొదటి కుమారుడు అశ్రీత్‌రెడ్డి 2023లో అమెరికా వెళ్లగా, అనురూప్‌రెడ్డి సైతం 2024లో అమెరికాకు వెళ్లారు. యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ కళా శాలలో కంప్యూటర్ సైన్స్ మాస్టర్స్ గ్రాడ్యుయేషన్‌ను గత నెల మేలో పూర్తి చేసిన అనురూప్‌రెడ్డి, స్నేహితులతో కలిసి సరదాగా టోలేడో పార్కులో సేద తీరేందుకు వెళ్లారు. జూన్ నుంచి ఉద్యోగ అన్వేషణ చేయాల్సి న క్రమంలో సరదాగా గడిపే ఉద్దేశంగా క్యాంపింగ్ వెళ్లిన వారు ఇలా విగత జీవిగా మారడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అనురూప్‌రెడ్డిని ఇలా చూస్తామనుకోలేదని అతడి సోదరుడు కన్నీరు పెట్టుకున్నారు. అనురూప్‌రెడ్డికి ఫొటోగ్రఫీ అంటే ఎంతో ఇష్టం. సామాజిక సేవా కార్య క్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనేవాడు. స్నేహితుల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టడం ప్రతి ఒక్కరిని కలచివేస్తుంది.

కుమారుడి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ తల్లిదండ్రులు దుర్గ భవాని, రాజేందర్‌రెడ్డి తీవ్రవిషాదంలో మునిగిపోయారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన వీరి కుటుంబం హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యా పారం చేసేందుకు రెండు దశాబ్దాల క్రితం వచ్చారు. కుటుంబం మొత్తం హైదరాబాద్‌లోనే స్థిరపడ్డారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కవాడిపల్లి గ్రామంలో వారి తల్లిదండ్రులు నివాసం ఉంటున్నారు. కుమారుడి మరణవార్త తెలియడంతో కవాడిపల్లిలోని అనురూప్‌రెడ్డి ఇంటి వద్ద విషాదఛాయలు అలముకున్నాయి.

# ఢిల్లీ ఉగ్రకుట్ర వెనుక షాజాద్‌బట్టి హస్తం

- సోషల్ మీడియా ద్వారా యువతను టెర్రరిజం వైపు మళ్లిస్తున్న వైనం

**హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త:** ఢిల్లీలో వెలుగు చూసిన ఉగ్రదాడుల కుట్ర వెనుక పాకిస్తాన్‌కు చెందిన గజ ఉగ్రవాది షాజా ద్ బట్టి హస్తం వుందని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసుల విచారణలో తేలింది. సోషల్ మీడి యా ద్వారా యువతను బట్టి ఉగ్రవాదం వైపు మళ్లిస్తు న్నట్లు పోలీ సులు గుర్తించారు. శనివారం నాడు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తొమ్మిది మంది పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను అరెస్టు చేయడం తెలిసిందే. వీరిని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. ఈ సందర్భంగా అరెస్టయిన ఉగ్రవాదుల నుంచి హ్యాండ్ గ్రేనేడ్లు, గ్లాక్ పిస్టళ్ల తూటాలు, భారీగా పేలుడు పదార్థాలను జప్తు చేయడం విదితమే. ఢిల్లీలోని ప్రముఖులు నివసించే ప్రాంతాలతో పాటు రక్షణ, పోలీసు బలగాలు వుండే ప్రదేశాలు, ప్రార్థనా స్థలాల వద్ద పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నగా వాటిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు చివరి నిమిషంలో భగ్నం చేయ డంతో పెద్ద ప్రమాదం తప్పింది. కాగా ఈ కుట్ర భగ్నం కావడం వెనుక పాక్‌లో తల దాచుకున్న అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం హస్తం వుండగా దీనిని అమలు చేసేందుకు దుబాయ్, టర్కీ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు సాగించే తన అనుచరుడు సలీం డోలాకు దావూద్ అప్పగించిన విషయాన్ని పోలీసులు రట్టుచేశారు. టర్కీలో వున్న డోలాను అక్కడి పోలీసులు బహిష్కరించగా అతన్ని భారత్‌కు రప్పించిన హోం శాఖ దీనిపై లోతుగా విచారించగా ఢిల్లీ కుట్ర కేసు రట్టయ్యింది. కాగా ఇదే కేసులో ఆదివారం మరికొన్ని విషయాలు వెలుగు చూశాయి. పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన బట్టీ ఈ పేలుళ్లకు సూత్రధారిగా వ్యవహరించి. ఇందుకు అవసరమయ్యే నిధులను సమకూర్చినట్లు పో లీసుల విచారణలో తేలింది. 333 అనే హ్యాండిల్‌తో సోషల్ మీడియా నెట్‌వర్క్‌ను నిర్వహించే బట్టి జమ్మూ కాశ్మీర్‌కు చెందిన యువతను పథ కం ప్రకారం వలవేసి వారిని ఉగ్రవాదం వైపు మళ్లిస్తున్నట్లు తేలింది. బట్టికి పాక్‌లో సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ వుందని పోలీసు లు తేల్చారు. మొదట దొంగగా వున్న ఇతను 2015లో ఉగ్రవాదం వైపు మళ్లి పాక్‌లోని పలు ఉగ్రవాద సంస్థల్లో శిక్షణ పొంది భారత్‌లో విచ్చి నకర కార్యకలాపాలకు శ్రీకారం చుట్టాడని తేలింది. 2015లో దుబాయ్ పారిపోయిన బట్టి అక్కడి నుంచి ఐఎస్ఐ హ్యాండ్లర్లతో నిత్యం టచ్‌లో వుంటున్నట్లు తేలింది. దుబాయ్‌లో పాక్ ఉగ్రవాదులు అబిద్ జాట్, అజ్మల్ గుజ్జర్ సహా పలువురితో మంచి సంబంధాలు కలిగివున్నట్లు పోలీ సులు తేల్చారు.



డబ్బుతో పాటు కీర్తి ప్రతిష్టల ఆశచూపి సోషల్ మీడియా ద్వారా బట్టి జమ్మూ కాశ్మీర్ యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షిస్తున్న ట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒకసారి తనతో టచ్‌లో వచ్చిన వారికి డబ్బులతో పాటు ఆయుధాలు, పేలుడు పదార్థాలు అందిస్తూ భారత్‌లో కుట్రలకు పాల్పడుతున్నట్లు వెల్లడయ్యింది. మహారాష్ట్రలో రెండేళ్ల క్రితం ఇద్దరు ఎన్‌సిపి నేతల హత్య వెనుక బట్టి పేరు తొలిసారిగా వెలుగు చూసింది. పరారీలో వున్న బట్టి అంతు చూస్తామని, అతను ఎక్కడున్నా పట్టుకుం టామని జమ్మూకాశ్మీర్ డిజి నళిన్‌ప్రభాత్ హెచ్చరించడం గమనార్హం.

# కాళేశ్వరంలో భక్తజన సంద్రం

- ముక్తీశ్వర క్షేత్రానికి భారీగా తరలివచ్చిన భక్తులు
- త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు, పితృ తర్పణాలు



**మహాదేవపూర్, మే 31 ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం భక్తజన సంద్రంగా మారింది. సరస్వతి అంత్య పుష్కరాల వేడుకలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా 11వ రోజైన ఆదివారం సెలవు దినం కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు.

గోదావరి, ప్రాణహిత, అంత ర్వాహిని సరస్వతి నదుల కలయిక అయిన త్రివేణి సంగమ తీరం భక్తుల రాకతో కిక్కిరిసిపోయింది. పితృదేవతలకు తర్పణాలు పుష్కర స్నానాల కోసం తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు నదీ తీరానికి చేరుకున్నారు. పవిత్ర త్రివేణి సంగమంలో స్నానాలు ఆచరించి, నదీ మాతకు ప్రత్యేక హారతులు ఇచ్చారు.

అంత్య పుష్క రాల వేళ నదీ స్నానం చేసి పితృదేవతలకు పిండప్రదానాలు చేయడం అత్యంత పుణ్య దాయక మని భక్తుల నమ్మకం. దీంతో తీరం పొడవునా బ్రాహ్మణుల సమక్షంలో భక్తులు తమ పితృ దేవతలకు తర్పణా లు, శ్రాద్ధ కర్మలు భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. పుష్కర స్నానాల అనంతరం భక్తులు కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది.

స్వామివారి ఉచిత దర్శనంతో పాటు శీఘ్ర దర్శనం క్యూ లైన్లు భక్తులతో నిండి పోయాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూ లైన్లలో ఓపికగా వేచి ఉన్నా రు. ఒకే పీఠంపై యమధర్మరాజు, పరమ శివుడు కొలువై ఉన్న ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శిం చుకుంటే యమగండాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లుభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ఈఓ, అర్చకులు, అధికారులు ప్రత్యేకఏర్పాట్లు చేశారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు. స్వామివారికి, అమ్మవారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పుష్కర అర్చనలు నిర్వహించారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. నదీ తీరంలో ప్రమాదాలు జరగకుండా లైఫ్ గార్డులను, జాలర్లను అందుబాటులో ఉంచారు.

## సామాజిక అంశాలపై అవగాహన ఉండాలి



వీరఘట్టం, మే 31 ప్రభాతవార్త :

సామాజిక అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే ధ్యేయంగా పోలీస్ శాఖ కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ఇందులో భాగంగా ఆదివారం మండలంలోని చినగోర గ్రామంలో ఎసఐ షణ్ముఖరావు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. అందరూ తప్పనిసరిగా రహదారి నిబంధనలను పాటించి తీరాలన్నారు. మితిమీరిన వేగం, అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదాల గురించి ప్రజలను అప్రమత్తం చేశారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది ప్రాణ రక్షణ కవచమని ఎస్సై ప్రజలకు వివరించారు. ప్రమాద సమయంలో తలకు తగిలే గాయాల నుండి హెల్మెట్ ఎలా కాపాడుతుందో తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, దీనివల్ల ముఖ్యంగా ఆడపిల్లల ఆరోగ్యం మరియు భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో గ్రామస్తులకు వివరించారు. పిల్లలకు చదువు చెప్పించాల్సిన బాధ్యతను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల గురించి అవగాహనతో పాటు, అపరిచిత వ్యక్తులకు ఓటిపిలు చెప్పకూడదని, నకిలీ లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వారికి తెలియజేసారు. యువత వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, గ్రామంలో ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా లేదా వాడినా వెంటనే సమాచారం అందించాలని ఎస్సై షణ్ముఖరావు కోరారు.

## కొత్త రోడ్డు భూ సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు

### -వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



ఆమదాలవలస, మే 31 ప్రభాతవార్త :

ఆమదాలవలస మండలం అక్కివరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కొత్త రోడ్డు భూ సమస్యలకు పరిష్కార మార్గం లభించేందుకు అవకాశం ప్రభుత్వం నుంచి కల్పించబడిందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయుసీ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కొత్తరోడ్డు ప్రాంతంలోని తోటాడ రెవెన్యూ గ్రామం మహాసాహెబ్ పేట పరిధిలోని సర్వే నెంబర్ 121 భూ సమస్య పరిష్కార దిశగా చారిత్రాత్మక పరిణామం చోటు చేసుకుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు కూడా పూర్తి స్థాయి భూ సర్వే జరగని ఈ ప్రాంత రైతుల సమస్యను అత్యంత చిత్తశుద్ధితో అధ్యయనం చేసి పరిష్కారం దిశగా నడిపించడం జరిగిందన్నారు. భూములపై స్పష్టత లేకపోవడం వల్ల వేలాది కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, భూ హక్కులు, నిర్మాణ అనుమతులు, విద్యుత్ కనెక్షన్లు వంటి ప్రాథమిక అంశాల్లో కూడా ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. ఎన్నికల ముందు కొత్తరోడ్డు ప్రాంతానికి వెళ్లిన రైతులు, స్థానిక పెద్దలు కలిసి తమ భూ సమస్యను వివరించారని, సమస్యను తెలుసుకొని ఈ భూములు వాస్తవానికి 'జిరాయితీ భూములు' అని గుర్తించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి భూముల అసలు స్వరూపాన్ని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సర్వే నెంబర్ 121లో రిమార్క్ కాలమ్‌లో ఎన్ టి ఓ నమోదై ఉండటంతో దశాబ్దాలుగా సబ్ డివిజన్ జరగలేదని తెలుసుకొని రైతులు, బుక్తా మరియు బావాజీ వర్గాల మధ్య సెటిల్మెంట్ పూర్తి కాకపోవడం వల్ల అప్పట్లో ఈ భూములను ఆ విధంగా నమోదు చేశారని స్పష్టమైన ఆధారాలతో అధికారులకు వివరించడం జరిగిందన్నారు.

## ఉద్యోగ విరమణ అభినందన సభలో అప్పలనాయుడు

సంతకవిటి, మే 31 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు ఆదివారం రాజాం శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపంలో ఉద్యోగ విరమణ అభినందన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులుగా పదవి విరమణ పొందిన ఉరిటి రామలింగేశ్వరరావు దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి మహా అదృష్టమైనదని అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో చేరి తన సర్వీసు అంతా దిగ్విజయంగా నిరాటంకంగా, నిష్కళంగా ఎక్కడా మచ్చలేకుండా సేవలు అందించారని అన్నారు. నిగర్వి, స్నేహశీలి, సేవాభావం కలిగిన ఉపాధ్యాయులని మంచితనంగా ఈరోజు వరకు మాట పడకుండ సర్వీసు అంతా పూర్తి చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతకవిటి మండల పీఏసీఎస్ చైర్మన్ చెలికాని మహేష్, మండల సీనియర్ నాయకులు మొయ్య నారాయణప్పుడు, సమతం శ్రీనివాస్, కైలాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిదేవుని ఆలయంలో సూర్య నమస్కారములు



సంతబొమ్మాళి, మే 31 ప్రభాతవార్త :

సంతబొమ్మాళి గ్రామంలో వెలసియున్న శ్రీ ఆదిదేవుని ఆలయ ప్రాంగణంలో ఆదివారం సూర్య నమస్కారములు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు సుసరాపు శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో దినేష్ కుమార్‌చే సూర్య నమస్కారములు, సూర్య హోమములు నిర్వహించారు. అధిక జేష్ఠ శుద్ధ పౌర్ణమి సందర్భంగా స్వామి వారిని వందలాది మంది భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సూర్య హోమంలో పాల్గొన్న భక్తులకు సూర్య మారుతి సేవా సంఘం అధ్యక్షులు పప్పు రాజు స్వామి ఆధ్వర్యంలో సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మెగా డీఎస్సీపై విష ప్రచారాన్ని మానుకోవాలి

సీతంపేట, మే 31 ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రకటించిన విధంగానే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని వీటిని వైసీపీ ప్రభుత్వం ఓర్వలేక విష ప్రచారం చేస్తుందని టిడిపి ఇన్‌చార్జ్ పడాల భూదేవి ఆరోపించారు. ఇప్పటికే ఏడాది పూర్తయ్యి లక్షలాది మంది పరీక్షలు రాశారని ఏ ఒక్క అభ్యర్థి కూడా అక్రమాలు జరిగాయని ఆరోపించలేదని వైసీపీ ప్రభుత్వం మాత్రం విష ప్రచారం చేస్తుందని అన్నారు. ఫలితాలు పట్ల అభ్యర్థులందరూ సంతృప్తిగా ఉన్నారని మెగా డీఎస్సీకి సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించకపోతే సబ్‌స్టేషన్ ముట్టడి




సీతంపేట, మే 31 ప్రభాతవార్త :

గిరిజన గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీతంపేట ఆదివాసి జేఏసీ అధ్యక్షులు బిడ్డిక శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగుతుండటంపై జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో తరచూ విద్యుత్ అంతరాయాలు, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న తీగలు, తక్కువ వోల్టేజ్ సమస్యల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు, రైతులు, సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే సీతంపేట సబ్‌స్టేషన్‌ను ముట్టడి చేసి భారీ ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గిరిజన గ్రామాల ప్రజలు, యువకులు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బి.ఉమామహేశ్వరరావు, భాస్కరరావు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## హైబ్రిడ్ మహానాడును విజయవంతం చేసిన వంశీకృష్ణకు ఘన సన్మానం

### - ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చేతుల మీదుగా సత్కారం

రణస్థలం, మే 31, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఈ నెల 27, 28 తేదీలలో క్లస్టర్ల వారీగా నిర్వహించిన 'హైబ్రిడ్ మహానాడు' కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను రణస్థలం మండలం క్లస్టర్-06 ఇంచార్జ్ దన్నాన వంశీకృష్ణకు ఘన సన్మానం జరిగింది. ఆదివారం రణస్థలం మండల కేంద్రంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు వంశీకృష్ణను శాలువాతో సత్కరించి, అభినందించారు. పార్టీ పిలుపు మేరకు క్లస్టర్ పరిధిలో శ్రేణులను సమన్వయం చేస్తూ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వంశీకృష్ణ పోషించిన పాత్ర అభినందనీయమని ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. కార్యక్రమంలో రణస్థలం మండల పార్టీ అధ్యక్షులు లంక శ్యామ్, నాయకులు కలిశెట్టి సూర్యనారాయణ, కనకారావు, సూర్యనారాయణ, పిషిణి హరికృష్ణ, మండల రామునాయుడు పాల్గొన్నారు.

## జె.ఆర్.పురం జడ్పీ హైస్కూల్‌లో 'రజతోత్సవ' వేడుకలు!

రణస్థలం, మే 31 ప్రభాతవార్త :



మండల కేంద్రం రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల రజతోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. 2001వ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులంతా ఒకచోటికి చేరి, తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వపు పీఈటీలు లక్ష్మణరావు మాస్టర్, సూరిబాబు మాస్టర్ హాజరై విద్యార్థులను అభినందించారు. నాటి రోజుల్లో పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన దివంగత ప్రధానోపాధ్యాయులు కీర్తిశేషులు తేనెల మంగయ్య మాస్టర్ సేవలను ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, గురువులు స్మరించుకున్నారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, సమాజసేవలో భాగస్వామ్యం కావాలని సంకల్పంతో ఈ బ్యాచ్ విద్యార్థులంతా కలిసి 'ఫ్రెండ్స్ ఫర్ ఎవర' అనే సేవా సొసైటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ సొసైటీ ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తామని ప్రకటించారు. అలాగే తమ బ్యాచ్‌కు చెందిన ఏ కుటుంబానికైనా కష్టం వస్తే ఆసరాగా ఉంటామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. సమావేశం అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆటపాటలతో, ఉత్సాహభరితమైన వాతావరణంలో ఈ రజతోత్సవ వేడుకలు ముగిశాయి.

## నేడు సౌత్ కోస్ట్ రైల్వే జోన్ సరిహద్దు ప్రారంభం

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు రాక



ఇచ్ఛాపురం, మే 31 ప్రభాతవార్త :

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారం అయ్యే వేళ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఇతర ప్రముఖుల సమక్షంలో 'సౌత్ కోస్ట్ రైల్వే జోన' సరిహద్దు ప్రారంభం చారిత్రాత్మక కార్యక్రమ మహోత్సవం జరగనుంది. ఇచ్ఛాపురం నియోజకవర్గ సరిహద్దు ఒడిశా బోర్డర్‌లో స్వాగతం ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 8:30 గంటలకు నేషనల్ హైవే వద్ద గల స్కై డ్రాప్ వాటర్ ప్లాంట్ వద్దకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ చేరుకోగలరని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం నుండి ఆదేశాలు అందాయి. ఉదయం 8:30కి స్కై డ్రాప్ వాటర్ ప్లాంట్ వద్దనుండి అమీన్ సాహెబ్ పేట బార్డర్ (నేషనల్ హైవే మీదుగా) చేరుకుని, ఎల్ మార్క్స్ థియేటర్ వద్ద శిలాఫలక ఆవిష్కరణ చేపడతారు. అక్కడ నుంచి అందరూ కలిసి 22వ వార్డుకు సైకిల్ పై వెళ్తారు. 22వ వార్డులో లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ చేపడతారు. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో రైల్వే జోన్ మంజూరు ప్రత్యేక కృతజ్ఞతా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో పలాసకు పయనమవుతారు. ఉత్తరాంధ్ర మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు ఫలితంగా, ఇచ్ఛాపురం వరకు అన్ని స్టేషన్లను ఈ జోన్‌లో కలపడం గర్వకారణమని అన్నారు. ఈ చారిత్రాత్మక విజయోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

## మైక్రోసాఫ్ట్ కాంక్లేవ్‌కు జోహార్ ఖాన్




ఇచ్ఛాపురం, మే 31 ప్రభాతవార్త :

జ్ఞానభారతి సి బి ఎస్ ఈ సీనియర్ సెకండరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మైక్రోసాఫ్ట్ హైబ్రిడ్ లెర్నింగ్ సెంటర్, టెక్ అవంట్ గార్డె కార్టర్ బ్లాంచే, మై హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. బెంగళూరులో నిర్వహించిన జెన్ ఫోరం ఎడ్-కంక్లేవ్-2026 సదస్సుకు జాతీయ ఆఫీస్ బేరర్‌గా పాఠశాల కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వహణాధికారి జోహార్‌ఖాన్ హాజరయ్యారు. జమ్ ఏ ఐ ఇతివృత్తంతో ఈ సదస్సు నిర్వహించారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 అమలు, హైబ్రిడ్ లెర్నింగ్, విద్యలో కృత్రిమ మేధస్సు, డిజిటల్ లిటరసీ, ఫైనాన్షియల్ డిజిటల్ లిటరసీ, కౌమార దశ విద్యార్థుల ఆరోగ్యం తదితర అంశాలపై ప్రముఖులైన వక్తలు ప్రసంగించారు. రానున్న నూతన సాంకేతిక విప్లవంతో కూడిన యుగానికి అనుగుణంగా విద్యార్థులను పూర్తిస్థాయిలో సిద్ధం చేసేందుకు జి 20 దేశాలలో హైబ్రిడ్ లెర్నింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు ప్రత్యేకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా భారతదేశంలో 986 జిల్లాల్లో ప్రతీ జిల్లాకు సీబీఎసఈ పాఠశాలలను ఎంపిక చేశారు. మైక్రోసాఫ్ట్ గ్లోబల్ ట్రైనర్ అయిన 'మైక్రోసాఫ్ట్ టాగ్ కార్టే బ్లాంచ్ హైబ్రిడ్ లెర్నింగ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేశారు. అందులో భారతదేశంలో 50 సి బి ఎస్ ఈ పైలట్ పాఠశాలల్లో ఈ లెర్నింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయగా అందులో జ్ఞాన భారతి పాఠశాల కూడా ఒకటిగా ఎంపిక కాబడిందని జోహార్ ఖాన్ చెప్పారు.

## మెగా డీ.ఎస్సీపై అసత్య ప్రచారాలు తగదు

కోటబొమ్మాళి, మే 31 ప్రభాతవార్త:



మెగా డీఎస్సీపై వైకాపా అసత్య ప్రచారాలు చేయడం తగదని మండలం దంత గ్రామానికి చెందిన టిడిపి నేత చల్ల సింహాచలం అన్నారు. ఆయన ఆదివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని చేపట్టి, వేలాది మంది నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని ఆయన పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని వారు, నేడు పారదర్శకంగా ఉద్యోగాలు భర్తీ చేసిన కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని, ఏనాడు ఉద్యోగాల గురించి పట్టించుకోని వైసీపీ నేతలు, నేడు మెగా డీఎస్సీపై అవాస్తవ ఆరోపణలు చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తి చేశామని, నిరుద్యోగులు ఈ అపోహలను, అవాస్తవ ప్రచారాలను నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ ను అంచలంచలుగా, ఎన్ని అవంతరాలు అవాంతరాలు ఎదురొచ్చిన అధిగమించి నెరవేర్చడం ఆశామాషి కాదని ఆయన అన్నారు. జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలి తప్ప లేని తప్పులను ఎత్తిచూపడం సరికాదని సింహాచలం హితవు పలికారు.

## ఉత్తరాంధ్ర చిరకాల స్వప్నం సాకారం.. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో అభివృద్ధికి నూతన శకం

### - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

### - నేటి నుంచి అధికారికంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు



కోటబొమ్మాళి, మే 31, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల ఆకాంక్ష, మూడు తరాల పోరాటాల ఫలితంగా విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ నేటి నుంచి అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించనుండటం చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఇది కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో సువర్ణ అధ్యాయానికి నాంది పలికే మైలురాయని ఆయన అభివర్ణించారు. దీర్ఘకాలంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు చేసిన నిరంతర ఉద్యమాలకు ఇది విజయ చిహ్నమని మంత్రి తెలిపారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని 'డబుల్ ఇంజన్ సర్కార్' కృషి వల్లే ఈ మహత్తర లక్ష్యం సాకారమైందన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో రైల్వే జోన్ అంశాన్ని చేర్చేందుకు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీల పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.

### ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధికి కొత్త దిశ

దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో పరిపాలనా వికేంద్రీకరణకు బలమైన పునాది పడటమే కాకుండా, రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణ, కొత్త ప్రాజెక్టుల అమలు, సరకు రవాణా సామర్థ్యాల పెంపు, పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణకు విస్తృత అవకాశాలు ఏర్పడనున్నాయని మంత్రి వివరించారు. విశాఖపట్నాన్ని దేశంలోని ప్రముఖ రవాణా, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దే ప్రక్రియలో ఈ జోన్ కీలక పాత్ర పోషించనుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో విశాఖపట్నంలో ప్రత్యేక రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో విశాఖ కేంద్రంగా బుల్లెట్ రైలు ప్రాజెక్టు రూపుదిద్దుకునే అవకాశాలపై కేంద్ర రైల్వే శాఖ చేసిన ప్రకటన ఉత్తరాంధ్ర ప్రజల్లో కొత్త ఆశలను నింపిందన్నారు.

### ఎర్రన్నాయుడు కలకు నేడు రూపం

దక్షిణ కోస్తా రైల్వే జోన్ సాధన వెనుక దివంగత మహానేత కింజరాపు ఎర్రన్నాయుడు చేసిన పోరాటం చిరస్మరణీయమని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. విశాఖపట్నం కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో పలుమార్లు గళమెత్తిన ఎర్రన్నాయుడు, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది అత్యవసరమని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని అన్నారు. రైల్వే మౌలిక వసతుల విస్తరణ, కొత్త రైళ్ల మంజూరు, ఉపాధి అవకాశాల పెంపు కోసం ఆయన చేసిన కృషి ఉత్తరాంధ్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షను జాతీయ స్థాయిలో ప్రతిధ్వనింపజేసిన ఎర్రన్నాయుడు కల నేడు సాకారం కావడం గర్వకారణమని మంత్రి తెలిపారు.

### తెలుగు ప్రజల తరపున కృతజ్ఞతలు

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరికను నెరవేర్చి దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు కార్యరూపం దాల్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లకు తెలుగు ప్రజల తరపున మంత్రి అచ్చెన్నాయుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం ఉత్తరాంధ్ర అభివృద్ధికి నూతన యుగానికి నాంది. ఇది ప్రాంతీయ ఆకాంక్షల విజయమే కాకుండా, సమగ్ర అభివృద్ధి దిశగా భారత రైల్వే చరిత్రలో నిలిచిపోయే ఘట్టం" అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## విద్యుత్ స్తంభం నుండి జారిపడిన జేఎలఎం సోమేష్

వీరఘట్టం, మే 30 ప్రభాతవార్త :

తెట్టంగిలో విద్యుత్ పనులు చేపడుతుండగా జేఎలఎం సోమేష్ విద్యుత్ స్తంభంపై నుంచి జారి రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈయనను హుటాహుటిన శ్రీకాకుళంకు తరలించారు. శ్రీకాకుళం కిమ్స్‌లో ప్రాణాపాయ పరిస్థితిలో ప్రస్తుతం కొట్టుమిట్టాడుతున్నాడు. పరిస్థితి విషమించడంతో ఆపరేషన్ చేస్తే గాని ఏమీ చెప్పలేమని వైద్యులు చెబుతున్నారని ఎఇ సోమేశ్వరరావు విలేకరులకు తెలిపారు.

## కలెక్టరేట్‌లో నేడు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

వీరఘట్టం, మే 31 ప్రభాతవార్త :



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్‌లో ప్రత్యేకంగా సెల్‌ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించిన సమాచారం తెలుసుకొనుటకు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

## ఐదు ఇసుక ట్రాక్టర్లు సీజ్

వీరఘట్టం, మే 31 ప్రభాతవార్త :

మండలంలోని అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను ఆదివారం పట్టుకొని సీజ్ చేసినట్లు తహాశీల్దార్ ఏ.సాయి కామేశ్వరరావు విలేకరులకు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు అప్పచెప్పినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక



### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి

శ్రీకాకుళం, మే 31 ప్రభాతవార్త :

నేడు (సోమవారం) ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ జిల్లా పరిషత్‌లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నేరుగాపై కార్యక్రమములో లేదా ఆన్లైన్‌లో మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారుల అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఒత్తిడి లేని సమాజం - ఆరోగ్యకరమైన శ్రీకాకుళం

శ్రీకాకుళం, మే 31 ప్రభాతవార్త :



ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని దూరం చేసి, ప్రజల్లో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతను పెంపొందించడమే లక్ష్యంగా శ్రీకాకుళం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న 'సుదర్శన క్రియ' ఉచిత శిక్షణా శిబిరాలకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. ఇందులో భాగంగా శనివారం శ్రీకాకుళం నగర పరిధిలోని గుజరాతిపేట 'మహాలక్ష్మి కళ్యాణ మండపం' మరియు పీఎన్ కాలనీ 'సెంట్రల్ స్కూల' ఆవరణలలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణా శిబిరాలకు స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ హాజరయ్యారు. ఎమ్మెల్యే సమక్షంలో జరిగిన ఈ శిబిరాలకు స్థానిక మహిళలు, యువత, పెద్దలు అత్యంత భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా శిక్షణా శిబిరాల్లో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడి, ఆందోళనలను నియంత్రించడంలో శ్వాస సుదర్శన క్రియ ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. శ్వాసపై నియంత్రణ సాధించడం ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్యం పెరగడమే కాకుండా, రోగనిరోధక శక్తి పెంపొందుతుందని, నిరంతర సాధన ద్వారా ఒత్తిడి లేని ఆనందమయమైన జీవితాన్ని గడపవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు, స్థానిక కాలనీ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో పత్రాలు లేని వాహనాలు సీజ్

శ్రీకాకుళం, మే 31 ప్రభాతవార్త :



శ్రీకాకుళం పట్టణ పరిధిలోని పెద్ద రెల్లి వీధిలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు గంజాయి, మద్యం, ఇతర అనధికార పేలుడు పదార్థాలు అక్రమ నిల్వలు, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా పెంచాలని ఉద్దేశ్యంతో శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం శ్రీకాకుళం రెండవ పట్టణ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలో గల పోలీసులు పాల్గొని ఆ ప్రాంతంలోని ఇళ్లు, వీధులు, ఖాళీ స్థలాలు ,మరియు పార్కింగ్ ప్రాంతాలను తనిఖీ చేయడంతో పాటు కొత్త,అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను పరిశీలించారు. గంజాయి, మద్యం అక్రమ నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు.వాహనాల రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, ఇతర పత్రాలు మరియు ఇతర అవసరమైన రికార్డులను తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు, రికార్డులు 10 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేశారు. సంబంధిత వాహన యజమానులకు అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించడంతో పాటు మోటారు వాహనాల చట్టం ప్రకారం తదుపరి చర్యలు చేపట్టబడతామని తెలిపారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి



### రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

శ్రీకాకుళం, మే 31 ప్రభాతవార్త :

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి, నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, సత్ప్రవర్తనతో నడుచుకోవాలని జిల్లాలో గల రౌడీ షీటర్లుకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీసుల సూచనలు, ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఆదివారం పలు పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లుకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లా పట్టణ కేంద్రంగా పట్టణ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీసు స్టేషన్లుతో పాటు జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, చెడు నడతగలవారిని పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి నేరాలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, ఘర్షణలకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో మెలగాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

సంతబొమ్మాళి, మే 31 ప్రభాతవార్త :

మూలపేట గ్రామానికి చెందిన దారపు రాజు (27) అనే వివాహితుడు రోడ్డు ప్రమాదంలో ఆదివారం మృతి చెందాడు. వివరాల్లోకెళ్తే మండలం మూలపేట గ్రామానికి చెందిన దారపు రాజుకు కోటబొమ్మాళి గ్రామానికి చెందిన దీపికతో మే 10వ తేదీన వివాహం జరిగింది. కోటబొమ్మాళి లో తన అత్తారింటికి భార్య దీపికతో కలిసి ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెళ్లారు. తిరిగి ద్విచక్ర వాహనం మీద స్వగ్రామం మూలపేట రావడానికి బయలుదేరగా సవర పేట జంక్షన్ వద్ద విద్యుత్ స్తంభానికి ఢీకొని అక్కడికక్కడే రాజు మృతి చెందాడు. ఇప్పుడే వెళ్లిన భర్త మరణ వార్త విని భార్య దీపిక కన్నీరు మున్నీరుగా ఏడ్చింది. ఇరు కుటుంబాలు, బంధువులు, గ్రామస్తుల్లో విషాదఛాయలు నెలకొన్నాయి.మృతదేహాన్ని కోటబొమ్మాళి సామాజిక ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఎస్సై వై. సింహాచలం కేసు నమోదు చేశారు.

# మనసు స్థిరంగా..



మనలో చాలామందికి ఒక్కరే ఉండాలంటే బోరింగ్. చేతిలో ఫోన్.. లేకుంటే ఎవరో ఒకరు తమతో మాట్లాడుతూ ఉండాలనీ, కబుర్లు చెబుతూ ఉండాలనీ అనుకుంటుంటారు. మీరూ అలానే ఆలోచిస్తున్నారా! ఇంటిపని, ఉద్యోగం.. ఏ పనులైనా సరే పరిపూర్ణంగా చేయాలంటే ఏకాంతం, పనిపై శ్రద్ధ ఉండాలి. ఇక ఈ డిజటల్ యుగంలో మన దృష్టిని మరల్చే సాధనలే ఎక్కువ. మరి వీటన్నింటినీ జయించాలంటే మనసు స్థిరంగా ఉంచుకోవాల్సిందే. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా పరిశోధన ప్రకారం సృజనాత్మకంగా ఆలోచించేవాళ్లు ఒంటరిగా ఉన్నా బోర్‌గా ఫీలవకుండా, తమ ఆలోచనలపైనే దృష్టి పెడతారట. కొత్తగా ఏం చేద్దాం అని ఆలోచిస్తుంటారు. అందుకే కొవిడ్ సమయంలో పరిస్థితులు ఎక్కువమందికి ఒత్తిడి కలిగిస్తే.. వీళ్లు మాత్రం ఏ ఇబ్బందీ లేకుండా ఉండగలిగారట. ఈ టెక్ ప్రపంచంలో మనతో మనం సమయం గడపగలిగి, ఆలోచనలపై దృష్టి పెట్టగలిగితే అనుకున్న లక్ష్యాలను తేలిగ్గా సాధించగలం.

'చంద్రమా మనసో జాతః... చక్ష్యో సూర్యో అజాయ
ముఖాదింద్ర శ్చాగ్నిశ్చ ప్రాణాద్వాయు రజాయత...“

అని పురుష సూక్తం చెబుతోంది. చంద్రుడు మనఃకారకుడు. మనస్సుని ప్రచోదనం చేస్తాడు ఆబాల గోపాలానికి. నవగ్రహాలలో రెండవ వాడైన ఈ చంద్రుడిని **'చంద్రారిష్టేతు సంప్రాప్తే చంద్ర పూజాం చ కారయేత్‌చంద్ర ధ్యానం ప్రవక్ష్యామి మనఃపీడోప శాంతయే'** అని ధ్యానమంత్రంతో పూజిస్తారు జనులు. ఇందులోనూ ఆఖరున చెప్పింది మనఃపీడోప శాంతయే' అనే!!. ఆయన భాగ్యం కలిగితే తొలగిపోయేవి ఆ బాధలే. మనస్సు బాగుంటే మిగతా వన్నీ బాగుంటాయి ఎవరికయినా! అందుకు గదండీ అంబికాపతి నెత్తినపెట్టుకుంది ఈ మహాను భావుడినీ. ఆయనను చూస్తే మనకే గాదూ,

## చల్లని వెన్నెలలో..



మల్లె తదితర పుష్ప జాతులకు కూడా జీవం పుట్టుకొస్తుందట.. తెల్ల వారుజామున ఆయన వెడలిపోతే అవి కూడా వడలి/ వాడిపోతాయట. అంతటి మహత్తుంది ఈ చంద్రుడిలో..!! ప్రతిరోజూ సాయంత్రం వేళ ఈయనను చూసి పిల్లా/జల్లా, గొడ్డూ/ గోదా ఆనందిస్తాయన్న భావనతో పార్వతమ్మ శాపానికి విరుగుడుగా పౌరాణికులు ఓ మంత్రరాజాన్ని భూలోకవాసులకు అందించారు.. **(సింహః ప్రసేన మవధీః, సింహో జాంబవతా హతః, సుకుమారక మారోధీః, స్తవహ్యేషశ్యమంతకః).** ఈ కథ వినాయక చవితి పర్వదినం నాటిలోనిది. నెలకొక నూలు పోగు ఇస్తే ( నెలపొడుపు నాడు) తృప్తి చెందే ఈ చంద్రయ్య గురించి ఎంత రాసుకున్నా... ఆయన చల్లటి వెన్నెల ముందు దిగదుడుపే! అప్పటిలో విజయా బ్యానరులో వచ్చిన సినిమాలో ప్రత్యేకంగా చంద్రుడి బ్యాక్ గ్రౌండ్‌లో... వెన్నెల వెలుగుల్లో వచ్చిన నాయికా/ నాయకుల ప్రణయగీతాలు... ఎంత మంది మదిలో చిరస్థాయిగా లేవు చెప్పండి ఇవాల్టికీ!!! అందునా వసంత, గ్రీష్మ ఋతువుల కాలం.. సాయంత్రం వేళ పండు వెన్నెల ఆవహించిన చంద్రుడిని చూస్తే ఎంతటి కఠినాత్ముడి కయినా మనస్సు ప్రచోదనమే అవుతుంది.. చూసే కన్నుండాలే కానీ ఎన్ని అద్భుతాలు మనముందు ఆవిష్కృతం కావు చెప్పండి... కాకపోతే ఉరుకుల పరుగుల జీవనాన్ని కాస్సేపు వదిలిపెడితేనే ఇలాంటివి దగ్గరవుతాయి... ఇది నిజం...ధన్యోహం.

- సత్యనారాయణ శర్మ, శిరసనగండ్ల

## తదేకంగా సిస్టమ్‌ని చూస్తే..

ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయడం ఆరోగ్యానికి మంచిదంటుంటారు విన్నారా? కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసరమైతే తప్ప సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీచూసీ సాయంత్రానికి కళ్లు లాగడం, మంటలు వగైరా చూడరంటే నమ్మండి! అయితే **20-20-20** సూత్రాన్ని పాటించేయండి. అసలు కళ్లార్పుతున్నారా.. గమనించుకోండి. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు



సాధారణంగానే కళ్లు ఆర్పడం మరచి పోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతీ దొరుకుతుంది. సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే! తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేకపోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చిన ప్పుడుతెగ ఇబ్బంది పడతాం కదా! నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది. ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతో పాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి. సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలావరకూ వాటిపై భారం తగ్గుతుంది. □

## ఆరోగ్యానికి రక్షణగా అరగంట సైక్లింగ్ !



అందంగా, ఆరోగ్యంగా, నాజూగ్గా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడమూ ముఖ్యమే! ఈ విషయానికొస్తే.. సైక్లింగ్ చక్కటి వ్యాయామం అంటున్నారు నిపుణులు. రోజూ సైకిల్ తొక్కడ ద్వారా అన్ని శరీర భాగాలకు వ్యాయామం అంది త్వరగా బరువు తగ్గడంతో పాటు ఆరోగ్యపరంగా మరెన్నో ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు. సైక్లింగ్ ద్వారా గుండె సంబంధిత కండరాలకు చక్కటి వ్యాయామం అందుతుంది. వేగంగా సైకిల్ తొక్కేటప్పుడు కాళ్లకు అవసరమయ్యే శక్తిని అందించడానికి గుండె మరింత వేగంగా కొట్టుకుంటుంది. ఫలితంగా ఎక్కువ మొత్తంలో క్యాలరీలు ఖర్చువుతాయి. రోజూ 30 నిమిషాల పాటు సైకిల్ తొకనకడం వల్ల దాదాపు 75 నుంచి 670 అదనపు క్యాలరీలు ఖర్చువుతాయట!. సైకిల్ తొక్కడం వల్ల శరీర భాగాలకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది.



క్రమం తప్పకుండా సైకిల్ తొక్కే వారిలో రొమ్ముక్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు పలు అధ్యయనాల్లో రుజువైంది. సైకిల్ తొక్కేటప్పుడు శరీరంలోని ప్రధాన కండరాలన్నీ కలిసి పని చేస్తాయి కాబట్టి కండరాల సామ ర్థ్యాన్ని పెంచడానికి ఇదొక చక్కని వ్యాయామంగా ఉపకరిస్తుంది. రోజూ సైకిల్ తొక్కడం వల్ల కీళ్ల కదలికల్లో ఫ్లెక్సిబిలిటీ పెరుగుతుంది. అందుకే ఆస్టియోపొరోసిస్, కీళ్ల సంబంధిత సమస్యలతో బాధపడే వారినిసైకిల్ తొక్కమని వైద్యులు సూచిస్తారు. ఒత్తిడి, డిప్రెషన్.. వంటి మానసిక సమస్యల నుంచి బయటపడాలంటే రోజూ అరగంట సైకిల్ తొక్కాల్సిందే! □

## జెల్ మాస్క్‌తో సరి!



**అలసిపోయిన ముఖం తిరిగి జీవం పుంజుకోవాలంటే తగిన పోషణ అందించాల్సిందే! అది చిటికెలో పూర్తవుతుందని 'మాస్క్'ను ఆశ్రయిస్తుంటాం.**

ఆ ఖర్చు తగ్గిస్తూ ఇంట్లోనే కొన్నింటిని ప్రయత్నించొచ్చని తెలుసా? అవేంటంటే. ● ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్యానికి మేలని అవిసెలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకునేవారు ఎక్కువే. అయితే ఇవి అందానికీ చేసే మేలెంతో. రెండు కప్పుల నీటికి పావుకప్పు అవి సెలను చేర్చి మరిగించండి. జెల్‌లా అయ్యాక దింపేసి చల్లార నివ్వాలి. జెల్‌ని వడకట్టి, ముఖానికి పట్టించాలి. 20 నిమిషాల య్యాక చల్లని నీటితో కడిగేస్తే సరి. ఇది చర్మానికి తేమను అందించడమే కాదు, ముడతలు, గీతలనూ దరిచేరనీయదు. కొల్లాజెన్ ఉత్పత్తినీ పెంచుతుంది. ఈ జెల్‌ని ఒకసారి చేసుకొని ఫ్రిజ్‌లో పెట్టుకుంటే నెలరోజులు ఉంటుంది. ● స్పూను కలబంద గుజ్జుకు రెండు టేబుల్ స్పూన్ల మిల్క్ క్రీమ్. చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్ర మాన్ని ముఖానికి పట్టించి, అరగంటయ్యాక గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఈ మాస్క్ చర్మానికి పోషణనివ్వడంతోపాటు ఆరోగ్యంగా కనిపించేలానూ చేస్తుంది. అలర్జీలు, ఎరుపెక్కడం నుంచీ కాపాడుతుంది. ● 30 దాటాయో లేదో చర్మం నిర్జీవంగా మారడం, చర్మరంధ్రాలు పెద్దవిగా కనిపించడం సహజమే కదూ! అవి తగ్గి, యవ్వనవంతమైన లుక్ కావాలంటే.. గుడ్డ తెల్లసొనకు రెండు టేబుల్ స్పూన్ల తేనె కలిపి, బాగా గిలకొట్టాలి. ఆపై ముఖానికి వేసి, పావుగంటయ్యాక కడిగేస్తేసరి. □

## ఉత్సాహా రెడ్ రోవర్ ఆట

పిల్లలు రెండు బృందాలుగా ఏర్పడాలి. ఒకరి చేతులు ఒకరు పట్టుకుని వరుసలో నిలబడాలి. వారికి ఎదురుగా రెండో బృందమూ



అలానే నిల్చోవాలి. అయితే రెండింటి మధ్య 20 అడుగులు దూరం ఉండాలి. మొదటి టీమ్ నుంచి ఎవరో ఒక 'రెడ్ రోవర్ రెడ్ రోవర్ లెట్ రామ్ (ఏదో ఒక పేరు) ఓవర్' అని అరవాలి. పిలిచిన వ్యక్తి వచ్చి రెండో టీమ్‌లో చేతుల జతను విడగొట్టాలి. అలా వాళ్లు ఆ చైన్‌ను బ్రేక్ చేయగలిగితే ఓడిపోయిన టీమ్ నుంచి ఒకర్నివాళ్ల గ్రూపులోకి తెచ్చుకోవచ్చు. అలా చేయలేకపోతే వాళ్లే ఆ గ్రూపులో చేరాల్సి ఉంటుంది. అలా చివరికి ఒకరు మిగిలేదాకా ఆడుకుంటూ ఉండాలి. ఈ ఆట పిల్లల్లో ఉత్సాహాన్నీ ఐకమత్యాన్నీ పెంచుతుంది. □



# 'తాతయ్య కృష్ణ నాకు దేవుడితో సమానం'

## 'శ్రీనివాస మంగాపురం' ఈవెంట్‌లో హీరో జయకృష్ణ ఘట్టమనేని




'ఆర్‌ఎక్స్ 100', 'మంగళవారం' వంటి విభిన్న చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న క్రియేటివ్ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'శ్రీనివాస మంగాపురం'తో హీరోగా పరిచయమవుతున్న జయకృష్ణ ఘట్టమనేని ఇప్పటికే తన స్టన్నింగ్ లుక్స్, ఆకట్టుకునే బేస్ వాయిస్‌తో మంచి ఇంప్రెషన్ క్రియేట్ చేశారు. 'శ్రీనివాస మంగాపురం' ఈవెంట్ లో హీరో జయకృష్ణ ఘట్టమనేని మాట్లాడుతూ..'తాతయ్య కృష్ణ గారి పుట్టినరోజు సందర్భంగా మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉంది. తాతయ్య నాకు దేవుడితో సమానం. ఆయనపై నాకు ఉన్న అభిమానాన్ని మాటల్లో చెప్పలేను. ఆయన ఎక్కడ ఉన్నా తన ఆశీస్సులు నాతో ఉంటాయని నమ్ముతున్నాను' అన్నారు. హీరోయిన్ రాషా తడాని మాట్లాడుతూ..'ఇది నాకు చాలా స్పెషల్ సినిమా. ఈ చిత్రంతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం కావడం చాలా ఆనందంగా ఉంది. జయకృష్ణతో కలిసి నటించడం చాలా మంచి అనుభవం. మనందరం కూడా కృష్ణ గారు, మహేష్ బాబు గారికి అభిమానులమే' అన్నారు. డైరెక్టర్ అజయ్ భూపతి మాట్లాడుతూ..'ఒకపక్క దత్తు , మరోపక్క కిరణ్ , ఇంకోపక్క ఆదిశేషగిరిరావు, కనిపించని నాలుగో సింహం మా స్వప్న (నవ్వుతూ) ఈ నలుగురితో కలిసి పనిచేయడం చాలా మంచి అనుభవం. ఈరోజు ఇండియాలో టాప్ లేడీ ప్రొడ్యూసర్ స్వప్న. కృష్ణ అంటే మామూలు విషయం కాదు. ఆయన నిజమైన సూపర్ స్టార్. ఆయన చేసినంత రిస్క్ ఏ హీరో కూడా చేసి ఉండరు' అన్నారు. తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ.'తెలుగు సినిమాకు కొత్త అందం, వన్నె తీసుకొచ్చిన నిర్మాత అశ్వినీ దత్. అలాగే తెలుగు సినిమాకు కొత్త దిశ చూపించిన దర్శకుడు రాఘవేంద్రరావు. వీరిద్దరూ కలిసి ఎన్నో అద్భుతాలు సృష్టించారు' అన్నారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ..'నాకు ఎంతో ఇష్టమైన నిర్మాతలు అశ్వినీ దత్, కిరణ్. అజయ్ భూపతి నాకు బాగా కావాల్సిన వ్యక్తి. మొదటి సినిమాతోనే తన ప్రతిభను నిరూపించుకున్నాడు' అన్నారు. ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ..'మా రమేష్ బాబు ఎక్కడ ఉన్నా జయకృష్ణను ఆశీర్వదిస్తాడని భావిస్తున్నాను' అన్నారు. కె. రాఘవేంద్రరావు మాట్లాడుతూ..'నాకు వైజయంతి మూవీస్‌తో ఎన్నో ఏళ్ల అనుబంధం ఉంది. వైజయంతి మూవీస్‌లో కృష్ణతో చేసిన 'అగ్నిపర్వతం' పెద్ద సంచలన విజయం సాధించింది. తర్వాత మహేష్ బాబుతో చేసిన 'రాజకుమారుడు' కూడా సెన్సేషనల్ హిట్ అయింది. ఇప్పుడు అదే వైజయంతి మూవీస్‌లో ఘట్టమనేని జయకృష్ణ హీరోగా పరిచయం అవుతున్నాడు' అన్నారు. అశ్వినీ దత్ మాట్లాడుతూ.. 'పిలవగానే వచ్చిన అతిథి దేవుళ్లందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సినిమా జూలై 9 మీ ముందుకు వస్తోంది. నేను ఇండస్ట్రీలోకి వచ్చి 52 సంవత్సరాలు అయింది. రాఘవేంద్రరావు లేకపోతే నేను ఈ స్థాయిలో ఉండేవాడిని కాదు. నాకు సహకరించిన హీరోలు, హీరోయిన్లు, నటీనటులు, టెక్నీషియన్లు అందరికీ నా కృతజ్ఞతలు. ఎన్టీఆర్, కృష్ణతో సినిమాలు చేశాను' అన్నారు.



# 'పెద్ది' కోసం రెండేళ్లు చాలా ఇష్టంతో కష్టపడ్డాం: రామ్ చరణ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా 'పెద్ది' దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన గ్లింప్స్, రెండు చార్ట్ బస్టర్ పాటలు, పవర్ ఫుల్ థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పెద్ది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది. జూన్ 3న ప్రత్యేక ప్రీమియర్‌లు ప్రదర్శించనున్నారు. చెన్నై ప్రెస్ మీట్‌లో మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ మాట్లాడుతూ.. 'మగధీర', 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రాల ప్రమోషన్స్ కోసం చెన్నైకి వచ్చాను. ఇక్కడికి ఎప్పుడు వచ్చినా నాకు సొంత ఇంటికి వచ్చిన ఫీలింగ్ కలుగుతుంది. 'పెద్ది' కోసం మేమంతా రెండున్నరేళ్లు కష్టపడ్డాం. నేను 285 రోజులు షూటింగ్‌లో పాల్గొన్నాను. డైరెక్టర్ బుచ్చిబాబు ఈ సినిమా కోసం దాదాపు ఐదేళ్లు శ్రమించారు అన్నారు. ఏఆర్ రెహమాన్ మాట్లాడుతూ..'చిరంజీవి బిగ్గెస్ట్ స్టార్. ఆయన స్థాయిని అందుకోవడం అంత తేలిక కాదు. అయితే ఆయన కుమారుడిగా రామ్ చరణ్ కొత్త ప్రమాణాలను నెలకొల్పి అందరికీ స్ఫూర్తిగా నిలిచాడు' అన్నారు. డైరెక్టర్ బుచ్చిబాబు సానా మాట్లాడుతూ.. 'చెన్నై అంటే నాకు చాలాఇష్టం. నా ఫేవరెట్ పీపుల్ అందరూ ఇక్కడే ఉంటారు. ఇక్కడ అడుగుపెడితేనే సినిమా కనిపిస్తుంది.'పెద్ది' మంచి ఎమోషనల్ డ్రామా. ఇది మిమ్మల్ని కట్టిపడేస్తుంది. చరణ్ పెర్ఫార్మెన్స్ చూసిన తర్వాత మీరు అంత తేలికగా మర్చిపోలేరు అన్నారు. దివ్యేందు శర్మ మాట్లాడుతూ.. 'పెద్దితో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం కావడం చాలా ఆనందంగా ఉంది. ఒక నటుడిగా ఇది నాకు చాలా పెద్ద అవకాశం. బుచ్చిబాబు అద్భుతమైన దర్శకుడు, గొప్ప మనిషి. ఈ అవకాశం ఇచ్చి నందుకు ఆయనకు థాంక్స్'అన్నారు. డీవోపీ రత్నవేలు మాట్లాడుతూ..'పెద్ది నా కెరీర్‌లో ఒక మైలురాయి చిత్రంగా నిలుస్తుంది' అన్నారు.

# 'పోలీస్ కంప్లైంట్' ట్రైలర్ లాంచ్

తెర



సూపర్ స్టార్ కృష్ణ నటించిన పలు చిత్రాల టైటిళ్లను గుర్తు చేస్తూ రూపొందించిన ఈ సినిమాలోని ప్రత్యేక గీతాన్ని కృష్ణ అభిమానుల చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో తెలంగాణ డిఐజి రమణారెడ్డి, నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్, సీనియర్ నిర్మాత ఆర్. సీతారామరాజు, సూపర్ స్టార్ కృష్ణ మేకప్ మెన్ మాధవరావు, నిర్మాత ఘంటా శ్రీనివాస రావు, డిస్ట్రిబ్యూటర్ నరేంద్ర, పిఆర్‌ఒ శర్మ, డిస్ట్రిబ్యూటర్ సిరాజ్, ఖాదర్ ఘోరీ, నటులు కృష్ణసాయి, కృతివర్మ, ప్రీతి సుందర్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, 'సూపర్ స్టార్ కృష్ణ సినిమాల టైటిళ్లతో రూపొందించిన పాట అద్భుతంగా ఉంది. కృష్ణగారు గొప్ప వ్యక్తి. ఆయన బర్త్ డే సందర్భంగా ఈ వేడుక నిర్వహించిన చిత్రయూనిట్‌కు అభినందనలు' అన్నారు. డిఐజి రమణారెడ్డి మాట్లాడుతూ, 'ఈ సినిమాలో ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారు' అన్నారు. హీరో కృష్ణసాయి మాట్లాడుతూ, 'ఈ సినిమా ఇండస్ట్రీలో పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉంది. దర్శకుడు సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు' అన్నారు. దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ, '52 మంది సీనియర్ ఆర్టిస్టులతో కేవలం 45 రోజుల్లో ఈ సినిమాను పూర్తి చేశాం. చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ అనే వైవిధ్యమైన కాన్సెప్ట్ చుట్టూ కథ తిరుగుతుంది. ఇది హారర్ థ్రిల్లర్ అంశాలతో కూడిన అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుంది' అన్నారు. హారర్, యాక్షన్, కామెడీ, రొమాన్స్, థ్రిల్లర్ అంశాల సమ్మేళనంగా రూపొందిన 'పోలీస్ కంప్లైంట్' చిత్రం జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# ఘనంగా ప్రారంభమైన 'సాV3' మూవీ

స్రామాట్, డీమోన్ పవన్, లిఖిత (రాను బొంబాయికి రాను సాంగ్ ఫేమ్) హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'సాV3'. ఈ చిత్రాన్ని లక్ష్మి ళ్ కృష్ణ ఫిలింస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.2గా నిర్మాత వి. విజయ నిర్మిస్తున్నారు. నటుడు, దర్శకుడు కృష్ణ మాయ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ రోజు పూజా కార్యక్రమాలతో 'సాV3' సినిమా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అశోక్ కుమార్ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథిగా వచ్చిన నిర్మాత అశోక్ కుమార్ మాట్లాడుతూ 'కృష్ణ మాయ సినిమా మీద ప్యాషన్ ఉన్న వ్యక్తి. ఆర్ట్ డైరెక్టర్, నటుడు, రైటర్..ఇలా బహుముఖ ప్రజ్ఞాశాలి. ఇతను నాకు ప్రేమించుకుందాం రా టైమ్ నుంచి తెలుసు' అన్నారు. దర్శకుడు కృష్ణమాయ మాట్లాడుతూ 'మా లక్ష్మి ళ్ కృష్ణ బ్యానర్ పై గతంలో 'రైల్వే స్టేషన్' అనే చిత్రాన్ని రూపొందించాం. ఇప్పుడు ఈ బ్యానర్‌లో చేస్తున్న రెండో సినిమా 'సాV3'. ఈ టైటిల్ ఇలా పెట్టేందుకు ఓ కారణం ఉంది. సా అంటే సావిత్రి హీరోయిన్ పేరు. అలాగే వి అంటే విజయ్ కుమార్ అంటే డీమోన్ పవన్ పేరుంది. 3లో త్రివిక్రమ్ రాజు అంటే స్రామాట్ చేస్తున్న క్యారెక్టర్. 'సాV3' సినిమాను కంప్లీట్ చేశాక పూజా కార్యక్రమాలు చేస్తున్నాం' అన్నారు. హీరో స్రామాట్ మాట్లాడుతూ 'నేను బిజినెస్ పనుల్లో పడి ఈ మధ్య ఇండస్ట్రీకి కాస్త దూరంగా ఉంటున్నాను. ఇటీవల ఓ ప్రైవేట్ సాంగ్ చేశాను. ఆ సాంగ్ షూట్ టైమ్‌లో డైరెక్టర్ కృష్ణమాయ కలిసి ఈ స్క్రిప్ట్ చెప్పారు. బ్యూటిఫుల్ స్క్రిప్ట్ ఇది. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో మూవీ సాగుతుంది' అన్నారు. హీరో డీమోన్ పవన్ మాట్లాడుతూ 'బిగ్ బాస్ తర్వాత నేను ఎలాంటి మూవీ చేయాలని ఆలోచిస్తున్న టైమ్‌లో డైరెక్టర్ కృష్ణ మాయ ఈ స్క్రిప్ట్ చెప్పారు. చాలా మంచి స్క్రిప్ట్ ఇది. ఆయన స్క్రిప్ట్ చెబుతుంటే ఇంకా వినాలని అనిపించింది' అన్నారు. హీరోయిన్ లిఖిత మాట్లాడుతూ 'డైరెక్టర్ ఈ స్క్రిప్ట్ చెబుతున్నప్పుడే మూవీ ఎలా ఉంటుంది అనేది క్లియర్‌గా తెలిసింది' అన్నారు. ప్రొడ్యూసర్ వి. విజయ మాట్లాడుతూ 'సాV3' వంటి మంచి చిత్రాన్ని నిర్మించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ సినిమాకు మీ అందరి సపోర్ట్ కావాలి' అన్నారు.

vzm15:1vzm15.qxd 01-06-2026 00:07 Page 1



## పలు గ్రామాలలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



(లక్కవరపు కోట, మే 31, ప్రభాత వార్త ): ఆదివారం పౌర్ణమి సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక విజయనగరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లక్కవరపు కోట మండలం లోని భీమాలి , నిడుగట్టు గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం ను ఇంటింటా నిర్వహించారు ఈ సందర్బంగా త్రైత సిద్ధాంత ప్రబోధ కర్తలు మాట్లాడుతూ . శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి తన కాల జ్ఞనం లో తాడిపత్రి లోని ప్రబోధాశ్రమము ఉన్నత మైన జ్ఞనం కలిగినదని చెప్పారు. అని .మహాదేవతలు అందరూ అట్టి ఆనందాశ్రమం లో ఆనందగురువు వద్ద నే ఉన్నారు అని చెప్పారు అని అన్నారు..ప్రబోధాశ్రమం నుండి వెలువడిన త్రైత సిద్ధాంతము గొప్పది అని పరోక్షంగా చెప్పారు.వీరబ్రహ్మేంద్ర స్వామి తెలిపారు అని అన్నారు త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానంను తెలియజేస్తుంది అని ., ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నా ము అని , మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని - జీవాత్మ, ఆత్మ, పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు, భగవద్గీతలో కర్మయోగం, తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్‌లో నేడు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

**1100 కాల్ సెంటర్ ద్వారా కూడా ఫిర్యాదులు కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి**



విజయనగరం, మే 31, ప్రభాతవార్త : జిల్లా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అధికారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని నేరుగా ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారని పేర్కొన్నారు.అర్జీదారులు గమనించాల్సినపూర్తి వివరాలు:లి దరఖాస్తులో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ స్పష్టంగా ఉండాలి. సమస్యకు సంబంధించిన పూర్తి ఆధారాలను జతపరచాలి.పాత రశీదు:లి గతంలో ఫిర్యాదు చేసిన వారైతే, దానికి సంబంధించిన పాత అర్జీ రశీదును తప్పనిసరిగా తీసుకురావాలి.

**డిజిటల్ అప్‌డేట్స్:**

అర్జీ స్థితిగతులను తెలుసుకోవడానికి ప్రభుత్వం రామీా సౌకర్యం కల్పించింది. పరిష్కారం తర్వాత నోటీసులు/ఎండార్స్‌మెంట్లు వాట్సాప్ మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపబడతాయి.

**రాకుండానే ఫిర్యాదు చేయండి (డిజిటల్ సేవలు):**

కలెక్టరేట్‌కు రాలేని వారు 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా లేదా ఎవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. అలాగే సమీపంలోని మండల, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా దరఖాస్తులు అందజేయవచ్చు.

**భూ సమస్యల కోసం ప్రత్యేకంగా 'రెవెన్యూ క్లినిక్'**

ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో 'రెవెన్యూ క్లినిక్' నిర్వహించబడుతుంది.ముగ్గురు ఆర్డీవోలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు మరియు వీఆర్వోలు తమ వద్ద ఉన్న రికార్డులతో ఈ క్లినిక్‌కు హాజరవుతారు.

**వేగవంతమైన పరిష్కారం:**

రైతులు తమ భూ వివాదాలు, మ్యుటేషన్లు లేదా ఇతర రెవెన్యూ సమస్యల కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## గాడు వాని చెరువు పునర్జీవనం

డెంకాడ, మే 31 ప్రభాత వార్త: వ్యవసాయానికి అండగా... గ్రామ అభివృద్ధికి బాటగా... మండలంలోని మోధవలస గ్రామంలోని గాడు వాని చెరువు జలధార పనులతో కొత్త రూపు సంతరించు కుంటోంది. ఎన్నో సంవత్సరాలుగా పూడికతో నిండిపోయి, నిల్వ సామర్థ్యం కోల్పోయిన ఈ చెరువు ప్రస్తుతం జరుగుతున్న పూడిక తీత, తుప్పల తొలగింపు, గట్టు బలోపేత పనులతో మళ్లీ జీవం పొందుతోంది. సుమారు 15 మంది కూలీలు ఉపాధి పొందుతున్నారు. 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు అభివృద్ధి పూర్తయిన అనంతరం 30. 47 ఎకరాల వ్యవసాయ భూమికి సాగునీరు అందించే సామర్థ్యం సంతరించుకుంటుంది. జలధార కేవలం చెరువుల అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదు, గ్రామీణ జీవనోపాధికి బలమైన ఆధారం. చెరువు నిండితే పొలాలు పచ్చబడతాయి. భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. గాడు వాని చెరువు కూడా అదే దిశగా సాగుతూ మోధవలస గ్రామ వ్యవసాయ అభివృద్ధికి బలమైన పునాదిగా మారుతోంది.

## ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం

**ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు**



గరివిడి, మే31, ప్రభాత వార్త: గరివిడి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో న్ా ఎ ౯ సౌజన్యం,పాఠశాల ఆధ్వర్యంలో నెల రోజులు పాటు నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణా శిబిరం ఆదివారం ఘనంగా ముగిసింది. వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో విద్యార్థులకు అథ్లెటిక్స్ ,కబడ్డీలో మెరుగైన శిక్షణను పి డి లు బి ఎం శ్రీకాంత్, ఉదయ్ కుమార్ అందించారు. శిక్షణ లో విద్యార్థులకు 65 వేలు విలువైన టి షర్ట్స్, జ్ఞాపికలను,ఆహార పదార్థాలను దుర్గాప్రసాద్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ముదునూరు జగన్నాధరాజు,వాసులు సమకూర్చగా ఇతర సౌకర్యాలు పాఠశాల యాజమాన్యం సమకూర్చింది. శిభిర ముగింపు సభలో గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, విశ్రాంత ఉపాధ్యాయులు ఏ సత్య శ్రీనివాస్, పాఠశాల హెచ్ ఎం నిర్మల, చీపురుపల్లి నియోజకవర్గ వైకాపా యువజన నాయకుడు బమ్మిడి కార్తీక్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు జి వి ఎస్ వర్మ, ఆనంద్ కిషోర్, విజయలక్ష్మి, స్కూల్ గేమ్ కార్యదర్శి గోపాల రావు తదితరులు పాల్గొని క్రీడా శిక్షణ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని నింపుతుందన్నారు. ఆటలే ఆరోగ్యానికి మూలమని వక్తలు పేర్కొన్నారు. గరివిడి, నెల్లిమర్ల బాలికలు మధ్య నిర్వహించిన కబడ్డీ పోటీలో చిన్నారులు అత్యున్నత ప్రతిభ కనబరిచారు. కబడ్డీ పోటీలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అలాగే సత్య శ్రీనివాస్, బమ్మిడి కార్తీక్, వాసు, బాల గణేష్,భాస్కర రావు ,వాకాడ శ్రీను, శ్రీకాంత్, ఉదయ్ కుమార్ తదితరులుకి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పి డి గట్టు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## సాలూరు వార్డుల విభజన ఎవరికి ప్లస్ ఎవరికి మైనస్ ..!

**రాబోయే మున్సిపల్ ఎన్నికల ముఖచిత్రంలో తేలిపోతుంది**




సాలూరు, మే 31, ప్రభాతవార్త : సాలూరు మున్సిపాలిటీ వార్డుల పెంపు ప్రక్రియ పూర్తి అయిందని కమీషనర్ టిటి రత్నకుమార్ ప్రకటించడం జరిగింది.ఏపి సర్కార్ ఆదేశాల మేరకు 2011 జనాభ లెక్కల ఆధారంగా ప్రస్తుతం ఉన్న 29 వార్డులను 32 పెరిగాయి.అలాగే ఈ ప్రక్రియ టౌన్ ప్లానింగ్ అధికారులు నేతృత్వంలో పూర్తి చేశారు.అంతేకాకుండా పెరిగిన వార్డుల జాబితాను కొత్తరూట్ మ్యాప్‌తో సహ నోటీసు బోర్డులో అతికించారు.ఈ విభజన ప్రక్రియ అభ్యంతర ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు.అలాగే పాతవార్డుల ప్రజల నుంచి వచ్చిన కంప్లైంట్లును పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఫైనల్ గా అవసరమైన మార్పులు,చేర్పులు చేస్తారని సమాచారం.ఇదిఇలా ఉంచితే ఇప్పుడు వార్డులు విభజన శాస్త్రీయంగా జరగలేదని అధికార పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా చేపట్టారని విమర్శలు వెల్లువెత్తున్నాయి.అలాగే కొందరు మాజీ కౌన్సిలర్లు మున్సిపల్ ఆఫీసుకి వెళ్లి తమకు అనుకూలంగా ఉన్న ఓటర్లు ఇతర వార్డులకు వెళ్లిపోవడంతో తలలు చేత్తో పట్టుకుని దిక్కులు చూస్తున్నారని తెలుస్తుంది.ఏదైనాప్పటికీ ఈ వార్డుల విభజన ప్రక్రియ ఎవరికి ప్లస్ అవుతుందో ఎవరికి మైనస్ అవుతుందో రాబోవు మున్సిపల్ ఎన్నికల చిత్రంలో తెలిపోతుంది.అంతేకాకుండా ఎవరు తీసిన గోతిలో వాళ్ళుపడతార..! లేక బయటపడతార..! అనే టాక్ టౌన్‌లో గట్టిగానే విపడుతుంది.

## పారిశుధ్య పనుల్లో సర్పంచ్ యుగంధర్



పాచిపెంట, మే 31 ప్రభాతవార్త : మండలం పాంచాలో ఆదివారం నాయుడు వీధి హై స్కూలు ప్రధాన కాలువల్లో చెత్త పేరుకుపోయి మురికి నీరు వీధుల్లోకి రావడంతో అప్పటికప్పుడే సర్పంచ్ యుగంధర్ కలుగజేసుకొని కాల్వ మీద ఉన్న పలకలను తొలగించి కాలువలో చెత్తను సర్పంచ్ యుగంధర్ తొలగించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ వీధుల్లో గల కాలువల్లో చెత్తను వేయకుండా వీధుల్లో చెత్త బండి వచ్చినప్పుడు చెత్తను వేయాలని కోరారు. కాలవల్లో చెత్త వేయడం వలన మురికి నీరు నిలిచిపోవడం వలన దోమలు చేరి పళ్ళు రోగాలకు గురవుతున్నారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి ముందు పరిశుభ్రంగా ఉంచుకొని చెత్తను దూరంగా పారవేయాలని కోరారు. అదే విధంగా వాతావరణం మార్పు వలన పలువురు రోగాలు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉష్ణోగ్రతలు పెరగడం వలన అవసరం లేకుండా బయటికి వెళ్ళరాదని ఆయన ప్రజలను కోరారు. పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులతో పాటు గ్రామస్తులు సహకరించారు.

## విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం పటిష్టతకు చర్యలు

**సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు**



నెల్లిమర్ల, మే 31 ప్రభాత వార్త: జిల్లాలోని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంఘం బలోపేతానికి చర్యలు చేపడుతున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు కోసూరు రాంబాబు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని జరజాబుపేటలోని ఓ కళ్యాణ మండపంలో ఆదివారం అరిపాక శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఆ సంఘం నెల్లిమర్ల నియోజకవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘ కార్యకలాపాలు గత మూడు దశాబ్దాలుగా కేవలం జిల్లా కేంద్రానికి పరిమితం అయ్యాయని, ఇకనుంచి ఆ కార్యకలాపాలను జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని జిల్లా కమిటీ నిర్ణయించిందని వెల్లడించారు. తొలుత నియోజకవర్గం స్థాయిలో కమిటీలు వేసేందుకు జిల్లా వ్యాప్త పర్యటనలు చేస్తున్నామని వివరించారు. విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నామన్నారు. ఉద్యోగులందరూ ఏకాభిప్రాయంతో, ఐక్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, జనసేన పార్టీ నాయకుడు జనా ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెదురుపర్తి గీత సత్య ఉమాపతి, కోశాధికారి కెల్ల సోమ శేఖర్, సంఘం జిల్లా నాయకులు కుప్పిలి శ్రీనివాస్, మంతెన అప్పల రాజు, సంభాన లక్ష్మణరావు, కుప్పిలి మోహన్ బాబు, పట్నాల బాలసుబ్రమణ్యం, చంద్రమౌళి, తాతాచారి, నెల్లిమర్ల నాయకులు అరిపాక శ్రీనివాసరావు, కృష్ణమాచారి, కడలి ప్రకాశరావు, సత్య సాయి గణేష్,అరిపాక రాము, బాబు విశ్వేశ్వరరావు, కడలి రమేష్ కుమార్, కొమ్ముజు సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దుచేసి కనీస వేతనం అమలు చేయాలి

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కేసు సుబ్బారామమ్మ**



దత్తిరాజేరు, మే 31, ప్రభాత వార్త: లేబర్ కోడ్స్ రద్దు చేసి కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే సుబ్బారామ్మమ్మ అన్నారు మండలంలోని కోమటిపల్లి న్యూటన్ పబ్లిక్ స్కూల్లో మూడు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు సిఐటియు ఆధ్వర్యంలో 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమర్జెన్సీ చీకటిని చీల్చుకుని 1970 మే 30 31న సిఐటియు ఆవిర్భవించింది అన్నారు ఐక్యత పోరాటం నినాదంతో ఏర్పడిన సిఐటియు కార్మిక వర్గ ఐక్యత కోసం విశేష కృషి చేస్తుందన్నారు రైల్వే సమ్మెతో ప్రారంభమైన కార్మిక సంఘాల అన్నింటిని ఏకతాటిపై తీసుకొచ్చి 24 జాతీయ సమ్మెలు నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషించింది అన్నారు కార్మిక వర్గం ఐక్యతతోనే దోపిడీ వ్యవస్థను అంతం చేయగలమని శ్రామిక వర్గ రాజ్యం స్థాపన సిఐటియు లక్ష్యన్నారు సంక్షేపంలో ఉన్న ప్రతి సందర్భంలో కార్మిక వర్గంపై ముప్పేటి దాడి చేస్తుందని అందులో భాగంగానే బ్రిటిష్ కాలం నాటి పోరాటి సాధించుకున్న 44 చట్టాలు 29 చట్టాలను నాలుగు కోట్లు యజమానులకు అనుకూలంగా మార్పులు బిజెపి ప్రభుత్వం చేసిందని ధ్వజమెత్తారు సిఐటియు జిల్లా అధ్యక్షులు కే సురేష్ ఉపాధ్యక్షులు ఈ. శంకర్రావు శ్రీ లక్ష్మి బి సూర్యనారాయణ ప్రసాద్‌కే జగన్ మోహన్ రావు కార్యదర్శి ఆర్ రాములు బి రమణ సిహెచ్ వెంకటేష్ సభ్యులు ప్రభ లక్ష్మి శ్రీను ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రోగ్రామింగ్‌లో ఉచిత శిక్షణ



విజయనగరం, మే 31, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ ఎం.పీ.సీ పూర్తి చేసిన విద్యార్థుల కోసం జూన్ 3వ తేది నుంచి ఒక వారం రోజుల పాటు ఉచిత ఆఫ్-లైన్ శిక్షణ కార్యక్రమం ఎం.వీ.జీ.ఆర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కోర్సులో భాగంగా కంప్యూటర్ ప్రోగ్రామింగ్ సి-ప్రోగ్రామింగ్ బేసిక్స్ నేర్పిస్తామని పేర్కొనది. అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ఆధ్వర్యంలో రోజుకు 6 గంటల పాటు థియరీ, ప్రాక్టికల్ సెషన్స్ నిర్వహించబడతాయని తెలిపారు. 2026లో ఇంటర్ సెకండ్ ఇయర్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచన్నారు. ఆసక్తి గల విద్యార్థులు చింతలవలసలోని కళాశాల వేదికగా జరిగే ఈ శిక్షణ కోసం తమ పేరును 9441663201 నంబరుకు ఎస్ ఎం ఎస్, వాట్సాప్ ద్వారా పంపి వెంటనే నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇంటర్ నుండి ఇంజనీరింగ్‌లోకి అడుగుపెట్టే విద్యార్థులకు పునాదిని బలపరుచుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశమని, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల యాజమాన్యం తెలిపింది.

## రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు భూముల కేటాయింపుపై రైతుల నిరసన



భోగాపురం, మే 31,(ప్రభాతవార్త): మండలంలోని పోలిపల్లి, భోగాపురం గ్రామాల పరిధిలో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం సాగు భూముల సేకరణ చేపట్టవద్దంటూ స్థానిక రైతులు, గ్రామ పెద్దలు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజును తన స్వగృహంలో భోగాపురం గ్రామ పెద్దలు, రైతులు ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ.. తరతరాలుగా తాము నమ్ముకున్న వ్యవసాయ భూములను రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం ఇవ్వడానికి ఎంతమాత్రం సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. వ్యవసాయమే తమ కుటుంబాలకు జీవనాధారమని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ఈ భూములను సేకరిస్తే అనేక కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీధిన పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎటు పరిస్థితుల్లోనూ తాము ప్రభుత్వానికి భూములు ఇచ్చేందుకు సిద్ధంగా లేమంటూ వినతిపత్రంలో పేర్కొన్నారు. రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన బంగార్రాజు మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి, వారి ప్రయోజనాలకు తాము ఎల్లప్పుడూ కట్టబడి ఉంటామని హామీ ఇచ్చారు. ఈ ఆందోళనను, రైతుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పడాల శ్రీనివాసరావు, కొమ్మూరు సుబోషనరావు, వరపుల సుధాకర్, అల్ల విశ్వేశ్వరరావు, ఉదయబాబు, బొల్లు త్రినాథ్, రైతులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## ఎచ్చెర్ల నియోజకవర్గ టీడీపీ ముఖ్య శ్రేణుల రివ్యూ మీటింగ్

విజయనగరం మే 31 ప్రభాతవార్త

విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఎచ్చెర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి... ముఖ్యంగా ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎంపీ ఆధ్వర్యంలో జరిగిన డిజిటల్ మహానాడు- 2026 కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలందరూ దిగ్విజయంగా విజయవంతం చేసినందుకుగాను అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముఖ్యంగా క్లస్టర్ పరిధిలో పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ లు లీడ్ తీసుకుని మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకుగాను ఈ గౌరవ ఎంపీ వారి క్యాంపు కార్యాలయంలో మహానాడు విజయవంతం అవ్వటానికి ప్రధాన పాత్ర పోషించిన అందరికీ గౌరవ ఎంపీ సన్మానించి వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఓటర్ సర్వే/ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై రివ్యూ మీటింగ్ కండక్ట్ చేసి వారి నుంచి అభ్యంతరాలను స్వీకరించి సలహా సూచనలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా పూర్వపు అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు చౌదరి బాబ్జి ఎచ్చెర్ల నియోజకవర్గం నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇన్చార్జులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గోదావరి స్వచ్ఛతకై ఉప ముఖ్యమంత్రి భగీరథ ప్రయత్న అభినందనీయం

**నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి**



విజయనగరం, మే 31 ప్రభాతవార్త

వచ్చే ఏడాది జూన్ నెలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలను భక్తులు పరమ పవిత్రమైన, కాలుష్యరహిత వాతావరణంలో జరుపుకునేలా మన జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి శ పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు, చూపిస్తున్న చొరవ అమోఘమని నెల్లిమర్ల ఎమ్మెల్యే శ్రీమతి లోకం నాగమాధవి ఒక ప్రకటనలో కొనియాడారు. నదుల కాలుష్య నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయి "ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్" ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేయడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లోకం నాగమాధవి మాట్లాడుతూ... "రాజమహేంద్రవరంలో రెండు రోజులపాటు పర్యటించిన శ్రీ పవన్ కళ్యాణ్ , స్వయంగా పడవపై ప్రయాణించి నల్లా ఛానల్, ఆంధ్ర పేపర్ మిల్స్ పరిసర ప్రాంతాలను పరిశీలించడం ఆయనకు పర్యావరణంపై, ప్రజా ఆరోగ్యంపై ఉన్న నిబద్ధతకు నిదర్శనం. నిత్యం గోదావరిలోకి చేరుతున్న మురుగునీరు, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాలపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, భక్తులకు స్వచ్ఛమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించేందుకు యుద్ధప్రతిపాదికన కార్యాచరణ సిద్ధం చేయడం అభినందనీయం" అని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రూపుదిద్దుకున్న ఈ బృహత్తర ప్రణాళికలోని ముఖ్యాంశాలను ఆమె ఈ క్రింది విధంగా వివరించారు:

**1. అత్యున్నత స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు**

రాష్ట్రంలోని ప్రధాన నదుల కాలుష్య నివారణే ధ్యేయంగా పర్యావరణ, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చైర్మన్‌గా, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి (ఝూజది) మెంబర్ సెక్రటరీ కన్వీనర్‌గా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటయింది. ఇందులో సీడీఎంఏ, పంచాయతీ రాజ్, పరిశ్రమలు, దేవాదాయ, జలవనరుల శాఖల కమిషనర్లు, ఇంజనీర్-ఇన్-చీఫ్‌లతో పాటు గోదావరి పరివాహక ప్రాంతాలైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల కలెక్టర్లు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశమై పనుల ప్రగతిని పర్యవేక్షిస్తుంది.

**'స్వచ్ఛ గోదావరి -- పవిత్ర పుష్కరాలు' కార్యాచరణ**

గోదావరి పరివాహక ప్రాంతంలోని 6 జిల్లాల్లో 262 పుష్కర పంచాయతీలను గుర్తించి, వాటిని 'మురుగు విడుదల రహిత' గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పవన్ కళ్యాణ్ ఆదేశాలు ఇచ్చారు.

గ్రామీణ ప్రాంతాల్లో:లి ప్రతిరోజూ నదిలో కలుస్తున్న 8.38 మిలియన్ లీటర్ల మురుగును అరికట్టేందుకు వీబీ జీ రాం జీ పథకం కింద మ్యాజిక్ డ్రెయిన్లు, సామాజిక ఇంకుడు గుంతలు (జశీఎఎబఅఱఎ వాశ్శీని రాఱం), ఇండివిద్యువల్ ట్విన్ పిట్స్ నిర్మిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో: మున్సిపాలిటీల నుంచి వచ్చే 104 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధి చేసేందుకు రాజమహేంద్రవరం, కొవ్వూరు, నరసాపురం, తణుకు, భీమవరం వంటి పట్టణాల్లో సామర్థ్యానికి తగినట్లుగా వ్యర్థ జల శుద్ధి కేంద్రాల (ఝూ) నిర్మాణం చేపట్టనున్నారు. దీనికోసం పీసీబీ నుంచి మంజూరైన రూ. 100 కోట్ల నిధులతో పాటు స్వచ్ఛాంధ్ర నిధులను వినియోగిస్తున్నారు.

**3. పారిశ్రామిక, ఆక్వా కాలుష్యానికి అడ్డుకట్టాలి**

ఆంధ్ర పేపర్ మిల్స్ నుంచి వచ్చే 32 మిలియన్ లీటర్ల రసాయన వ్యర్థాలు, కోనసీమ, పశ్చిమ గోదావరి నుంచి వచ్చే 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యాన్ని అరికట్టేందుకు పరిశ్రమల్లో ఆధునిక సాంకేతికతతో కూడిన శుద్ధి వ్యవస్థలను తప్పనిసరి చేశారు. అలాగే, గోదావరి తీర మున్సిపాలిటీల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై దశలవారీగా కట్టుదిట్టమైన నిషేధాన్ని అమలు చేయనున్నారు.

4. ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూమ్ ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణలికాలుష్య నివారణ చర్యలను నిరంతరం నిఘాలో ఉంచేందుకు వీలుగా, ప్రత్యేక సీసీ కెమెరాల అనుసంధానంతో ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మురుగునీటి శుద్ధి ప్రక్రియను, పరిశ్రమల వ్యర్థాల విడుదలను ఈ కంట్రోల్ రూమ్ ద్వారా లైవ్ స్క్రీన్లపై టాస్క్ ఫోర్స్ నేరుగా పరిగి ఇస్తుందన్నారు

## స్థానిక సంస్థల్లో అన్ని కేంద్రాల్లో వైయస్సార్సీపి పోటీ చేయాలి



బొబ్బిలి మే 31 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపి అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల అమరావతిలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై అన్నారని మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట్ చిన్నప్పలనాయుడు పార్టీ నాయకులు తెలియజేశారు. బొబ్బిలి పార్టీ కార్యాల యంలో నియోజకవర్గస్థాయి జడ్పిటిసిలు ఎంపీపీలు తదితరు ఉన్నత నాయకులు తో సమావేశం ఏర్పాటు చేసి వెన్నుపోటు రెండేళ్ల ఆయన సందర్భంగా నాలుగు నుంచి 12 వరకు వైయస్సార్సీపి చేయవలసిన కార్యక్రమాలపై దిశ నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరు తమ పరిధిలో ఉన్న కార్యకర్తలకు నాయకులకు విషయాన్ని తెలియజేసి కార్యముకలుగా బయలుదేరి రావాలని అన్నారు. మనమంతా ఏకతాటిపై ఉండి కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు ఎండగట్టాలని అన్నారు. రాంబద్రపురం, బాడంగి, బొబ్బిలి, తెర్లాం మండలాల నుంచి నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ సుంకరపల్లి ఆశీష్ అసాధారణ విజయ ప్రస్థానం

విజయనగరం, బొబ్బిలి 31, ప్రభాతవార్త : డాక్టర్ సుంకరపల్లి ఆశిష్ బొబ్బిలి చరిత్రలో అసాధారణ విద్య ప్రస్థానం చండీగఢ్లో జరిగిన ఎం సి హెచ్ రెటీనా ప్రవేశ పరీక్షలో అఖిలభారత స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడంతో బొబ్బిలికి పట్టణానికి జిల్లాకు ఎంతో గర్వకారణంగా చెప్పవచ్చని ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ కోటగిరి వెంకట అప్పారావు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆదివారం డాక్టర్ కోటగిరి అప్పారావు మాట్లాడుతూ బొబ్బిలి చరిత్రలో అఖిలభారత స్థాయి నెంబర్ వన్ ర్యాంక్ సాధించడంలో డాక్టర్ సుంకరపల్లి ఆశిష్ కి నేత్ర వైద్యంపై విశేషమైన పట్టు పొందడంలో అతిశయోక్తి లేదని డాక్టర్ అప్పారావు తన కుటుంబ సభ్యులు బొబ్బిలి ప్రజలు ఎంతో గర్వించదగ్గ కంటి వైద్యం సాధించి తీరుతారని ఆశాభావం వ్యక్తం చేయడంలో అతిశయోక్తి లేదన్నారు. స

## నెల్లిమర్ల నూతన ఎస్సైగా గోపాలరావు బాధ్యతలు




నెల్లిమర్ల, మే 31, ప్రభాతవార్త : నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా జి. గోపాల్ రావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన బి. గణేష్ విజయనగరం మహిళా పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు. నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గోపాలరావుకు ఏఎస్ ఐలు ఏ. సత్యనారాయణ (సతీష్) రమణమూర్తి, హెడ్ కానిస్టేబుల్ దామోదర్, సిబ్బంది స్వాగతం

01-06pg10.qxd:01-06pg10.qxd 1/1/02 6:51 AM Page 1



# గుజరాత్‌పై గర్జించిన ఆర్సీబీ వరుసగా రెండో ట్రోఫీ

***క్వాలిఫయర్-1 ఫలితమే ఫైనల్లో మరోసారి రిపీటైంది. తుది పోరులో.. గుజరాత్ టైటాన్స్‌పై గర్జించింది. మొదట బౌలింగ్, ఆ తర్వాత బౌలింగ్‌లో ఆర్సీబీ మెరవడంతో ఫైనల్ వన్‌సైడ్ వార్‌గా మారింది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ కప్ నిలబెట్టుకుంది. 2025లో మొదటిసారి ఐపీఎల్ ట్రోఫీ నెగ్గిన పాటిదార్ సేన లీగ్ స్టేజ్ నుంచి క్వాలిఫైయర్, ఫైనల్ వరకూ దుమ్మురేపింది. అహ్మదాబాద్ వేదికగా వరుసగా రెండోసారి ఐపీఎల్ ట్రోఫీ ఎత్తింది. వరుసగా రెండుసార్లు ఐపీఎల్ ట్రోఫీ నెగ్గిన మూడో జట్టుగా నిలిచింది. చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ సరసన చేరింది.***



**అహ్మదాబాద్:** గుజరాత్ తమ సొంత వేదికగా కప్ అందుకోవాలన్న ఆశలను ఆర్సీబీ కల్లలు చేసింది. మరోసారి బ్యాటింగ్‌లో విఫలమైన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేధించిన ఆర్సీబీ మరో రెండు ఓవర్లు మిగిలి ఉండగానే 5 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఫైనల్లో గుజరాత్‌పై 5 వికెట్ల తేడాతో నెగ్గి రెండోసారి ఐపీఎల్ ఛాంపియన్‌గా ఆవిర్భవించింది. కాగా మూడో సారి ఫైనల్ చేరిన గుజరాత్ టైటాన్స్‌కు ట్రోఫీ అందని ద్రాక్షలాగే మిగిలింది.

156 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీకి ఓపెనర్లు వెంకటేశ్ అయ్యర్(16 బంతుల్లో 32, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఛేజింగ్ కింగ్ విరాట్ కోహ్లి(42 బంతుల్లో 75 నాటౌట్; 9 ఫోర్లు, ఆ సిక్స్‌లు) ధాటిగా ఆరంభించారు. రబడ వేసిన రెండో ఓవర్లో వెంకటేశ్ అయ్యర్ 4, 6, 4, 4తో 18 రన్స్, నాలుగో ఓవర్లో విరాట్ కోహ్లి 4, 4, 6, 4తో 19 రన్స్ సాధించారు. 3.3 ఓవర్లకే ఆర్సీబీ స్కోరు 50 పరుగులకు చేరుకుంది. ఈ దశలో వెంకటేశ్‌ను సిరాజ్ అవుట్ చేశాడు. క్రీజ్‌లోకి వచ్చిన దేవదత్ పడిక్కల్(1)ను మరో ఓవర్లో రబడ అవుట్ చేశాడు.ఒక పరుగు తేడాతో ఈ రెండు వికెట్లు కోల్పోయింది. రజత్ పాటిదార్(13 బంతుల్లో 15) కూడా ఎక్కువ సేపు క్రీజ్‌లో నిలవలేదు. పాటిదార్‌తో పాటు కృనాల్ పాండే(1)ను రషీద్ ఖాన్ వెంటవెంటనే పెవిలియన్‌కు పంపి ఆర్సీబీని బ్యాక్ స్టెప్‌లో నిలిపాడు.

ఛేజింగ్‌ను ఇష్టపడే విరాట్ కోహ్లి మరో ఎండ్‌లో ధాటిగా ఆడాడు. అర్షద్ ఖాన్ బంతిని బౌండరీకి తరలించి 25 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో అయిదో హాఫ్ సెంచరీని ఓవరాల్‌గా 68వ ఫిఫ్టీని సాధించాడు. టీమ్ డేవిడ్(17 బంతుల్లో 24, 3 ఫోర్లు, ఒక సిక్స్)తో కలిసి 5వ వికెట్‌కు 41 రన్స్ జోడించిన కోహ్లి... జితేష్ శర్మ(11 నాటౌట్)తో మిగతా పనిని పూర్తి చేశాడు. చివరి వరకు క్రీజ్‌లో నిలిచిన కోహ్లి.. మరో రెండు ఓవర్లు ఉండగానే ఆర్సీబీని గెలుపందించాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో రషీద్ ఖాన్ రెండు వికెట్లు పడగొట్టాడు.

## టాస్ రూపంలో ఆర్సీబీని వరించిన అదృష్టం

టాస్ నెగ్గిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ కెప్టెన్ రజత్ పాటిదార్ బౌలింగ్ చేయాలని నిర్ణయించాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం పిచ్‌పై మొదటగా గుజరాత్ టైటాన్స్‌కు బ్యాటింగ్ అప్పగించాడు. ఈ మ్యాచ్ కోసం ఎలాంటి మార్పులు లేకుండాన ఆర్సీబీ బరిలోకి దిగింది. వెంకటేశ్ అయ్యర్‌ను ఇంఫాక్ట్ ప్లేయర్‌గా కొనసాగించింది. ఇక గుజరాత్ టైటాన్స్ ఒక మార్పుతో బరిలోకి దిగింది. సాయి కిశోం స్థానంలో అర్షద్ ఖాన్‌ను తుది జట్టులోకి తీసుకుంది.




### గిల్, సుదర్శన్ ఔట్‌తో మొదలైన కష్టాలు

క్వాలిఫైయర్-2లో 150 ప్లస్ ఫ్లయింగ్ స్టార్ట్ ఇచ్చిన సాయి సుదర్శన్(12), శుభ్‌మన్ గిల్(10) గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్‌ను కాస్త దూకుడుగానే మొదలు పెట్టారు. తొలి ఓవర్లోనే బ్యాక్ టు బ్యాక్ ఫోర్లతో సుదర్శన్.. 13 పరుగులు పిండుకుని మంచి ఊపుమీద కనిపించాడు. ఈ జీటీ ఓపెనర్ల జోడీని బౌలింగ్‌కు వస్తూనే ఆర్సీబీ స్టార్ బౌలర్ హేజిల్‌వుడ్ విడదీశాడు. జట్టు స్కోరు 22 పరుగుల వద్ద ఉన్నప్పుడు రజత్ పాటిదార్ అద్భుత క్యాచ్‌తో శుభ్‌మన్ గిల్‌ను పెవిలియన్ పంపాడు. గిల్ అవుట్‌తో ఒత్తిడిలోకి వెళ్లిన గుజరాత్‌కు కోలుకునే టైం ఇవ్వకుండా.. మరో ఓపెనర్ సాయి సుదర్శన్‌ను భువనేశ్వర్ కుమార్ దెబ్బకొట్టాడు. భువి బౌలింగ్‌లో వికెట్ కీపర్ జితేష్ శర్మకు క్యాచ్ ఇచ్చి సుదర్శన్ మైదానం వీడటంతో గుజరాత్ కష్టాలు షురూ అయ్యాయి.

### బట్లర్ స్టంపౌట్.. రసిఖ్ మెరుపులు

ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన నిశాంత్ సింధు(20), జోస్ బట్లర్(19) కాసేపు వేగంగా ఆడే ప్రయత్నం చేశారు.ఈ క్రమంలో ప్రమాదకరంగా మారుతున్న నిశాంత్‌ను పడిక్కల్ క్యాచ్‌తో రసీఖ్ సలామ్ పెవిలియన్‌కు పంపాడు. ఆ కాసేపటికే స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్‌ను కృనాల్ పాండ్యా బోల్తా కొట్టించాడు. షాట్ ఆడేందుకు ఫ్రంట్‌ఫుట్ వెళ్లిన బట్లర్‌ను జితేష్ మెరుపు స్టంప్ చేశాడు. ఈ దశలో ఫిఫ్త్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన అర్షద్ ఖాన్ కాసేపు చెలరేగి ఆడాడు. జాకబ్ డఫీ వేసిన ఓ ఓవర్లో 4, 4, 6తో ఏకంగా 16 రన్స్ కొట్టిన అర్షద్.. ఆ తర్వాత జోష్ హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో అవుటై డగౌట్‌కు చేరాడు.అనంతరం వచ్చిన రాహుల్ తెవాటియా(7) మరోసారి ఘోరంగా విఫలమయ్యాడు. కేవలం 7 రన్స్ మాత్రమే చేసి రసీఖ్ సలామ్ దార్ బౌలింగ్‌లో క్యాచ్ అవుట్ అయ్యాడు. హేజిల్ వుడ్ ఖాతాలో ఈ వికెట్ చేరింది. ఓ వైపు వికెట్లు పడడంతో గుజరాత్ స్కోరు నత్తనడకగా నడిచింది. 15వ ఓవర్లో కానీ స్కోరు వంద దాటలేదు.

### వాషింగ్టన్ సుందర్ ఒంటరి పోరాటం

చివర్లో వచ్చిన జేసన్ హోల్డర్ కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయాడు. కేవలం 7 పరుగులే చేసి భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌లో హేజిల్‌వుడ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన రషీద్ ఖాన్ ఓ భారీ సిక్స్ కొట్టినప్పటికీ, ఆ మరుసటి బంతికే రసీఖ్ సలామ్ దార్ బౌలింగ్‌లో క్యాచ్ అవుట్ అయ్యాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా.. మరో ఎండ్‌లో మొండిగా నిలబడిన వాషింగ్టన్ సుందర్(37 బంతుల్లో 50 నాటౌట్; 5 ఫోర్లు) అద్భుతమైన హాఫ్ సెంచరీతో ఆదుకున్నాడు. దీంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 155 పరుగులైనా చేయగలిగింది. ఆర్సీబీ బౌలర్లలో రసీఖ్ సలామ్ దార్ 3 వికెట్లు పడగొట్టగా.. భువనేశ్వర్ కుమార్,జోష్ హేజిల్‌వుడ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.




### గుజరాత్‌పై మరోసారి గర్జించిన ఆర్సీబీ పేస్ త్రయం

**గుజరాత్‌ను మరోసారి ఆర్సీబీ పేస్ అటాక్ భువనేశ్వర్ కుమార్, హేజిల్‌వుడ్, రసిఖ్ సలామ్ కుప్పకూల్చింది. క్వాలిఫయర్ మ్యాచ్‌లో 162 పరుగులకు ఆలౌట్ చేసిన ఆర్సీబీ బౌలర్లు ఫైనల్లో మరింతగా విజృంభించారు. హేజిల్ వుడ్ వికెట్ల పతనం మొదలుపెడితే దాన్ని భువనేశ్వర్, రసిఖ్ సలామ్ అందుకున్నారు. గుజరాత్ బ్యాట్స్‌మెన్‌ను పదునైన బంతులతో బెంబేలెత్తించారు. భువనేశ్వర్ స్వింగ్ బంతులకు ఎదురులేకపోయింది. క్వాలిఫయర్-2లో చెలరేగిన గుజరాత్ బ్యాటింగ్.. ఫైనల్లో వీరి ముందు కుదైలైంది. చాలా స్వల్ప స్కోరుకే ఆర్సీబీ బౌలర్లు పరిమితం చేసి అక్కడే తమ జట్టు విజయానికి బాటలు వేశారు. గుజరాత్ 8 వికెట్లు కోల్పోతే ఏడు వికెట్లు ఈ పేస్ త్రయం ఖాతాలోనే చేరాయి. రసిఖ్ మూడు వికెట్లు పడగొడితే... భువీ, హేజిల్ వుడ్ చెరో రెండేసి వికెట్లు తీశారు.**

### ఆరెంజ్ క్యాప్




**వైభవ్ సూర్యవంశీ**
**16 మ్యాచ్‌లు, 776 రన్స్**
**సెంచరీలు: 1, హాఫ్ సెంచరీలు: 5**
**స్ట్రయిక్ రేట్ 237.30, సగటు :48.50**

### పర్పుల్ క్యాప్




**కగిసో రబడ**
**17 మ్యాచ్‌లు, 29 వికెట్లు**
**బెస్ట్: 3-25, ఎకానమీ: 9.68**
**ఓవర్లు: 65, రన్స్: 626**

## ఫైనల్ మ్యాచ్ స్కోర్ బోర్డు

**గుజరాత్ ఇన్నింగ్స్:** సాయి సుదర్శన్ (సి) జితేశ్ శర్మ (బి) భువనేశ్వర్ 12, శుభ్‌మన్ గిల్ (సి) పాటిదార్ (బి) హేజిల్‌వుడ్ 10, నిశాంత్ సింధు (సి) పడిక్కల్ (బి) రసిఖ్ సలామ్ 20, జోస్ బట్లర్ (స్టంప్డ్) జితేశ్ శర్మ (బి) కృనాల్ పాండ్య 19, వాషింగ్టన్ సుందర్ నాటౌట్ 50, అర్షద్ ఖాన్ (సి) రసిఖ్ (బి) హాజిల్‌వుడ్ 15, రాహుల్ తెవాటియా (సి) పాటిదార్ (బి) రసిఖ్ సలామ్ 7, జాసన్ హోల్డర్ (సి) హాజిల్‌వుడ్ (బి) భువనేశ్వర్ 7, రషీద్ ఖాన్ (సి) షెఫర్ట్ (బి) రసిఖ్ సలామ్ 7, కగిసో రబడా నాటౌట్ 3; **ఎక్స్‌ట్రాస్: 5**(నోబ్స్ 1, వైడ్స్ 4); **మొత్తం : 155/8(20 ఓవర్లలో)**

**వికెట్ల పతనం:** 1-22(శుభ్‌మన్ గిల్, 2.2), 2-26(సాయి సుదర్శన్, 3.4), 3-55(నిశాంత్, 7.6), 4-73(బట్లర్, 12.1), 5-99(అర్షద్, 14.1), 6-115(తెవాటియా, 16.1), 7-142(హోల్డర్, 18.3), 8-151(రషీద్, 19.2)

**బౌలింగ్:** జాకబ్ డఫీ 4-0-38-0, భువనేశ్వర్ 4-0-29-2, హాజిల్‌వుడ్ 4-0-37-2, రసిఖ్ సలామ్ 4-0-27-3, కృనాల్ పాండ్యా 4-0-23-1

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్:** వెంకటేశ్ అయ్యర్ (సి) రబడా (బి) సిరాజ్ 32, విరాట్ కోహ్లి నాటౌట్ 75, దేవదత్ పడిక్కల్ (సి) అర్షద్‌ఖాన్ (బి) రబడ 1, రజత్ పాటిదార్ (సి) రబడ (బి) రషీద్ ఖాన్ 15, కృనాల్ పాండ్యా (ఎల్బీడబ్ల్యు)(బి) రషీద్ ఖాన్ 1, టిమ్ డేవిడ్ (సి) బట్లర్ (బి) అర్షద్ ఖాన్ 24, జితేష్ శర్మ నాటౌట్ 11; **ఎక్స్‌ట్రాస్:** 2(ఎల్బీ 1, వైడ్స్ 1)

**మొత్తం: 161/5(18 ఓవర్లలో)**

**వికెట్ల పతనం:** 1-62(వెంకటేశ్ అయ్యర్, 4.3), 2-63(పడిక్కల్, 5.1), 3-89(రజత్ పాటిదార్, 8.2), 4-91(కృనాల్ పాండ్యా, 8.5), 5-132(టిమ్ డేవిడ్, 13.6)

**బౌలింగ్:** మహ్మద్ సిరాజ్ 4-0-36-1, కగిసో రబడ 3-0-44-1, జేసన్ హోల్డర్ 2-0-16-0, రషీద్ ఖాన్ 4-0-25-2, అర్షద్ ఖాన్ 4-0-32-1, ప్రసిద్ధ్ కృష్ణ 1-0-7-0

**గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ 5 వికెట్ల తేడాతో విజయం**



## ఫ్రెంచ్ ఓపెన్‌లో సంచలనాల పర్వం

# గాఫ్, స్వియాటెక్ ఔట్

**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్‌లో సంచలన ఫలితాలు కొనసాగుతున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోకా గాఫ్, నాలుగు సార్లు ఛాంపియన్ ఇగా స్వియాటెక్ ఓటములతో టోర్నీ నుంచి నిష్క్రమించారు. మరోవైపు ప్రపంచ నంబర్ వన్ సబలెంకా, మాజీ ప్రపంచ నంబర్ వన్ నయోమి ఒసాకా విజయాలతో దూసుకెళ్లారు. ప్రీక్వార్టర్ పోరుకు సిద్ధమయ్యారు.

పోలాండ్ స్టార్ ఇగా స్వియాటెక్‌కు నాలుగో రౌండ్‌లో అనూహ్య ఓటమి ఎదురైంది. ఉక్రెయిన్‌కు చెందిన 15వ సీడ్ మార్టా కోస్టుక్ అద్భుత ఆటతీరుతో 7-5, 6-1 తేడాతో స్వియాటెక్‌ను ఓడించి తొలిసారి ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. క్లే కోర్ట్‌పై ఆధిక్యం చాటే స్వియాటెక్ ఆరంభంలో ఆధిక్యం కనబరిచినా.. కీలక సమయంలో వరుస డబుల్ ఫాల్ట్‌లు, అనవసర తప్పిదాలతో భారీ మూల్యం చెల్లించుకుంది.అవకాశాన్ని అందిపుచ్చుకున్న కోస్టుక్ గ్రౌండ్‌స్ట్రోక్స్‌తో ఒత్తిడి పెంచింది. తొలి సెట్‌ను 7-5తో గెలుచుకున్న ఉక్రెయిన్ స్టార్.. రెండో సెట్‌లో మరింత దూకుడు ప్రదర్శించి అలవోకగా ముగించింది. ఇక డిఫెండింగ్ ఛాంపియన్ కోకో గాఫ్‌కు అనస్టాసియా పొటోపొవా షాకిచ్చింది. 4-6, 7-6, 6-4తో గెలుపొందింది.తొలి సెట్ నెగ్గిన కోకో గాఫ్.. రెండో సెట్‌లోనూ ఆధిక్యం కనబరిచింది. ఓ దశలో మ్యాచ్ పాయింట్‌పై కాచుకున్న గాఫ్.. తర్వాత లయ కోల్పోయి వరుసగా రెండో సెట్‌తో పాటు మూడో సెట్ కూడా చేజార్చుకుంది. మ్యాచ్ అనంతరం గాఫ్ నిరాశ వ్యక్తం చేసింది. కోర్టులో తన అత్యుత్తమ ఆటను కనబరచలేకపోయానని అంగీకరించింది.



## సాత్విక్, చిరాగ్ జోడీకి డబుల్స్ టైటిల్

**సింగపూర్:**భారత్‌జోడీ సాత్విక్ సాయిరాజ్- చిరాగ్ షెట్టి జోడీ సింగపూర్ ఓపెన్‌లో సత్తా చాటింది. ఒక గేమ్ వెనుకబడ్డా.. పట్టువదలని పోరాటంతో చరిత్ర సృష్టించింది. తమ క్లాస్ కనబరిచింది పురుషుల డబుల్స్ కైవసం చేసుకుంది.ఆదివారం జరిగిన ఫైనల్లో ఇండోనేషియా జోడీ ఫజర్ అల్ఫియాన్ -మహ్మద్ ఫిక్రిపై 18-21, 21-17, 21-16 తేడాతో సాత్విక్-చిరాగ్ జోడీ గెలుపొందింది. నాలుగో సీడ్ భారత జోడీకి ఇది రెండేళ్ల తర్వాత తొలి టైటిల్. 2024లో థాయిలాండ్ ఓపెన్ టైటిల్ నెగ్గిన తర్వాత పలుమార్లు ఫైనల్స్‌కు చేరినా ట్రోఫీ మాత్రం అందలేదు. అయితే ఈసారి సింగపూర్ వేదికగా రెండేళ్ల నిరీక్షణకు తెరపడింది. అలాగే సింగపూర్ ఓపెన్‌లో డబుల్స్ టైటిల్ గెలిచిన తొలి భారత జోడీగానూ సాత్విక్ సాయిరాజ్ -చిరాగ్ షెట్టి కొత్త చరిత్ర రాశారు.

ఫైనల్ ప్రారంభంలో ఇండోనేషియా జోడీ దూకుడు కనబరిచింది. తొలి గేమ్‌లో భారత జోడీ పోరాడినా కీలక సమయాల్లో చేసిన చిన్నపాటి తప్పిదాలు మూలంగా గేమ్ చేజారింది. కానీ రెండో గేమ్ నుంచి సాత్విక్ స్మాష్‌లు, చిరాగ్ నెట్ వద్ద చాకచక్యమైన షాట్లతో మ్యాచ్‌ను పూర్తిగా తమ వైపు తిప్పుకున్నారు. సుదీర్ఘ ర్యాలీల్లో ఆధిపత్యం చెలాయిస్తూ ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టారు. ఇప్పటికే సెమీస్‌లో ప్రపంచ ఛాంపియన్లు, టాప్ సీడ్ దక్షి ణ కొరియా జోడీని మట్టికరిపించిన భారత జోడీ.. అదే జోష్‌ను ఫైనల్లోనూ కొనసాగించింది. చివరి పాయింట్ సాధించిన వెంటనే కోర్టులోనే భారత జోడీ సంబరాలు చేసుకుంది. ఈ విజయంతో భారత బ్యాడ్మింటన్‌కు మరో గర్వకారణం చేరింది. ప్రపంచ బ్యాడ్మింటన్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ శకం ఇంకా ముగియలేదని, పెద్ద వేదికలపై ఇంకా ఎన్నో విజయాలు తమవేనని ఘనంగా చాటిచెప్పింది.




# నార్వే చెస్ టైటిల్ రేసులో గుకేష్; ప్రజ్ఞానందపై విక్టరీ




**ఓస్లో:** భారత గ్రాండ్ మాస్టర్, ప్రపంచ ఛాంపియన్ గుకేష్... నార్వే చెస్ టైటిల్ రేసులో నిలిచాడు. 20వ పుట్టినరోజు ముగిసిన మరుసటి రోజే అద్భుతంగా పుంజుకుని భారత్‌కే చెందిన ప్రజ్ఞానందపై కీలక విజయం సాధించాడు. ఓస్లోలో జరిగిన ఈ ఉత్కంఠభరిత క్లాసికల్ పోరులో గుకేశ్ చివరి క్షణాల్లో అద్భుత సంయమనంతో ప్రత్యర్థిని మట్టికరిపించి మూడు పూర్తి పాయింట్లు సొంతం చేసుకున్నాడు. ఇప్పటివరకు ఆశించిన ఫలితాలు రాక కొంత నిరాశలో కనిపించిన గుకేష్.. ఈ విజయంతో మళ్లీ చిరునవ్వు చిందించాడు. ప్రస్తుతం 6.5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచిన గుకేష్.. టోర్నీలో మిగిలిన రౌండ్లకు గట్టి పోటీదారుగా మారాడు. ఈ ఆల్ ఇండియన్ పోరు మొదటి నుంచి చివరి వరకు రసవత్తరంగా సాగింది. తొలి దశలో ప్రజ్ఞానందకు స్వల్ప ఆధిక్యం కనిపించింది. 40వ ఎత్తు దగ్గర ఇద్దరూ టైమ్ ప్రెజర్‌లోకి వెళ్లడంతో మ్యాచ్ మరింత ఉత్కంఠగా మారింది. అదే సమయంలో ప్రజ్ఞానంద చేసిన చిన్న పొరపాటును గుకేశ్ అద్భుతంగా అందిపుచ్చుకుని చెక్‌మేట్ దాడిగా మార్చేశాడు. విజయం తర్వాత గుకేశ్ ఆనందం వ్యక్తం చేశాడు. చాలా క్లిష్టమైన గేమ్. చివరికి ఎత్తుగడలు తనకు అనుకూలించాయని గుకేష్ తెలిపాడు. ఇక టోర్నీలో అగ్రస్థానంలో అలిరెజా 10 పాయింట్లతో కొనసాగుతుండగా.. అమెరికాకు చెందిన వెస్లే 8.5 పాయింట్లతో రెండో స్థానానికి చేరుకున్నాడు. వెస్లీ సో చేతిలో ఓటమితో కార్ల్‌సెన్ 4.5 పాయింట్లతో చివరి స్థానంలో నిలిచాడు.మహిళల విభాగంలో భారత యువ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ తన అద్భుత ప్రదర్శనతో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.దీంతో నార్వే చెస్‌లో భారత చెస్ అభిమానులకు ఈ రౌండ్ మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది.ఇప్పుడు అందరి చూపు ఆరో రౌండ్‌పైనే ఉంది. గుకేశ్ మరో క్లాసికల్ విజయం సాధిస్తే.. అగ్రస్థానానికి దగ్గరయ్యే అవకాశం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.